


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## మంత్రి లోకేష్‌ను కలిసిన స్టార్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్

- వివరాలు 5 లో..



కన్నార్పకుండా అబద్ధాలు...

## కులచిచ్చు రాజకీయాలు!!

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యంగా గొడ్డలి పార్టీ కుట్రలు
- ఘోరాలు చేస్తారు... ప్రజలను మభ్యపెట్టేందుకు గుళ్లు తిరుగుతారు
- గేట్లు రిపేర్ చేయించలేని వాళ్లు ఇరిగేషన్ లిఫ్టుల గురించి మాట్లాడుతున్నారు
- గొడ్డలి పార్టీకి విధ్వంసమే విజన్...
- ఫేక్ ప్రచారమే విధానం... రప్పారప్పా రాజకీయాలే మేనిఫెస్టో
- జొన్నగిరి సభలో నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు

3

# జొన్నగిరి.. ఇకపై స్వర్ణగిరి!

- రాష్ట్రంలో సువర్ణాధ్యాయం ప్రారంభం
- ఏపీలో పండని పంటలు లేవు... దొరకని ఖనిజాలు లేవు
- సీమకు పూర్వవైభవం... ఘన చరిత్ర పునరావృతం
- సీమకు గ్రోత్ ఇంజన్‌గా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్
- ఆభరణాల తయారీకి జ్యుయలరీ పార్క్ ఏర్పాటు
- గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- స్థానిక వ్యాపారులకే సువర్ణ విక్రయమన్న మైనింగ్ యాజమాన్యం




*రాష్ట్రంలో సువర్ణాధ్యాయం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో బంగారం వెలికితీతతో సీమకు పునర్వైభవం రానుందని అన్నారు. బుధవారం సీఎం చంద్రబాబు కర్నూలుజిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరిలో పర్యటించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో జియో మైసూర్ - డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు ఏర్పాటు చేసిన గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బంగారం శుద్ధి కోసం బంగారు ఖనిజంతో కూడిన మట్టిని తీసుకెళ్లే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. మైనింగ్ జరిగే ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేలా సిమ్యులేటర్ యంత్రాలపై మహిళలకు, యువతకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని సీఎం సందర్శించారు.*

2

## కార్తకర్తే.. అధినేత!

- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీదే
- గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టండి
- 'సర్' కారణంగా ఇంటింటికీ ప్రచారం జులై 10కి వాయిదా
- కూటమి బంధం సుదీర్ఘకాలం కొనసాగుతుంది
- టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్
- ఉత్సాహంగా అవనిగడ్డ కార్యకర్తల సమావేశం

6



# ఇక విద్యా విప్లవం!




- సామాజిక మార్పుకోసమే విద్యాశాఖను ఎంచుకున్నా
- అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం
- సంస్కరణలు పూర్తయ్యాయి.. బోధనపై శ్రద్ధపెట్టాలి
- విద్యార్థులు చదవకపోతే సీఎం నాకు మైనస్ మార్కులేస్తారు
- మోపిదేవి హైస్కూలు నూతన భవన ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

4

భగవంతుడికి, భక్తుడికి అనుసంధానం

## మనమిత్ర



- వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆలయాలకు రూ.22.26కోట్ల రాబడి
- ఒక్క మే నెలలోనే రూ.12.91 కోట్ల ఆదాయం
- కేవలం దర్శనం, సేవల టికెట్ల ద్వారానే 10.69 కోట్లు
- 30శాతం టికెట్లను మనమిత్ర ద్వారానే బుక్ చేసుకుంటున్న భక్తులు
- ఆలయాల వద్ద 'మనమిత్ర' కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు
- రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణ

9

## తుంగభద్ర.. జల పునరుజ్జీవనం!

*తుంగభద్ర డ్యామ్‌కు నూతన క్రెస్ట్ గేట్ల ప్రారంభం రాయలసీమ సాగునీటి చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. దాదాపు 70 ఏళ్లనాటి పాత గేట్లను తొలగించి, అత్యాధునిక సాంకేతికతతో తయారైన 33 నూతన క్రెస్ట్ గేట్లను ఏర్పాటు చేసే మహత్తర కార్యక్రమం గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభం కానుంది. ముందు ప్రభుత్వం వైసీపీ నిర్లక్ష్యం కారణంగా.. 2024 ఆగస్టులో 19వ క్రెస్ట్ గేట్ తెగిపడటంతో 65 టీఎంసీకి పైగా జలాలు సముద్రం పాలయ్యాయి. అప్పుడే బాధ్యతలు తీసుకున్న కూటమి ప్రభుత్వం.. సమస్యను సవాల్‌గా తీసుకుని ఏపీ వాటాగా రూ.54.42 కోట్లు తక్షణమే విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికన జల సంరక్షణకు నడుంగట్టింది. నూతన గేట్ల ఏర్పాటుతో డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరగడంతోపాటు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల లక్షలాది ఎకరాల ఆయకట్టుకు నిర్విరామంగా సాగునీరు అందే మార్గం సుగమం కానుంది. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల ప్రమాదకర స్థితికి చేరిన తుంగభద్ర డ్యామ్‌ను పూర్తిగా పునరుద్ధరించి, రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశలో కూటమి ప్రభుత్వం వేస్తున్న ఈ అడుగు సీమ రైతాంగానికి కొత్త ఆశలు చిగురింపజేస్తోంది.*

15



చైతన్యరథం

# జొన్నగిరి.. ఇకపై స్వర్ణగిరి!

- రాష్ట్రంలో సువర్ణాధ్యాయం ప్రారంభం
- ఏపీలో పండని పంటలు లేవు... దొరకని ఖనిజాలు లేవు
- సీమకు పూర్వవైభవం... ఘన చరిత్ర పునరావృతం
- సీమకు గ్రోత్ ఇంజన్గా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్
- ఆభరణాల తయారీకి జ్యుయలరీ పార్క్ ఏర్పాటు
- గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- స్థానిక వ్యాపారులకే సువర్ణ విక్రయమన్న మైనింగ్ యాజమాన్యం



జొన్నగిరి(చైతన్యరథం): రాష్ట్రంలో సువర్ణాధ్యాయం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు.జొన్నగిరి గోల్డ్ఫీల్డ్స్లో బంగారం వెలికితీతతో సీమకు పునర్వైభవం రానుందని అన్నారు. బుధవారం సీఎం చంద్రబాబు కర్నూలుజిల్లా పత్తికొండ నియోజక వర్గంలోని జొన్నగిరిలో పర్యటించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్లో జియో మైసూర్-డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు ఏర్పాటుచేసిన గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బంగారం శుద్ధి కోసం బంగారు ఖనిజంతో కూడిన మట్టిని తీసుకెళ్లే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. మైనింగ్ జరిగే ప్రాంతంలో భారీవాహనాలు నడిపేలా సిమ్యులేటర్ యంత్రాలపై మహిళలకు, యువతకు శిక్షణఇచ్చే కేంద్రాన్ని సీఎం సందర్శించారు. రూ.405 కోట్ల పెట్టుబడితో జొన్నగిరిలో జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్మైన్స్ సంస్థలు బంగారాన్ని మైనింగ్ చేసి, ప్రాసెస్ చేసి విక్రయించనున్నారు.జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్లో తొలి ఏడాది 400 కేజీలతో మైనింగ్ ప్రారంభించి తదుపరి దశలో 900 కేజీలు, అనంతరం 2 టన్నుల వరకూ బంగారాన్ని ఉత్పత్తిచేసే ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. జియో మైసూర్-డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు జొన్నగిరిలో తవ్వకాలు జరిపి ముడి ఖనిజం నుంచి బంగారం ఉత్పత్తి చేసే ప్రక్రియను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఉత్పత్తి యూనిట్లోని వేర్వేరు విభాగాలను పరిశీలించారు. బంగారు బిస్కట్లు సహా వివిధ రూపాల్లోని తుది ఉత్పత్తుల వివరాలు అడిగితెలుసుకున్నారు.మైనింగ్ నుంచి తుది ఉత్పత్తి వరకూ జరిగే ప్రక్రియలను జియో మైసూర్ సంస్థ చైర్మన్ ప్రభాకరన్, ఎండీ నవీన్లాల్ చంద్ర సీఎం చంద్రబాబుకు వివరించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం మొదలైంది. ఈ సువర్ణ అధ్యాయానికి రతనాల సీమ రాయలసీమ కేంద్రమైంది.దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును లాంచ్చేయడం శుభ పరిణామం. విస్తరణ యూనిట్కు శంకుస్థాపన చేసుకున్నాం. ఈ ప్రాజెక్ట్ చేపట్టిన సంస్థల యాజమాన్యాలకు, ఉద్యోగులకు, కార్మికులకు అభినందనలు. జొన్నగిరి ఘనత నేటిది కాదు.ఈప్రాంతానికి ఎంతో చరిత్ర ఉంది. ఈ ప్రాంతాన్ని సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి కాలంలో ప్రసిద్ధి చెందినప్రాంతంగా ఉన్న సువర్ణగిరే ఈనాటి జొన్నగిరి. వందల సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. ఇక్కడకు దగ్గరలో లభించిన అశోకుడి ఎర్రగుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చెబుతున్నాయి. రాయలసీమ అంటేనే రతనాల సీమ. శ్రీకృష్ణదేవ రాయుల కాలంలో సీమలో రత్నాలు రాసులుగా పోసి అమ్మేవారు. ప్రపంచానికి కోహినూర్ వజ్రాన్ని అందించిన ఘనత మన రాష్ట్రానిదే.కాలక్రమేణా రాయలసీమ ఎడారిగా మారే పరిస్థితులు తలెత్తాయి. ప్రాజెక్టులు పూర్తి చేసి, సాగునీరు ఇచ్చి సీమకు మళ్లీ జీవం పోశాం. గోల్డ్ మైనింగ్తో సీమకు పూర్వ వైభవం వస్తుంది. ఈ ప్రాంతానికి జొన్నగిరి బదులు స్వర్ణగిరి అని పేరు పెట్టుకుందాం. 2047కు దేశాన్ని వికసిత్ భారత్గా తయారు చేయాలన్నది ప్రధాని మోదీ కల. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తయారు చేయాలన్నది నా ఆశయం." అని ముఖ్యమంత్రి చెప్పారు.



## ఏపీ అంటే రత్నగర్భ

"ఇక్కడ గోల్డ్ మైన్ వచ్చింది. ఇక్కడి ప్రజల జీవితాలు స్వర్ణమయం కావాలి, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని స్వర్ణగిరి మోడల్విలేజ్గా అభివృద్ధి చేస్తారు. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తామని చెప్పినమాటను నెరవేర్చుకుంటున్నాం.స్వర్ణగిరి గ్రామం నుంచే ఈ ప్రణాళిక ప్రారంభం అయ్యింది. ఇక దేశమంతా స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ గురించే మాట్లాడుతుంది. దేశం ఇప్పుడు 800కిలోల బంగారాన్నిదిగుమతి చేసుకుంటోంది. చమురు తర్వాత ఇదే అతిపెద్ద దిగుమతి. బంగారం అంటే మనందరికీ ఎంతో మమకారం. బంగారం ఉంటే మనకు గౌరవంగా భావిస్తాం. తొలి ఏడాది 400 కిలోల నుంచి ప్రారంభించి 50 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తికి చేరుకుంటాం. ఏటా ఉత్పత్తి అయ్యే బంగా రంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మొత్తంలో కొంత మేరైనా తగ్గుతుంది. దీంతో విదేశీ మారక నిల్వలను కొంత కాపాడుకోవచ్చు. స్థానిక యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కూడా వస్తాయి. ఈ గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్ అవుతుంది. బంగారం ఎక్కడికో తరలించి ఆభరణాలు తయారు చేసే బదులు ఇక్కడే ఒక జ్యూయలరీ పార్కు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ పరిశ్రమకు అనుమతులు, భద్రత కూడా కల్పిస్తాం. స్వర్ణగిరి నుంచి ఎయిర్పోర్టుకు హెలికాప్టర్ ద్వారా బంగారం తరలించే ప్రాజెక్టు చేపడతాం. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు... ఆంధ్రప్రదేశ్ అంటే రత్నగర్భ. మన రాష్ట్రంలో పండని పంటలు లేవు... దొరకని ఖనిజాలు లేవు. మంగంపేట బెరైటీస్, కడప లైమ్ స్టోన్, యురేనియం, విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ ఉంది. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్, కుప్పంలో గ్రీన్ గ్రానైట్, శ్రీకాకుళంలో బ్లూ గ్రానైట్. గూడూరు మైకా, నెల్లూరు సిలికా, ఉత్తరాంధ్ర తీరంలో బీచ్ శాండ్. అనంతపురం, కడపలో ఐరన్ ఓర్.... కేజీ బేసిన్లో గ్యాస్,పెట్రోల్ లభ్యమవుతాయి. ఈ వనరులను సద్వినియోగం చేసుకునేలా వ్యాల్యూ అడిషన్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. సిమెంటు, స్టీల్ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. ఈ గనులు, వచ్చే పరిశ్రమలతో ఇక్కడి యువతకు ఇక్కడే ఉపాధి కల్పిస్తాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్కు ఏపీ ఒక మోడల్. గత పాలకులు అక్రమ సంపాదన కోసం పరిశ్రమలను బయటకు తరిమేశారు. కేవలం ఎన్డీఏ ప్రభుత్వ బ్రాండ్ తోనే పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారు. సీమలో ప్రతి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాం. స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టీల్, సిమెంట్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి.


- (మిగతా వివరాలు 3లో)





# కన్నార్పకుండా అబద్ధాలు...
# కులచిచ్చు రాజకీయాలు!!

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యంగా గొడ్డలి పార్టీ కుట్రలు
- ఘోరాలు చేస్తారు... ప్రజలను మభ్యపెట్టేందుకు గుళ్లు తిరుగుతారు
- గేట్లు రిపేర్ చేయించలేని వాళ్లు ఇరిగేషన్ లిఫ్టులు గురించి మాట్లాడుతున్నారు
- గొడ్డలి పార్టీకి విధ్వంసమే విజన్...
- ఫేక్ ప్రచారమే విధానం... రప్పారప్పా రాజకీయాలే మేనిఫెస్టో
- జొన్నగిరి సభలో నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు



కర్నూలు (చైతన్య రథం): కన్నార్పకుండా అబద్ధాలు ఆడడం... కులచిచ్చు రాజేసి రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘాటుగా విమర్శించారు. బుధవారం జొన్నగిరిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రంలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాలపైనా, ప్రభుత్వంమీద జరుగుతున్న కుట్రలు, దుష్ప్రచారంపై సీఎం తీవ్రంగా స్పందించారు. "డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పై గొడ్డలి పార్టీ లేనిపోని దుష్ప్రచారం చేస్తోంది. గొడ్డలి పార్టీ నేతలు పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేసుకుని పని గట్టుకుని కుట్రలు పన్నుతున్నారు. విజయవాడ సాయికృష్ణ అదృశ్యం ఘటనలో కులాలను ఆపాదిస్తూ విషం చిమ్ముతున్నారు. కన్నార్పకుండా అబద్ధాలు చెప్పడంలో గొడ్డలి పార్టీ నాయకుడు దిట్ట. అన్ని ఘటనలకూ కులం రంగు పూసి రెచ్చగొడుతున్నారు. తప్పులు చేయడం... ప్రజలను మభ్యపెట్టడం గొడ్డలి పార్టీ నాయకుడికి అలవాటు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేలా కల్తీ నెయ్యిని గత ప్రభుత్వంలోని పాలకమండలి వాడింది. లడ్డూ ప్రసాదం విషయంలో గొడ్డలి పార్టీ పాలనలో చేసిన ఘాతుకాలు బయటపడ్డాయి. ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు గొడ్డలి పార్టీ నాయకుడు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నాడు. గొడ్డలి పార్టీ నాయకుడి కుట్రలన్నీ బయటపడ్డాయి. ఇప్పుడు ఎన్ని దండాలు పెట్టినా లాభంలేదు. గొడ్డలిపార్టీ నాయకుడు ఆచరించే మతాన్ని అంతా గౌరవిస్తున్నాం. కానీ వాళ్లు దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. చూస్తూ ఊరుకోం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

### గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు అండగా గొడ్డలి పార్టీ

"గత పాలకులు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. కానీ డీఎస్సీ నియామకాలపై బురద చల్లుతున్నారు. పేపర్ లీక్ అయిందని ఒకసారి, పోస్టులు ఇవ్వలేదని మరోసారి ఇలా లేనిపోని దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. డీఎస్సీ నిర్వహణ, టీచర్ పోస్టుల భర్తీపై సవాలు విసిరితే గొడ్డలి పార్టీ తోక ముడిచింది. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని గత పాలకులు అన్నారు. అధికారంలోకి వచ్చాక ఎన్ని వారాలు గడిచినా పట్టించుకోలేదు. హామీ ఇవ్వకున్నా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీమ్‌కు తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల ఒక్కొక్కరికీ గరిష్టంగా రూ.3 కోట్ల వరకూ ప్రయోజనం కలుగుతుంది. ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. రాజకీయ ముసుగు వేసుకున్న గొడ్డలి పార్టీ గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు అండగా నిలుస్తోంది. యువకులను చెడు మార్గం పట్టించి... రాజకీయ అవసరాలకు వాడుకుని బలి చేస్తోంది. ఇది ఫ్యాక్షన్ నేతల మైండ్‌సెట్. గొడ్డలి పార్టీకి విధ్వంసమే విజన్... ఫేక్ ప్రచారమే విధానం... రప్పా రప్పా రాజకీయాలే మేనిఫెస్టో. బాబాయి మర్డర్ నుంచి మొన్నటి పాస్టర్ రోడ్డు ప్రమాదం వరకు వాళ్లు కుట్రలనే నమ్ముకున్నారు. పోస్టర్లకు జంతు బలులు ఇవ్వడం గొడ్డలి పార్టీ నైజం. వారి రప్పా రప్పా రాజకీయాలు చూసేందుకు మేం సిద్ధంగా లేం. గొడ్డలి పార్టీకి భవిష్యత్తు లేదు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### సీమకు ఏంచేశారో గొడ్డలి పార్టీ చెప్పుకోగలదా..?

"సీమ ప్రజలకు ఏం చేసిందో గొడ్డలి పార్టీ సమాధానం చెప్పగలదా...? ప్రాజెక్టులు తెచ్చి, ఫ్యాక్షన్ అంతం చేసింది ప్రజా ప్రభుత్వమే. ఎన్జీటీలో స్టే వెకేట్ చేయించలేని వ్యక్తులు రాయలసీమ లిఫ్ట్ గురించి మాట్లాడుతున్నారు. నీళ్లు ఇస్తామని సెట్టింగులతో గేట్లు పెట్టి తీసేశారు. సీమకు నీళ్లిచ్చే విషయంలో వారికి చిత్తశుద్ధి లేదు. కనీసం ప్రాజెక్టు గేట్లు కూడా మరమ్మతులు చేయించలేక పోయారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతోంది. ఇరిగేషన్ క్యాలెండర్ ఇచ్చింది. కర్ణాటకతో కలిసి తుంగభద్రకు కొత్త గేట్లు ఏర్పాటు చేశాం. 2019 తర్వాత విధ్వంస పాలన వల్ల ఏపీకి కోలుకోలేని నష్టం జరిగింది. రాష్ట్రానికి పరిశ్రమలు, ఆదాయం తేవాలని మేం ఆలోచిస్తుంటే... గొడ్డలి పార్టీ మాత్రం రాత్రిపగలు కుట్రలు చేస్తోంది. కులం, ప్రాంతం, మతం, వర్గాల వారీగా విడదీసేలా విషం చిమ్ముతోంది. గొడ్డలి పార్టీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం. వాస్తవాలను వెల్లడిస్తూ ఇప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు జారీ చేస్తాం." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

*(2వ పేజీ తరువాయి)*

కర్నూలు జిల్లాలో దేశంలో అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను తీసుకువస్తాం. అనంతపురంలో నాడు కియా తెచ్చాం. నేడు 5వ జనరేషన్ ఫైటర్ జెట్ల ప్రాజెక్టు తెచ్చాం. 2028 ఉత్పత్తి లక్ష్యంగా కడప జిల్లాలో జులై 3న రాయలసీమ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్నాం. కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి చేస్తున్నాం. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ పరిశ్రమ తీసుకువచ్చాం. నేను రాయలసీమ బిడ్డను. రాయలసీమను రతనాల సీమగా చేస్తాం. స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ నుంచి కొత్త చరిత్ర మొదలైంది... ఇక స్వర్ణమయమే. అంతా కలిసి స్వర్ణాంధ్ర విజన్ 2047 కలను నిజం చేసుకుందాం." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### సీమకు సాగునీరిచ్చాం

"రాయలసీమకు నీరిచ్చి ముఖచిత్రాన్ని మార్చింది కూడా మా ప్రభుత్వమే. కేవలం రెండేళ్లలో సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ఏకంగా రూ.12,484 కోట్లు ఖర్చు చేశాం. తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, హెచ్ఎల్‌సీ, ఎల్ఎల్‌సీ, కేసీ కెనాల్‌వంటి ప్రాజెక్టులను పూర్తిచేసి సీమ గతిని మార్చాం. రాయలసీమను పూర్వోదయప్రాజెక్టు కింద రూ.40వేలకోట్లతో హార్టికల్చర్ హబ్‌గాచేసే ప్రణాళికలు రూపొందించాం. హంద్రీనీవా కాలువలవెడల్పు పూర్తిచేసి రిజర్వాయర్లు, చెరువులు నింపాం. తిరుపతి, శ్రీశైలం, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుతున్నాం. టెంపుల్ టూరిజంతోపాటు... గండికోట వంటి ప్రాంతాలను ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలుగా చేస్తున్నాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర సాయంతో ఆక్సిజన్ ఇచ్చి... వ్యవస్థలను గాడిన పెడుతున్నాం.

## జొన్నగిరి.. ఇకపై స్వర్ణగిరి!



ఏపీని అగ్రస్థానంలో నిలపాలన్న సంకల్పంతోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున డబ్బులు వేశాం. ప్రతి నెలా మొదటి తారీఖున పేదలకు, వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నాం.

వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద పిల్లలందరికీ నిధులు జమ చేస్తాం. హామీ ఇవ్వకపోయినా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీంకు తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల ఒక్కొక్కరికీ గరిష్టంగా రూ.3కోట్ల వరకూ ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వానికి భారమైనా...ఉద్యోగులకు మేలు చేయాలనే భావనతో ఈ నిర్ణయాలు తీసుకున్నాం." అని ముఖ్యమంత్రి వివరించారు.

### మన బంగారం... మన వ్యాపారులకే

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా జొన్నగిరిలో ఉత్పత్తి చేసిన బంగారంతో చేసిన ఏపీ మ్యాప్‌ను జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి బహుకరించాయి. ఈ జ్ఞాపికను సీఎం చంద్రబాబు అందుకున్నారు. బంగారంతో తయారుచేసిన ఈ జ్ఞాపికను అమరావతిలో ఏర్పాటు చేయబోయే మ్యూజియంలో ప్రతిష్ఠిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి అయిన బంగారాన్ని రాష్ట్రంలోని జ్యూయలరీ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. ఏపీలో ఉత్పత్తి అయిన బంగారం రాష్ట్రంలోని వ్యాపారులకే విక్రయిస్తామని జియో మైసూర్ సంస్థ ప్రకటించింది. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలిగేలా ఇక్కడే విక్రయాలు చేస్తామని ఈ సంస్థ స్పష్టం చేసింది. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌లో ఉత్పత్తి అయిన బంగారాన్ని వాసవీ జ్యూయలర్స్, సాయి సంతోష్ జ్యూయలర్స్, మధుమూర్తి జ్యూయలర్స్, ఎమరాల్డ్ జ్యూయలర్స్ వంటి సంస్థలకు సీఎం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.









చైతన్యరథం






# ఇక విద్యా విప్లవం!

- సామాజిక మార్పుకోసమే విద్యాశాఖను ఎంచుకున్నా
- అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం
- సంస్కరణలు పూర్తయ్యాయి.. బోధనపై శ్రద్ధపెట్టాలి
- విద్యార్థులు చదవకపోతే సీఎం నాకు మైనస్ మార్కులేస్తారు
- మోపిదేవి హైస్కూలు నూతన భవన ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్



కొక్కిలిగడ్డ, అవనిగడ్డ (చైతన్యరథం): సమాజంలో మార్పు తెచ్చేందుకే నేను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నాను. దీనిని నేను ఛాలెంజ్‌గా స్వీకరించాను. విద్యావ్యవస్థలో మార్పు తేవడం ఉపాధ్యాయుల సహకారంతోనే సాధ్యమవుతుంది. దేశంలోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్‌ఎడ్యుకేషన్ తీసుకురావాలన్నది నా ధ్యేయం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ. 1.4కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్‌పీ హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ కొక్కిలిగడ్డ హైస్కూలు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ... గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తిచేశాం,ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని సూచించారు. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాం. రాష్ట్రవ్యాప్తంగా హార్డ్‌వేర్ (ఇన్‌ఫ్రా) మెరుగైంది, సాఫ్ట్‌వేర్ (లెర్నింగ్ అవుట్‌కమ్స్) మెరుగుపర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. కొక్కిలిగడ్డ హైస్కూలులో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ తప్ప అన్నిసౌకర్యాలు కల్పించాం.అభ్యసనా ఫలితాల మెరుగుదలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి. ఫార్మేటివ్, సమ్మేటివ్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపర్చాలి. వెనుకబడిన విద్యార్థుల పనితీరును మెరుగుపర్చేందుకు బ్రిడ్జి కోర్సు మెటీరియల్‌ను అందజేస్తాం.వివిధ తరగతుల్లో వెనుకబడిన పిల్లలు ఏసబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో తెలుసుకొని,అటువంటి విద్యార్థులపై ప్రత్యేకదృష్టి పెట్టండి. నూరుశాతం ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.

## తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్ల ఫలితాలతో యాడ్స్

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల చిత్రాలతో పత్రికల్లో యాడ్స ఇచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు. గత విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చాయి.ప్రభుత్వపాఠశాలల్లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తూ వస్తున్నాం. టీచర్లు ఇక పూర్తిస్థాయిలో బోధనపైనే శ్రద్ధ వహించాలి. ఉపాధ్యాయులు తమ రోజువారీ విధినిర్వహణలో ఏదైనా సమస్య తలెత్తితే మీరు ఎంఈఓ, డీఈఓల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు, లీప్ యాప్ ద్వారా నేరుగా నాకు చెప్పొచ్చు. వచ్చే నెల 16,17,18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్-టీచర్ మీటింగ్‌సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నాం. ఉపాధ్యాయులంతా చొరవ తీసుకొని తల్లిదండ్రులను చైతన్యపర్చి లీప్ యాప్ డౌన్‌లోడ్ చేయించండి. విద్యావ్యవస్థలో నేను అనుకున్నది సాధించాలంటే ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,అధికారుల సహకారం అవసరం. అందరి సమిష్టి కృషితోనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలుగుతాం. అందరం టీమ్‌వర్క్‌గా పనిచేసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధిద్దాం.

## వందరోజుల ప్రణాళికలతో మంచి ఫలితాలు

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలుచేసిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక, జీఎఫ్‌ఎల్‌ఎన్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలకు యాడ్స్ ఇవ్వడం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ దీర్ఘకాలంలో 100 డేస్ యాక్షన్ ప్లాన్ అవసరం లేనివిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. పదో తరగతిలో బాలికలు ఫెయిలైతే వారు సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది, ఈ అంశాన్ని కూడా ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలన్నారు. గత ఏడాది మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ మనీష మాట్లాడుతూ...కేవలం 155రోజుల్లో డీఎస్సీని పారదర్శకంగా పూర్తిచేసి, నాలాంటి వేలాదిమంది

- (మిగతా వివరాలు 5లో)









# మంత్రి లోకేష్‌ను కలిసిన స్టార్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్





ఉండవల్లి (చైతన్య రథం): ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన సాత్విక్ సాయిరాజ్‌ను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన సాత్విక్ సాయిరాజ్ అర్జున అవార్డుతోపాటు దేశ అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు పొందారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ ఎన్నో పతకాలు సాధించారు. ప్రస్తుతం పురుషుల డబుల్స్ విభాగంలో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 4వ స్థానంలో ఉన్నారు. 2023 అక్టోబర్ 10న డబుల్స్ విభాగంలో ప్రపంచ నంబర్-1 ర్యాంకును సాధించారు. ఇటీవల జరిగిన థామస్ కప్‌లో గోల్డ్ మెడల్ సాధించడంపట్ల మంత్రి లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో సాత్విక్ సాయిరాజ్ మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండీ ఎస్ భరణి పాల్గొన్నారు.





# ఇక విద్యా విప్లవం!

(4వ పేజీ తరువాయి)

టీచర్ల కల నెరవేర్చారంటూ మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హిందీ టీచర్ అనిత మాట్లాడుతూ... కొక్కిలి గడ్డ హైస్కూలులో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన వర్క్‌బుక్స్ ఫలితాలను మెరుగు పర్చేందుకు ఉపయోగపడుతున్నా యని చెప్పారు. మరో టీచర్ షర్మిల మాట్లాడుతూ...కొక్కిలిగడ్డ స్కూలులో సౌకర్యాల మెరుగుతో ఈ ఏడాది కొత్తగా 39మంది విద్యార్థులు చేరారని, వారంతా ప్రైవేటుకాన్వెంట్ల నుంచే వచ్చారని చెప్పారు.ఇందుకు కృషిచేసిన టీచర్లను మంత్రి లోకేష్ అభినందించారు. తమ స్కూలులో పాల్ ల్యాబ్ ఒక్కటి ఏర్పాటుచేస్తే మరింతమెరుగైన ఫలితాలు సాధిస్తామని టీచర్ షర్మిల తెలుపగా, త్వరలోనే ఆ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. త్వరలో క్లిక్కర్ టెక్నాలజీ కూడా అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు.







## మీరు చదవకపోతే నాకు మైనస్ మార్కులు!

విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రిగారు నాకు మంచి మార్కులు వేస్తారు, మీరు సరిగా చదవకపోతే ఆయన నాకు మైనస్ మార్కులు వేస్తారు, నా భవిష్యత్తు మీపై ఆధా రపడి ఉందని మంత్రి లోకేష్ చమత్కరించారు. మోపిదేవి మండ లం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ. 1. 4కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్‌పీ హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 9, 10 తరగతుల విద్యార్థులతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ...మీ సౌకర్యం, మీ భవిష్యత్తు కోసం దాతలు అద్భుతంగా కొత్త భవనాలను నిర్మించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి పాస్ పర్సంటేజిని పెంచాలి. ఇప్పటికే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం, త్వరలోనే సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు అందజేస్తాం. విద్యార్థులు శ్రద్ధగా చదివిమంచి మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించాలి. విద్యార్థుల పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు లీప్ యాప్‌ను రూపొందించాం. ఆయా సబ్జెక్టులకు సంబంధించి కంటెంట్ వీడియోలను తయారుచేశాం. లీప్ యాప్‌ను విద్యార్థుల తల్లి దండ్రులు ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకొని, తమ బిడ్డల అభ్యసన సామర్థ్యాలను ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలి. వెనుకబడిన సబ్జెక్టులలో వారిని ఇంటి వద్ద చదివించాలి. తల్లిదండ్రుల తర్వాత అత్యంత గౌరవ నీయమైన వ్యక్తులు ఉపాధ్యాయులు, నా గురువుల వల్లే ప్రస్తుతం నేను ఈ స్థాయికి చేరుకున్నాను. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు. మంత్రి లోకేష్ వెంట రాష్ట్రకార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు ఉన్నారు.









# కార్యకర్తే.. అధినేత!



- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీదే
- గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టండి
- 'సర్' కారణంగా ఇంటింటికీ ప్రచారం జులై 10కి వాయిదా
- కూటమి బంధం సుదీర్ఘకాలం కొనసాగుతుంది
- టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్
- ఉత్సాహంగా అవనిగడ్డ కార్యకర్తల సమావేశం

మోపిదేవి, అవనిగడ్డ (చైతన్య రథం): గొడ్డలి పార్టీ నేతలు, గత ప్రభుత్వంలో బూతు మంత్రులు కృష్ణా జిల్లా పరువు ఎలా తీశారో, ప్రస్తుతం విషప్రచారాలు ఎలా చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కేడర్‌పై ఉందని తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. మోపిదేవిలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ...మహనీయులు జన్మించిన ఈ జిల్లాలో గత ప్రభుత్వంలో బూతుల మంత్రి ఉండేవారు, ఒకడు కార్యకర్తలను ఇబ్బంది పెట్టేవాడు. మరొకడు భువనేశ్వరమ్మను అవమానించేవాడు. నేను ఆనాడే చెప్పా,వారి పేర్లు ఎర్రబుక్కులో రాస్తున్నా అని. వారి విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదు, రెడ్ బుక్ తన పని తాను చేస్తుంది. తెలుగుదేశం పార్టీ కంచుకోట ఉమ్మడి కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జన్మించిన నేల ఇది, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అవనిగడ్డలో ఆరుసార్లు టీడీపీ,ఒకసారి కూటమి విజయం సాధించాయి. తెలుగుదేశం కార్యకర్తల రెక్కల కష్టంతోనే ఇది సాధ్యమైంది.

## పార్టీకోసం అహర్నిశలు కష్టపడి పనిచేయాలి

కడపలో గతఏడాది మహానాడులో ఐడియాలజీలో మార్పుకోసం ఆరు శాసనాలు తీసుకున్నాం. అందులో తొలి శాసనం కార్యకర్తే అధినేత. మొన్న ఆవిర్భావ దినోత్సవం రోజున జాతీయ అధ్యక్షుడి పక్కన టీడీపీ సాధారణ కార్యకర్తలు కూర్చున్నారు.మార్పు మన వద్ద నుంచే మొదలు కావాలి. మనం ఎవరం శాశ్వతం కాదు, తెలుగుదేశం పార్టీ శాశ్వతం. వ్యవస్థను బలోపేతం చేసేందుకు అందరం అహర్నిశలు కష్టపడాలి. తోట చంద్రయ్యను గత ప్రభుత్వంలో ప్రత్యర్థులు వారి నాయకుడికి జైకొట్టమని మెడపై కత్తిపెడితే జై తెలుగుదేశం,జై చంద్రబాబు అని ప్రాణాలు వదిలారు. గొడ్డలి పార్టీ అడ్డంకులు సృష్టించినా చట్టాన్ని సవరించాం. తోట చంద్రయ్య కుమారుడికి శాశ్వత ఉద్యోగం ఇచ్చాం. ఒక అంజిరెడ్డి తాత, మంజుల, విజయవాడలో చెన్నుపాటి గాంధీ, అనేక ప్రత్యర్థులతో అనేక అవమానాలు,వేధింపులు ఎదుర్కొన్నారు,అయినా ఎదురొడ్డి నిలబడ్డారు. గత అరాచక పాలనలో చంద్రబాబును సైతం జైలుకు పంపారు, నాపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో సహా 23 కేసులు పెట్టారు. తగ్గకుండా అంతా కలిసి పోరాడాం. అధికారంలోకి వచ్చాం. ప్రతిపక్షంలో ఉన్నపుడు పోరాడతాం,యుద్ధం చేస్తాం. అధికారంలోకి వచ్చాక రిలాక్స్ అయిపోతాం. కష్టకాలాన్ని మర్చిపోకూడదు. చిన్నపాటి పొరపాటు జరిగినా అలిగి ఇంట్లో పడుకుంటున్నారు. ఇది కోవిడ్ కన్నా ప్రమాదకరమైన జబ్బు. దానివల్ల నష్టపోయేది తెలుగుదేశం పార్టీ, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు.

## రెండేళ్లలో ఎంతో సంక్షేమం చేశాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా 4 వేల పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, వెస్ట్ బెంగాల్‌లో కేవలం వెయ్యి మాత్రమే ఇస్తున్నారు. జులై మూడో వారంలో తల్లికి వందనం రెండో విడత నగదు జమచేయబోతున్నాం. స్త్రీశక్తి కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం, దీపం పథకం కింద ప్రతి ఏటా 3 సిలిండర్లు అందజేస్తున్నాం. అన్న దాత సుఖీభవ,అన్న క్యాంటీన్, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో, చేనేతలకు ఉచిత విద్యుత్‌వంటి పథకాలు అందించాం.మెగా డీఎస్సీ ద్వారా పార దర్శకంగా 16వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. 10వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదలచేశాం.గొడ్డలి పార్టీ అయిదేళ్ల పాలనలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. ఆగోతులు పూడ్చేందుకే 2వేల కోట్లు ఖర్చయింది. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకెళ్తున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తున్నాం.

## కార్యకర్తే అధినేత నినాదానికి కట్టుబడి ఉన్నాం

కార్యకర్తే అధినేత అనే నినాదానికి కట్టుబడి దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం అమలు చేస్తున్నాం. చనిపోయిన కార్యకర్తలకు 5లక్షల సాయం అందిస్తున్నాం. తప్పుడు కేసులన్నీ తీసివేసే బాధ్యత నేను తీసుకున్నాను. కార్యకర్తల సంక్షేమం కోసం 160కోట్లు ఖర్చుపెట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం. కార్యకర్తలు సొంత కాళ్లపై నిలబడాలన్నదే మా ధ్యేయం. మిమ్మల్ని నిలబెట్టే బాధ్యత తెలుగుదేశం పార్టీది. క్లస్టర్ ఇన్‌చార్జి, యూనిట్ ఇన్‌చార్జిల శిక్షణా తరగతుల సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తే, 75 శాతం మందికి షుగర్, హైపర్ టెన్షన్ ఉన్నాయి. క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులందరికీ పరీక్షలు చేయమని సీఎం చెప్పారు, ఆ కార్యక్రమం కూడా చేపడతాం. మీ ఆరోగ్యాన్ని మెరుగుపర్చే బాధ్యత తీసుకుంటాం. యోగాంధ్రలో చంద్రబాబు ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన స్పీడ్ అందుకోవడం కష్టం. ఆయన ప్రతిరోజూ యోగా చేస్తారు. తెలుగుదేశం పార్టీ కుటుంబం లాంటిది, చిన్నచిన్న సమస్యలు ఉంటాయి, కూర్చుని మాట్లాడుకుందాం. పార్టీలో సంస్కరణల కోసం నేను ఎంతో పోరాడాను. సమస్య ఎదురైతే పరిష్కారమయ్యేవరకు వందసార్లు పోరాడదాం. కష్టపడిన కార్యకర్తలను గుర్తించేందుకు ఇప్పుడు మై టీడీపీ యాప్ తెచ్చాం. మీరు చేస్తున్న కష్టం ఈ యాప్ ద్వారా తెలియజేయండి, యాక్టివ్‌గా ఉండండి. గ్రామస్థాయి నాయకుడ్ని పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టేవరకూ పోరాడాను.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి క్లస్టర్ ఇన్‌చార్జి, మండల పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యారు. గ్రామస్థాయి నుంచి మార్పు రావాలన్నది నా లక్ష్యం. పార్టీ మనది, దీనిని కాపాడుకోవడం మన బాధ్యత. కలసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలి.

## తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టండి

సంక్షేమం చేపట్టినా ప్రజలకు దూరం కావడం వల్ల దేశంలో అనేక పార్టీలు ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయాయి. సిద్ధాంతాలు మరిస్తే మనుగడ ఉండదు. గొడ్డలి పార్టీ సిద్ధాంతం విధ్వంసం, బూతులు, మహిళలను అవమానించడం, బలహీనులను చంపడం, దాడులు చేయడం. గొడ్డలి పార్టీకి ఎదురొడ్డి నిలబడే పార్టీ తెలుగుదేశం. వైసీపీ అబద్ధాన్ని కూడా నిజమని నమ్మించే ఫేక్ పార్టీ. డీఎస్సీ అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తే తప్పుడు ప్రచారం చేశారు. గతంలో డీఎస్పీ ప్రమోషన్లలో కూడా ఇదే తరహా తప్పుడు ప్రచారం చేశారు.వాళ్లు అబద్ధం చెప్పినట్లుగా మనం నిజం కూడా చెప్పలేకపోతున్నాం. అందరూ కలసికట్టుగా గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాన్ని గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమర్థవంతంగా తిప్పికొట్టండి. ప్రతి విషయం పార్టీ చెప్పదు, మీ అంతట మీరే స్పందించాలి. ఏదైనా సమస్య నా దృష్టికి తీసుకొస్తే వింటా, సీరియస్‌గా తీసుకుంటా, తప్పును సరిదిద్దుకొని ముందుకెళ్తా. పార్టీ తీసుకునే నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండండి. పొరుగు జిల్లాలో గొడ్డలి పార్టీకి చెందిన మాజీ మంత్రి కొడుకుని కల్తీ మద్యం కేసులో ఈడీ అరెస్టు చేసింది. గొడ్డలి పార్టీ అయిదేళ్ల పాలనలో జే బ్రాండ్స్ కారణంగా లివర్ సిరోసిస్ 200శాతం పెరిగింది, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండి.

## జులై 10 నుంచి ఇంటింటికీ ప్రచారం

ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని జులై 10వ తేదీ నుంచి ప్రారంభిస్తాం. సర్ ప్రక్రియ కొనసాగుతున్నందున ఈకార్యక్రమాన్ని వాయిదా వేశాం. సర్ ప్రక్రియపై అలసత్వం వద్దు, ప్రతి ఓటు విలువైనది. అవనిగడ్డలో కమిటీలు పెండింగ్‌లో ఉన్నాయి, యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయండి. కొన్ని విషయాల్లో అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది, 24 గంటల్లో సరిచేయాలని ఆదేశించాం. దొంగ కేసులను సహించబోను. మంత్రి, జోనల్ కోఆర్డినేటర్‌తో మాట్లాడాను. కార్యకర్తలను కాపాడు కోవాల్సిన బాధ్యత నాపై ఉంది. త్వరలో నియోజకవర్గానికి అందరికీ ఆమోదయోగ్యమైన ఇన్‌చార్జిని వేస్తా.

## కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగాలి

కూటమి అనేది దీర్ఘకాలంగా కొనసాగాలి, సమస్యలు పరిష్కరించే బాధ్యత మేం తీసుకుంటాం, నో మిస్‌ఫైర్,నో క్రాస్‌ఫైర్,నో విడాకులు. అంతా కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలి. ఎంత బాగా పనిచేసినా 1989లో అన్నగారిని ఓడించారు, బాబుగారిని కూడా పలుమార్లు ఓడించారు, కియా తెచ్చిన చోట ఓడిపోయాం. ఇప్పుడు టీడీపీ 3.0నడుస్తోంది. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి, వారితో మమేకం కావాలి. అధికారంలోకి వచ్చామన్న అహంకారం వీడాలి. కలసికట్టుగా పని చేయాలి, ప్రజలకు అందుబాటులో ఉండాలి. పార్టీ సొంత ఇల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు, ఇది మర్చిపోవద్దు.అందరం టీడీపీ దేవాలయానికే రావాలి, అది మర్చిపోవద్దు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, సీఎంఓ కార్యక్రమాల సమన్వయకర్త, జోనల్ ఇన్‌చార్జి సత్యనారాయణరాజు పాల్గొన్నారు.






# మత్స్యకారులకు అండగా ఉంటాం

## పులిగడ్డలో మంత్రి లోకేష్ మాటామంతీ - మత్స్యకారులతో కలిసి పడవ ప్రయాణం

పులిగడ్డ (చైతన్య రథం): రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. బుధవారం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ మండలం పులిగడ్డ పల్లెపాలెంలోని మత్స్యకార కుటుంబాలతో నారా లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులిగడ్డ పల్లెపాలెంలోని నాయుడు వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి మౌనిక, సింగోతు సుధీర్, సతీమణి శివపార్వతితో పాటు ఎస్ నరసింహస్వామి, కే మశేన్ రావులతో మాట్లాడారు.

### వల విసిరి చేపల వేట

పులిగడ్డలోని మత్స్యకార కుటుంబాలతో కలిసి వేణిపాయలో మంత్రి నారా లోకేష్ స్వయంగా పడవలో ప్రయాణించారు. మత్స్యకారుల జీవన స్థితిగతులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. బోట్లతయారీ, వినియోగం, చేపల వేట, అమ్మకం, ఆదాయం, కుటుంబ స్థితిగతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చేపల వేట నిషేధ సమయంలో ప్రజాప్రభుత్వం అందిస్తున్న మత్స్యకార భరోసాపైనా మంత్రి ఆరా తీశారు.





### పడవ కొనుగోలుకు రూ.2.50 లక్షలు

చిన్న పడవల కొనుగోలుకు ఒక్కో పడవకు రూ.2.5 లక్షలు, పెద్ద పడవకు రూ.7.5 లక్షల వరకు ఖర్చవుతుందని మత్స్యకారులు మంత్రికి వివరించారు. ఇక్కడ పెద్ద బోట్లు నడవవని, చిన్నబోట్లను మాత్రమే వినియోగిస్తామని తెలిపారు. నెల్లూరులో బోట్లు తయారీ ఉందని వివరించారు. ఉదయం 2 నుంచి 3 గంటల సమయంలో చేపల వేటకు బయలుదేరి 9 గంటలకు తిరిగివస్తామని తెలిపారు. వలల్లో 15రకాలు ఉంటాయని,వలలో పడిన చేపలను స్థానిక కంపెనీలకు విక్రయిస్తామన్నారు.

కుటుంబానికి నెలకు రూ.20వేల వరకు సంపాదన ఉంటుందని, గ్రామం లో 300మంది వరకు మత్స్యకారులు ఉన్నారని చెప్పారు. తమ గ్రామంలో ప్రస్తుతం రిజిస్టరైన చిన్న బోట్లు 60, పెద్ద బోట్లు 15 వరకు ఉన్నాయని వివరించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లలు చదువుతున్నారని మత్స్యకారులు తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ స్వయంగా వలవేసి చేపలను పట్టారు.

### ఆయిల్ సబ్సిడీ పెంచాలి

తాము వినియోగించే బోట్లకు గత కొన్నేళ్లుగా లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోందని, దీనిని రూ.25 నుంచి రూ.30వరకు పెంచాలని మత్స్యకారులు విజ్ఞప్తిచేశారు. వలలు, బోట్లు, ఇంజన్ కొనుగోలుపై సబ్సిడీ ఇవ్వాలని కోరారు. వరదల సమయంలో ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతోపాటు వలల కోసం షెల్టర్స్, రాత్రి సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఫ్లడ్ లైట్లను ఏర్పాటుచేయాలని కోరారు. మత్స్యకార కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర జువ్వలదిన్నెకు చేరుకున్నప్పుడు మత్స్యకారుల ఐకమత్యం, చూపించిన ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. మత్స్యకారుల ఆదాయం పెంపునకు కృషి చేస్తామని, ప్రజాప్రభుత్వంలో అన్నివిధాలా అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.









## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి

# నాకు పునర్జన్మ ఇచ్చింది

### మంత్రి నారా లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మహిళ

కొక్కిలిగడ్డ (చైతన్య రథం): క్యానర్స్‌తో పోరాడుతున్న ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలిచి వారి ప్రాణాలు నిలిపింది బసవతారకం ఆసుపత్రి. ప్రాణాంతక క్యాన్సర్‌తో పోరాడుతున్న తనకు హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి పునర్జన్మ ఇచ్చిందని కొల్లి దమయంతి మంత్రి నారా లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణాజిల్లా మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో జెడ్పీ స్కూల్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి నారా లోకేష్‌ను అదే గ్రామానికి చెందిన 60ఏళ్ల కొల్లి దమయంతి కలిశారు. క్యాన్సర్ వ్యాధిబారిన పడిన తాను రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్నానని మంత్రికి వివరించారు. నాణ్యమైన వైద్యసేవలు తక్కువ ఖర్చుతో అందించారని.. అక్కడి వైద్యులు, సిబ్బంది తనను ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారని తెలిపారు. క్యాన్సర్ వ్యాధినుంచి పూర్తిగా కోలుకుని ప్రస్తుతం ప్రశాంత జీవితం గడుపుతున్నానని ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ.. బాలయ్య మావయ్య బసవతారకం ఆసుపత్రిని సమర్థంగా నిర్వహిస్తున్నారని, ఎంతోమంది పేదలకు అండగా ఆసుపత్రి నిలుస్తోందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.



# మల్లేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్





మోపిదేవి (చైతన్య రథం): కృష్ణా జిల్లా మోపిదేవి మండలం కొక్కిలగడ్డలో జెడ్పీ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దేవాలయాన్ని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న



మంత్రి లోకేష్‌కు ఆలయ పండితులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రి లోకేష్‌కు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, తెనాలి శ్రావణ్‌కుమార్, గల్లా మాధవి, భాష్యం ప్రవీణ్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్, జోనల్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

# దేవాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్









మోపిదేవి (చైతన్య రథం): కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నాగపుట్ట వద్ద పాలుపోసి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు మంత్రి నారా లోకేష్‌ను ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటంతోపాటు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, మండలి విప్ పంచుమర్తి అనూరాధ, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, భాష్యం ప్రవీణ్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్, జోనల్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.










**ప్రజలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా కేవలం వారి మొబైల్‌లోని వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందించాలన్న సదాశయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పుడు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు కాసుల వర్షం కురిపిస్తోంది.**

## భగవంతుడికి, భక్తుడికి అనుసంధానం

# మనమిత్ర

- వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆలయాలకు రూ.22.26 కోట్ల రాబడి
- ఒక్క మే నెలలోనే రూ.12.91 కోట్ల ఆదాయం
- కేవలం దర్శనం, సేవల టికెట్ల ద్వారానే రూ.10.69 కోట్లు
- 30శాతం టికెట్లను మనమిత్ర ద్వారానే బుక్ చేసుకుంటున్న భక్తులు
- ఆలయాల వద్ద 'మనమిత్ర' కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు
- రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణ

(అమరావతి-చైతన్యరథం)

తిరుమల శ్రీవారి ఆలయం మినహా రాష్ట్రంలోని దేవదాయ శాఖ పరిధిలో ఉన్న 21 ప్రధాన ఆలయాలకు మనమిత్ర ద్వారా దర్శనం, సేవల టికెట్ల బుకింగ్ చేసుకునే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ ఆలయాలకు మనమిత్ర ద్వారా ఇప్పటివరకు రూ. 22.26 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులోనూ గత మే 11 నుంచి జూన్ 11వ తేదీ వరకు నెల రోజుల వ్యవధిలోనే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ ఆలయాలకు రూ. 12.91 కోట్ల ఆదాయం సమకూరింది. ఆలయాల్లో దర్శన టికెట్లు, ఆర్జిత సేవా టికెట్లు, తలనీలాల సమర్పణ, ఈ-హుండీ ద్వారా కానుకలు సమర్పించడం ద్వారా ఆలయాలకు ఈ ఆదాయం సమకూరింది.

### ఆరు ఆలయాలకు అధిక ఆదాయం

ఈ 21 ఆలయాల్లో ఆరు ప్రధాన ఆలయాలకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అధిక ఆదాయం సమకూరింది. శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి భక్తులు మనమిత్ర ద్వారా బుక్ చేసుకున్న దర్శనం, సేవలు, తలనీలాలు, ఈ-హుండీ కానుకల రూపేణా నెల రోజుల్లో రూ. 3.39 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి రూ. 2కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి రూ. 1.77 కోట్లు, ద్వారకా తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి రూ. 1.54 కోట్లు, విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి రూ. 1.53 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. వీటి తర్వాతి స్థానంలో సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి రూ. 1.04 కోట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సమకూరింది. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి కూడా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా భారీగానే ఆదాయం సమకూరింది. ఈ ఆలయానికి నెలలో రూ. 66.11 లక్షల ఆదాయం మనమిత్ర ద్వారా వచ్చింది.

### 30శాతం టికెట్లు మనమిత్ర ద్వారానే...

రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో 30శాతం మేర దర్శనం, సేవల టికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే బుక్ అవుతున్నాయి. ఆలయాలు దర్శించాలనుకుంటున్న ప్రజలకు మనమిత్ర చాలా హాయిగా మారింది. మామూలుగా అయితే ఆలయాల వద్ద రద్దీలో దర్శనం, సేవా టికెట్ల కోసం గంటల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చేంది. ఇప్పుడు అలా




కాకుండా భక్తులు తమ చేతిలోని సెల్‌ఫోన్‌లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కేవలం హాయ్ అని మెసేజ్ పంపితే చాలు వారు వెళ్లాలనుకున్న ఆలయం వివరాలు, అక్కడ దర్శనం, సేవా టికెట్ల అందుబాటు అందులో చూపించేస్తుంది. వాట్సాప్‌లోనే దర్శనం, సేవా, తలనీలాల టికెట్లు బుక్ చేసుకుని వాటి పీడీఎఫ్‌లు కూడా అందులోనూ డౌన్‌లోడు చేసుకుంటున్నారు. దీనివల్ల మనమిత్ర వాడే భక్తులు తాము వెళ్లదలచిన ఆలయం వద్ద పెద్దగా వేచి చూడాల్సిన అవసరం లేకుండా పోతోంది.

### మనమిత్ర సేవా కేంద్రాలు

రాష్ట్రంలోని కొన్ని ఆలయాల వద్ద మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా మనమిత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో మనమిత్ర ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు మనమిత్ర సేవా కౌంటర్లకు వద్దకు వెళ్లి అక్కడ మనమిత్ర భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లలో త్వరితగతిన దర్శనం ముగించుకుని వచ్చేస్తున్నారు. ఆలయాలను సందర్శించాలనుకునే ప్రజలు, భక్తులకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అత్యంత సులభ సాధనంగా మారింది. ఎవ్వరినీ అడగాల్సిన అవసరం లేకుండా తమ మొబైల్ నుంచే కేవలం ఒక్క హాయ్ అన్న సందేశం పంపితే చాలు ఆలయాల సేవలన్నీ వారి చేతిలోని మొబైల్‌లోనే తెలుసుకుని అక్కడి నుంచే టికెట్లు బుక్ చేసుకోగలుగుతున్నారు. రాబోయే రోజుల్లో మనమిత్ర ద్వారా ఆలయాలకు టికెట్ల బుకింగ్ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని ఆర్టీజీస్, దేవదాయ శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి.









# గొడ్డలి పార్టీ నాయకులు సైకోల్లా మారారు

- కులాల మధ్య చిచ్చుకు కుట్రలు చేస్తున్నారు
- ప్రజలు అప్రమత్తంగా ఉండకుంటే ప్రమాదం
- మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం
- తిరుచానూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ప్రారంభం
- పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమిపూజ



తిరుపతి (చైతన్యరథం): రాష్ట్రంలో గొడ్డలి పార్టీ నాయకులు కులాల చిచ్చుకు కుట్ర చేస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు, అతని పార్టీలోని వారంతా స్పైడర్ మూవీలో సైకో లాగా తయారయ్యారు. తిరుపతిలో రెండే ళ్ల కూటమి ప్రభుత్వ పాలనపై జరిగిన సభకు జనం పోటెత్తడంతో వైసీపీ నేతలు కళ్ళల్లో నిప్పులు పోసుకున్నారు. అందుకే ఆవిలాల, దామినీడు భూములపై అసత్య ప్రచారాన్ని చేశారని మండిపడ్డా రు. భూముల విషయంపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్న వారిపై కేసులు పెట్టి శిక్షిస్తాం. గొడ్డలి పార్టీ నేతలు చేసే కుట్రలు, అబద్ధ పు ప్రచారాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. బుధవారం తిరుచానూరులో ఏర్పాటు చేసిన నూతన సబ్ రిజిస్ట్రా ర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ బి.ఆర్.అంబేద్కర్, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. తిరుపతి ప్రజలు ఎన్నో సంవత్సరా లుగా కోరుతున్న రిజిస్ట్రేషన్ సేవల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని విభజించి తిరుచానూరులో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వేగవంతంగా సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపా లు, రిజిస్ట్రేషన్ లావాదేవీలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాంతాల్లో కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడిం చారు. తిరుచానూరు ప్రాంతంలో ఉన్న పాత సచివాలయ భవనాన్ని ఆధునీకరించి తాత్కాలికంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంగా మార్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత భవనాన్ని నిర్మించి అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న రిజిస్ట్రేష న్ కార్యాలయాలకు కూడా రానున్న రెండు నుంచి మూడు సంవత్సరాల్లో శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడిం చారు. భూముల రీ-సర్వే 2.0 కార్యక్రమంపై మంత్రి ప్రత్యేకంగా స్పందిస్తూ గతంలో సర్వే ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, ప్రస్తుతం ప్రతి పట్టాదారుకు పూర్తి సమాచారం అందిస్తూ అత్యంత పారదర్శకంగా రీ-సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. వాట్సాప్ గ్రూపులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షణ, ఈ-కేవైసీ ధృవీకరణ వంటి విధానాల ద్వారా భూ యజమానుల సమ్మతి, ధృవీకరణ అనంతరమే సర్వే పూర్తయినట్లు నిర్ధారిస్తు న్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన సుమారు 7.5 లక్షల ఫిర్యాదులు, దరఖాస్తులను దశల వారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అనంతరం తాజ్ సర్కిల్ నుంచి శ్రీనివా సపురం వాటర్ ట్యాంక్ వరకు ఏర్పాటు చేయనున్న శాశ్వత పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ పరిధిలో మార్కెట్ యార్డ్ నుండి తాజ్ సర్కిల్ వరకు నిర్మించిన సీసీ రోడ్డు, మురుగు కాలువలను ప్రారంభించారు.

# క్రీడలు, యువజన రంగాల్లో విప్లవాత్మక మార్పులు

- అంతర్జాతీయ స్థాయి వరకు ప్రోత్సాహం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- ఆంధ్రా యువసంకల్ప్ కరపత్రం విడుదల




అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో క్రీడాలు యువజన సేవల అభివృద్ధికి విశేష ప్రాధాన్యతనిస్తూ అనేక కీలక కార్యక్రమాలు అమలు చేసినట్లు మంత్రి మండిపల్లి రాంప్రసా ద్‌రెడ్డి తెలిపారు. అమరావతి సచివాలయంలో మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్య మైన క్రీడా వ్యవస్థను పునరుద్ధరించి మౌలికవసతుల కల్పన, క్రీడాకారుల ప్రోత్సాహం, యువత సాధికారత లక్ష్యంగా ప్రభు త్వం సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. విజయనగరం విజ్జీ స్టేడియం, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పూర్తిచేసి ప్రారంభించామని తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద రూ.75 కోట్లతో విజ యవాడ, కుప్పం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, గుంటూరు లో ఆధునిక క్రీడా మౌలిక వసతుల నిర్మాణ పనులు కొనసాగుతు న్నాయని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు రూ.5.60 కోట్ల నగదు ప్రోత్సాహకాలు అందించగా, వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 429 మంది క్రీడాకారులకు రూ.19 కోట్ల ప్రోత్సాహకాలు అందించిన ట్లు చెప్పారు. క్రీడాకారుల ఉద్యోగ రిజర్వేషన్లను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచడంతో రెండేళ్లలో 819 మంది క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం చేపట్టామని, ఇప్పటి వరకు 46 కేంద్రాలు పూర్తయ్యాయని, మరో 91 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అమరావతి ఛాంపియ న్‌షిప్‌లు, పారా బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి పలు జాతీయస్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించా మని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారు లను గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 31 క్రీడా విభాగాల్లో లీగ్ పోటీలను నిర్వహిస్తున్నామని, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి లో మూతపడిన క్రీడా అకాడమీలను తిరిగి ప్రారంభించి 13 క్రీడా విభాగాల్లో శిక్షణ అందిస్తున్నామని వెల్లడించారు. యువత కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో యువజన సంక్షేమం, క్రీడలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, శాప్ ఎండీ భరణి పాల్గొన్నారు. అనంతరం 2026 ఆంధ్రా యువసంకల్ప్ 2కే26 కరపత్రాన్ని విడుదల చేశారు.

# నూతన పాలసీతో అరుదైన వ్యాధిగ్రస్తులకు స్వాంతన

- విశాఖ, కర్నూలు, తిరుపతిలో రిఫరల్ సెంటర్లు
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా సిదార్థ వైద్య కళాశాల
- జూలై తొలివారంలో ఔషధ కంపెనీలతో ప్రత్యేక సదస్సు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



విజయవాడ (చైతన్యరథం): అరుదైన వ్యాధిగ్రస్తులకు చికిత్స, ఆర్థికపరంగా భరోసా ఇచ్చేలా కొత్త పాలసీని తయారు చేయబోతున్నామని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా కర్నూలు, తిరుపతి, విశాఖపట్నంలో ఒక్కొక్కటి చొప్పున రిఫరల్ సెంటర్లను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా గుర్తించే విషయాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో బుధవారం 'అరుదైన వ్యాధులు, నిర్ధారణ, చికిత్స అందించేందుకు ఉన్న మార్గాలు-భాగస్వామ్యుల అభిప్రాయాల సేకరణ' సదస్సు జరిగింది. ఈ సదస్సులో మంత్రి వర్చువల్‌గా మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేదా వ్యాధి అరుదైనదనే కారణంతో రోగులకు వైద్యం అందకుండాపోకూడదనేదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడం, ప్రత్యేకంగా వైద్యాన్ని అందించడం, బాధితులకు మానవత్వంతో కూడిన సంరక్షణ అందించడం ముఖ్యమని తెలి పారు. ముఖ్యంగా అరుదైన వ్యాధుల గుర్తింపు విషయంలో సదరు కుటుంబాలకు అవగాహన కల్పించడం తక్షణ కర్తవ్యమన్నారు. అరుదైన వ్యాధిగ్రస్తులకు ఉపయోగించే ఔషధాల ఉత్పత్తి, పంపి ణీ, ఇతర అంశాలపై చర్చించేందుకు జూలై మొదటి వారంలో ఫార్మా కంపెనీల వారితో సదస్సును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐసీఎంఆర్‌లో ఉన్న విధంగా ఆరుదై న వ్యాధుల నమోదు తప్పనిసరిగా జరిగేలా 'రిజిస్ట్రే' విధానాన్ని అమల్లోకి తెస్తామని పేర్కొన్నారు అరుదైన వ్యాధిగ్రస్తులకు చికిత్సా విధానాన్ని కేరళలో బాగా అమలు చేస్తున్నారని, దీన్ని పరిశీలించి రాష్ట్ర అవసరాలకు తగ్గట్టుగా మార్పులు, చేర్పులతో అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు మంత్రి సూచించారు. అరుదైన వ్యాధిగ్రస్తుల చికిత్స, పరిశోధనలు కొనసాగించడంపై మోదీతో మాట్లాడగా సానుకూలంగా స్పందించారు. వివిధ రంగాలకు చెందిన భాగస్వామ్యపక్షాలతో సంప్రదింపులు జరుపుతున్నా నని తెలిపారు. ఇదే సమయంలో లోకేష్ చొరవతో సంప్రదింపుల్లో వేగం మరింత పెరిగిందని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా పాలసీని పూర్తిచేసి, కార్యాచరణ చేపట్టేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపారు. పుట్టిన పిల్లల్లో అరుదైన వ్యాధులను ముందు గానే గుర్తించేందుకు 'యూనివర్శల్ నియోనాటల్ స్క్రీనింగ్' విధానాన్ని ప్రవేశపెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటా మని వివరించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో 34 జిల్లా సత్వర చికిత్స కేంద్రాలను భాగస్వాములు చేస్తామని పేర్కొ న్నారు. అవసరమైన సందర్భాల్లో అధిక వ్యయమయ్యే వ్యాధులతో బాధపడే వారిని ఆదుకునేందుకు దాతల నుంచి సహకారాన్ని అందుకునేలా ప్రయత్నాలు ఉండాలని సూచించారు. సదస్సులో వైద్య, ఆరో గ్య శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

# రెండేళ్లలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం

- అభివృది కొనసాగాలంటే సుదీర్ఘకాలం కొనసాగాలి
- వైసీపీ కులాల మధ్య చిచ్చుకు కుట్రలు చేస్తోంది
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- కాకినాడ పర్యటనలో అభివృద్ధి పనుల ప్రారంభం



సామర్లకోట (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగం గా బుధవారం పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో పర్యటించారు. సుమారు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జ్, బీటీ, సీసీ రోడ్లను పెద్దాపురం ఎమ్మె ల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏపీఈపీడీసీ ఎల్ ఆధ్వర్యంలో రూ.304 లక్షల అంచనా వ్యయంతో అచ్చం పేట వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రా న్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, ఈ అభివృద్ధి పనులు ప్రజల కు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తాయని పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. గొడ్డలి పార్టీ కులాల మధ్య చిచ్చుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. కాకినాడలో పోర్టు విస్తరణతో పాటు ఈ ప్రాంతంలో పరిశ్రమల కోసం పెద్దఎత్తున పెట్టుబడులు కూడా మనం తీసుకురావడం జరిగిందని తెలిపారు. తొలుత కాకినాడ రూరల్ మండలం గైగోలుపాడు ఎఫ్‌సీఐ కాలనీలో నూతనంగా నిర్మించిన సేవా భారతి నచికేత విద్యార్థుల ఉచిత ఆవాస భవనాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఎవీఎస్.సత్యనారాయణ రాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి ప్రారంభించారు.

# పేద విద్యార్థుల సంక్షేమంలో రాజీ ప్రసక్తే లేదు

## గురుకులాలు, వసతిగృహాల్లో మెరుగైన సౌకర్యాలు : మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లా కాకినాడ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, బాత్రూములను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. రూ.143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల్లో మరమ్మతులు చేశామ న్నారు. పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్న సంకల్పంతో రాష్ట్రంలోని గురుకులాల్లో ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు పెం చామని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో శిక్షణ ఇప్పించి జర్మనీలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించా రు. పేద విద్యార్థుల విద్య, సంక్షేమంలో తమ ప్రభుత్వం రాజీపడదని స్పష్టం చేశారు.

### దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం

కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వివేకా నంద సమావేశ హాలులో సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, స్వర్ణ గ్రామ,వార్డు శాఖల అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా జిల్లాలో అమలవు తున్న కార్యక్రమాల ప్రగతిని సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో సంక్షేమ హాస్టళ్ల రిపేర్లకు రూ.143 కోట్లు, కొత్త నిర్మాణాలకు 104 కోట్లు, హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణానికి 68 కోట్లు మంజూరు చేసిందని, అదనంగా మరో రూ.200 కోట్లు మంజూరు చేయనుందని తెలియజేశారు. రాష్ట్రంలో 390 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేపట్టా మని వివరించారు. కాకినాడ జిల్లాలో దివ్యాంగుల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించి 41 మందికి ఉద్యోగావకాశాలను కల్పించిన అధికారుల



కృషిని అభినందించారు. ఎంపికైన దివ్యాంగు లకు ఆఫర్ లెటర్లను పంపిణీ చేశారు.

# ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు



### బీసీ సంక్షేమ మంత్రి సవిత ప్రకటన

అమరావతి (చైతన్యరథం): ఆదరణ పథకంలో భాగంగా రూ.1000 కోట్లు కేటాయిస్తున్నామని మంత్రి సవిత ప్రకటించా రు. గతంలో ఆదరణ పథకంలో వస్తువులు ఇచ్చామని.. ఇప్పుడు ఆదరణ పథకం ద్వారా బీసీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ రెండేళ్ల ప్రగతిపై బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరా లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వాన్ని సుపరిపాలన కోసం సంపూర్ణ మెజార్టీతో ప్రజలు గెలిపించారని తెలిపారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ నాటి నుంచి.. నేడు చంద్రబాబు వరకూ బీసీలను అక్కున చేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. బీసీలు అంటే రాష్ట్రానికి బ్యాక్ బోన్ అని, వారు బ్యాక్ వర్డ్ క్లాస్ కాదని వివరించారు. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.39 వేల కోట్లు బీసీ విద్యార్థులకు కేటాయించామని తెలిపారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో బడ్జెట్‌లో రూ.47 వేలు, మూడో బడ్జెట్‌లో రూ.51 వేల కోట్లు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూ పించుకున్నామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అదనంగా 10 గురుకుల పాఠశాలలను కేటాయిం చామని ప్రస్తావించారు. తద్వారా 5 వేల మంది విద్యార్థులకు విద్య లభిస్తుందని అన్నారు. ఈ ఏడాది పదోతరగతిలో 96 శాతానికి పైగా.. ఇంటర్ ఫలితాల్లో కూడా ముందు వరుసలో బీసీ గురుకులాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. నీట్, ఐఐటీ కోచిం గ్ కోసం విద్యార్థులకు ఎక్సలెన్సీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఆరు గురుకుల పాఠశాలల నుంచి అమ్మాయిలు డ్రాపౌట్ అవ్వకూడదని.. అక్కడ ఇంటర్మీడియట్ విద్యను కూడా అందిస్తున్నామని తెలిపారు. వివిధ దశల్లో ఉన్న ఎంజేపీ స్కూళ్లను బీసీ విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. రూ.60 కోట్లతో బీసీ గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించామని తెలి పారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా హాస్టల్‌లో 974 టాయి లెట్లను నిర్మిస్తున్నామని తెలిపారు.

# మంగళగిరి స్టేడియంలో ఆట మొదలైంది

- చివరిదశ ఏపీఎల్ మ్యాచ్‌ల ఆరంభం
- ప్రారంభించిన మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్





మంగళగిరి(చైతన్యరథం): రాజధాని అమరావతిలో క్రికెట్ సందడి నెలకొంది. మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ చివరి దశ మ్యాచ్‌లు బుధవారం ప్రారంభమయ్యాయి. భీమవరం బుల్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్ మధ్య మ్యాచ్ బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. టాస్ గెలిచిన క్యాపిటల్ అమరావతి రాయల్స్ బ్యాటింగ్ ఎంచు కుంది. చివరి దశ మ్యాచ్‌ల ప్రారంభ వేడుకకు హీరో రామ్‌చరణ్ హాజరై ట్రోఫీ, జెర్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ యువ క్రికెటర్లకు ఏపీఎల్ అద్భుత అవకాశ మన్నారు. యువ క్రికెటర్లను వెలికి తీసేందుకు ఈ లీగ్ ఉపకరి స్తోందని చెప్పారు. ఏపీఎల్‌గా పాల్గొంటున్న క్రికెటర్లకు రామ్ చరణ్ అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సానా సతీశ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి స్టేడియంలో ఈ నెల 24 నుంచి నాలుగు రోజుల పాటు మధ్యాహ్నం, సాయంత్రం మ్యాచ్ లు ఉంటాయి. ఈ నెల 27న లీగ్ దశ ముగుస్తుంది. తర్వాతి రోజు నుంచి ప్లేఆఫ్స్ మొదలవుతాయి. ఈ నెల 30న ఫైనల్ జరుగుతుంది.

టోర్నీలో పోటీ పడుతున్న ఏడు జట్లలో ప్రస్తుతం భీమవరం బుల్స్ 6 మ్యాచ్లో 8 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. లీగ్ దశలో టాప్ 4 జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి.





# వైసీపీ నేత భూ కబ్జా యత్నం.. దౌర్జన్యం

- గత ప్రభుత్వంలో రికార్డుల తారుమారు
- వంశపారంపర్య భూమి వేరొకరికి ఆన్‌లైన్
- ఇతరుల పేరిట అక్రమ ఎంట్రీలు
- ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి పయ్యావుల కేశవ్





మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల కార్యక్రమంలో వైసీపీ నేత దందాపై బాధితుడు ఫిర్యాదు చేశారు. అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలం సిద్దరాంపురం గ్రామానికి చెందిన తిరుపాలు ఫిర్యాదులో సర్వే నెంబర్ 81-1 తన పేరున 53 సెంట్లు, భార్య ఆర్.వాణి పేరున 53 సెంట్లు.. మొత్తం కలిపి 1.06 ఎకరాల పట్టా భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన వైసీపీ నేత టి.ఈశ్వర్‌రెడ్డి తన పట్టా భూమిలోకి 20 అడుగుల లోపలికి చొచ్చుకొచ్చి 2 విద్యుత్ స్తంభాలను నాటించాడు. ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ మన్నవ మోహనకృష్ణ అర్జీలు స్వీకరించారు.

**లంచం తీసుకుని పనిచేయలేదు**

తిరుపతి జిల్లా తడ మండలం పున్నెపల్లి గ్రామానికి చెందిన చెంచురత్నం సమస్యను వివరిస్తూ తమకు 3.96 ఎకరాల సొంత భూమి ఉంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రికార్డులను తారుమారు చేసి వేరొకరి పేరు మీదకు అక్రమంగా ఆన్‌లైన్ చేసినట్లు ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ మోసంపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాను. రికార్డుల్లో తప్పు జరిగిందని ఒప్పుకున్న అక్కడి సిబ్బంది ఆన్‌లైన్ మార్పుడా నికి ప్రతిఫలంగా తన వద్ద నుంచి రూ.20 వేలు లంచం తీసుకుని పనిచేయకుండా నెలల తరబడి తిప్పుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూమి మరొకరికి ఆన్‌లైన్ చేశారు**

వైఎస్ఆర్ కడప జిల్లా ముద్దనూరు మండలం బొందలకుంట గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి తమకు 5 ఎకరాల సొంత భూమి ఉంది. భూమిని పులివెందులకు చెందిన ఒక వ్యక్తి పేరు పైకి అక్రమంగా ఆన్‌లైన్ చేసేశారు. కడప జిల్లా కలెక్టర్‌కి అప్పీల్ చేసుకోగా గతంలో ఆర్డీవో ఇచ్చిన తప్పుడు ఉత్తర్వులను పూర్తిగా రద్దు చేస్తూ 27-09-2025న స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ముద్దనూరు తహసీల్దార్ మాత్రం ఆ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్య ను పరిష్కరించాలని కోరాడు.

**కన్న కొడుకు మోసగించాడు**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన జానం అన్నపూర్ణ సమస్యను వివరిస్తూ తమకు చదువు లేదని 2019లో మూడో కుమారుడు రామకృష్ణ తమని మోసం చేశాడు. ఇంటిని అక్రమంగా తన పేరు మీదకు మార్చేసుకున్నాడు. బంగారం, ఇతర ఆస్తులు, ముఖ్యమైన పత్రాలు స్వాధీనంలో ఉంచుకున్నాడు. కన్న కొడుకు, కోడలు చేసిన నమ్మక ద్రోహం వల్ల నిలువ నీడ లేక, తినడానికి తిండి లేక అనాథగా మారాను. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**పొలానికి దారి లేకుండా చేశారు**

వైఎస్ఆర్ కడప జిల్లా గోపవరం మండలం రాచాయపేట గ్రామానికి చెందిన వెంకటయ్య సమస్యను వివరిస్తూ తమ పొలా నికి వెళ్లే దారిని కొందరు వ్యక్తులు ముక్కలు ముక్కలుగా చేసి దారి లేకుండా పూర్తిగా మూసివేశారు గోపవరం మండల రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి ఈ అక్రమాలకు వత్తాసు పలుకుతున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూ ఆక్రమణపై ఫిర్యాదు**

వైఎస్ఆర్ కడప జిల్లా ముద్దనూరు మండలం జంగాలపల్లె గ్రామానికి దస్తగిరమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మొలవరం గ్రామ పరిధిలో తమకు పొలంలో సాగు భూమి ఉంది. సర్వే నెంబర్లు: 286/1, 286/2లలో 0.23 సెంట్లు, సర్వే నెంబర్: 282లో 0.35 సెంట్లు.. మొత్తం కలిపి 0.58 సెంట్ల భూమి ఉంది. ఈ మొత్తం విస్తీర్ణంలో 0.29 సెంట్ల భూమి తన భర్తకు వాటాగా వచ్చిన సొంత భూమి. కాగా ఈ 0.29 సెంట్ల భూమిపై కన్నేసిన 'కులాయిస్వామి' అనే వ్యక్తి తన కుటుంబానికి తెలియకుండా వారి భూమిని ఆక్రమించుకున్నాడు. ఆ భూమిని అక్రమ మార్గాల్లో తన పేరుపై రికార్డులలో మార్పించుకున్నాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో ఎక్కించడం లేదు**

మార్యాపురానికి చెందిన పఠాన్ ఖురేషి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ నరసింహపురం గ్రామ పరిధిలో తనకి 1.15 ఎకరాల సొంత భూమి ఉంది. ఈ భూమి హక్కులపై ప్రత్యర్థులు సృష్టించిన తప్పుడు పత్రాలు చెల్లవని, తమ పత్రాలే సరైనవని గతంలో మూడుస్థాయిలలో ఉన్న తాధికారులు విచారణ జరిపి స్పష్టమైన జడ్జిమెంట్లు ఇచ్చారు. మార్యాపురం రెవెన్యూ అధికా రులు మాత్రం వాటిని వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో ఎక్కించడం లేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# ఉద్యోగుల దశాబ్దాల కల సాకారం

- వారికి మేలు చేసిన కూటమి ప్రభుత్వం
- 2003 టీచర్లకు ఓపీఎస్ శుభపరిణామం
- ఉద్యోగ విరమణ వయసు పెంపుతో మేలు
- కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్‌కు చర్యలు
- వారిని మోసం చేసిన ఘనత జగన్‌రెడ్డిదే
- మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ



మంగళగిరి(చైతన్యరథం): ఏపీ క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించి చారిత్రాత్మక నిర్ణయా లు తీసుకుందని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ ప్రశంసించారు. ఈ నిర్ణయాలు ఉద్యోగులకు కేవలం 'డబుల్ ధమాకా' మాత్రమే కాదు, 'ట్రిపుల్ ధమాకా' అని అభివర్ణించారు. ముఖ్యంగా టేబుల్ ఐటమ్‌గా తీసుకువచ్చి 2003లో టీడీపీ హయాంలో ఎంపికైన డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) వర్తింపజేస్తూ తీసుకున్న నిర్ణయంపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. జగన్‌రెడ్డే కాదు..ఆనాడు ఆయన తండ్రి వైఎస్ కూడా సీపీఎస్ ఉద్యోగులను ఘోరంగా మోసం చేసిన వైనాన్ని వివరించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో (ఇప్పుడు కూటమి ప్రభుత్వంతో కలిపి) డీఎస్సీల ద్వారా దాదాపు 2 లక్షల పైచిలుకు ఉపాధ్యాయులను నియమించిన ఘనమైన చరిత్ర చంద్రబాబుదని గుర్తుచేశారు. కేంద్ర నిబంధనల వల్ల సీపీఎస్ రద్దు చేయడం చంద్రబాబు చేతుల్లో లేకపోయినా.. వారి కుటుంబాలు రోడ్డున పడకూడదని దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా జీవో 107 (డెత్ గ్రాట్యుటీ), జీవో 121 (ఫ్యామిలీ పెన్షన్) తీసుకొచ్చారు. దీనివల్ల నేడు సీపీఎస్ ఉద్యోగి చనిపోతే వారి కుటుంబానికి నెలకు దాదాపు రూ.45,000 పెన్షన్ అందుతోంది. ఆ ఘనత చంద్రబాబుదే అని తెలిపారు. 2015లో రాష్ట్ర విభజన జరిగి రూ.16,500 కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ పొరుగున ఉన్న తెలంగాణ (42%) కంటే ఒక శాతం ఎక్కువే ఇవ్వాలని పట్టుబట్టి 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన చరిత్ర చంద్రబాబుదేనని గుర్తుచేశారు.

**ఉద్యోగులను మోసగించిన జగన్‌రెడ్డి**

జగన్‌రెడ్డి 2019 ఎన్నికల ముందు సీపీఎస్ రద్దు చేస్తానని ఏకంగా 196 సార్లు చెప్పారు. ఒకటో తారీఖునే జీతాలు ఇస్తా మన్నారు, ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఇస్తామన్నారు, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ దేవుడెరుగు.. కనీసం ఒక 'బుల్లి డీఎస్సీ' అయినా ఇచ్చారా? ఒక్క టీచర్ పోస్టునైనా భర్తీ చేశారా? అని ప్రశ్నించారు. వైఎస్ సీపీఎస్ తెచ్చి ఉద్యోగులను ముంచారు.. మీరేమో హామీలతో మోసం చేశారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ ఇవ్వవచ్చని తాను స్వయంగా 24 ఫిబ్రవరి 2020న నాటి చీఫ్ సెక్రటరీ నీలం సాహ్నికి వినతిపత్రం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. సీఎస్ సానుకూలంగా ఫైల్ కదిపినా నాటి విద్యామంత్రి ఆదిమూలపు సురేష్, ముఖ్యమంత్రి జగన్ కలిసి ఆ ఫైల్‌ను దుర్మార్గంగా తిప్పి కొట్టారని మండిపడ్డారు.

**టెట్‌పైనా నాటకాలు ఆడారు**

నిన్న పులివెందులలో జగన్‌రెడ్డి మాట్లాడుతూ టెట్ మినహా యింపుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిల్ వేయలేదని, తాము ఎంపీలతో చట్ట సవరణ చేయిస్తామని అబద్ధాలు చెప్పడా న్ని తీవ్రంగా ఖండించారు. సుప్రీంకోర్టులో దాఖలైన 62 రివ్యూ పిటిషన్లలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్ కూడా ఉంది. అయితే సుప్రీంకోర్టు వాటన్నింటినీ కొట్టేసిందని స్పష్టం చేశారు. 2028 లోపు అందరూ కచ్చితంగా టెట్ పాస్ అవ్వాల్సిందే అని తేల్చి చెప్పిన విషయాన్ని దాచిపెట్టి వైసీపీ అనుకూల సంఘాలతో జగన్ డ్రామాలు ఆడిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి ప్రభు త్వంలో మోసపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నేడు కూటమి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు 'ట్రిపుల్ ధమాకా' లాంటివని అభివర్ణించారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, నాడు నష్టపోయిన కానిస్టేబుళ్లు కలిపి దాదాపు 10,715 నుంచి 11,715 మందికి పాత పెన్షన్ (ఓపీఎస్) వర్తింపజేస్తూ కేబినెట్ తీసుకున్న సాహసోపేత నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవు తోందని పేర్కొన్నారు.

**ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు**

రాష్ట్రంలోని 9, 10 షెడ్యూల్ సొసైటీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న దాదాపు 15,000 మంది ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ క్యాబినెట్ ఆమో దం తెలిపింది. గత జగన్ ప్రభుత్వం 2022లోనే దీనిపై నిర్ణయం తీసుకున్నా అమలు చేయకుండా కాలయాపన చేసింది. కూటమి ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి దీనిని 1 జనవరి 2022 పాత తేదీ నుంచి వర్తింపజేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గత రెండేళ్లలో రిటైరైన వారిని కూడా తిరిగి విధుల్లోకి తీసుకునేలా సర్వీస్ రూల్స్ సవరించారు. వారికి రెండు సంవత్సరాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందుతాయి. లబ్ధి పొందిన వారిలో ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, డాక్టర్ అంబేద్కర్ గురుకు లాలు, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీలకు చెందిన 6,500 మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందితో పాటు ఇతర కార్పొరేషన్ల ఉద్యోగులు ఉన్నారని తెలిపారు.

**త్వరలో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్**

ఎన్నికల ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని చెప్పిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కేవలం వైద్య రంగంలో 2,500 నుంచి 3,000 మందిని మాత్రమే చేసి మిగిలిన 15,000 మందిని నట్టేట ముంచారు. ప్రస్తుతం మిగిలిపోయిన సుమారు 8,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరం చేందుకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న దాదాపు 750 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు, జూనియర్ కాలేజీల్లోని 3,500 మంది అధ్యాపకులు, గవర్నమెంట్ పాలిటెక్నిక్, ఐటీఐలలోని 900 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు (మొత్తం విద్యాశాఖలో 5,500 మందికి పైగా), వీరితో పాటు అగ్రికల్చర్, వైద్య శాఖల్లో ఉన్న మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పోస్టులు అతి త్వరలోనే రెగ్యులరైజ్ కాబోతున్నాయి. కాంట్రాక్ట్ లెక్చరర్లంతా త్వరలోనే ఆ శుభవార్త వినబోతున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు, ఉద్యోగుల పట్ల చేస్తున్న దుష్ప్రచారాలను వైసీపీ మానుకోవాలని హితవుపలికారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ కూటమి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

- తన వ్యాఖ్యలను వక్రీకరించడం బాధాకరం
- మీడియా సంస్థల దుష్ప్రచారాన్ని నమ్మవద్దు
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి




అమరావతి(చైతన్యరథం): సాయిబాబా ఆలయాల విషయంలో నేను చేసిన వ్యాఖ్యలను కొంతమంది వక్రీకరించి సాయిబాబా భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తన వ్యాఖ్యల ఉద్దేశాన్ని పూర్తిగా పక్కనబెట్టి కొన్ని మీడి యా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. తాను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడినని చెబుతూ తన వ్యాఖ్యల వల్ల ఏ ఒక్క భక్తుని మనోభావాలు దెబ్బతిని ఉంటే మన్నించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానాలు ఎవరిపైనా వివక్ష చూపడం లేదు. అలాగే ఎవరైనా ఆరాధించే మహనీయులను కించపరచే ఉద్దేశం కూడా మాకు లేదు. సాయిబాబా పట్ల కోట్లాది మంది భక్తులకు అపారమైన విశ్వాసం ఉందని తెలిపారు. ఆ విశ్వాసాన్ని తాము పూర్తిగా గౌరవిస్తామని పేర్కొన్నారు. సాయిబాబా ఆలయాల్లో పూజలు హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతున్నాయన్న విషయం తెలిసిందే. అయితే టీటీడీ ఆధ్వర్యంలో చేపడుతున్న 5,000 భజన మందిరాల నిర్మాణ కార్యక్రమానికి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉంది. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచారం, గ్రామీ ణ ప్రాంతాల్లో సంప్రదాయ హిందూ దేవాలయాల నిర్మాణమే ఆ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమానికి సంబంధించి నిధుల విడుదల టీటీడీ రూపొందించిన మార్గదర్శకాలు, శ్రీవాణి ట్రస్టు నిబంధనలు, పరిపాలనా విధానాల ప్రకారమే జరుగు తోంది. ఇది ఎవరి విశ్వాసాన్ని తక్కువ చేసి చూడడం కాదు. నిధుల కేటాయింపు అనేది పూర్తిగా ట్రస్టు లక్ష్యాలు, నిబంధనలు, పరిపాలనా మార్గదర్శకాల ఆధారంగా జరుగుతున్న ప్రక్రియ మాత్రమేనని వివరించారు. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఎవరూ నమ్మవద్దని కోరారు.

## అమరావతిలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు

రాజధానిలో అభివృద్ధి పనుల పరిశీలన



అమరావతి(చైతన్యరథం): ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించింది. ప్రపంచబ్యాంకు దక్షిణాసియా ఉపాధ్యక్షుడు జోహన్నెస్ జుట్, లీడ్ ట్రాన్స్‌పోర్ట్ స్పెషలిస్ట్ అండ్ టీటీఎల్–(అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్–ఏఐయూడీపీ) గెరాల్డ్ పాల్ ఒలివర్, ఎడ్యుకేషన్ స్పెషలిస్ట్ సౌమ్య బజాజ్ తో కూడిన బృందం అమరావతిలో పర్యటించింది. ప్రపంచ బ్యాంకు బృందం తొలుత ఏపీసీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయాన్ని సందర్శించింది. అమరావతి సమగ్ర పట్టణాభివృద్ధి ప్రాజెక్టు కింద చేపడుతున్న పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంది. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు అమరావతిలో చేపడుతున్న ట్రంక్ రోడ్ల నిర్మాణం, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి, ఇతర కీలక మౌలిక సదుపాయాల పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులు ఆయా సైట్ల వద్ద పనుల పురోగతిని ప్రపంచ బ్యాంకు బృందానికి వివరించారు. అనంతరం ప్రపంచ బ్యాంకు బృందం ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీని సందర్శించింది. ఏపీసీఆర్‌డీఏ సోషల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో.. యూనివర్సిటీలో ఉచితంగా నిర్వహిస్తున్న స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను పరిశీలించింది. శిక్షణలో చేరిన అభ్యర్థులతో అమ రావతిలో లభించే ఉపాధి అవకాశాలపై ప్రపంచ బ్యాంకు బృందం పరస్పర చర్చ నిర్వహించింది.

## అరకు ఏజెన్సీలో 108 సిబ్బంది సాహసం

- భారీ వర్షాలను లెక్కచేయక 6 కి.మీ కాలినడక
- గర్భిణీకి పురుడు పోసి కాపాడిన వైనం
- వారంరోజుల్లోనే 8 మందికి డెలివరీలు
- ఆదర్శంగా నిలిచిన ప్రాణదాతలు




అరకు లోయ(చైతన్యరథం): అరకు ఏజెన్సీ ప్రాంతంలోని అనంతగిరి మండలం సుంకరిమెట్ట పంచాయతీ పరిధిలోని చిటమొగొండి గ్రామంలో భారీ వర్షాల కారణంగా రోడ్డు మార్గాలు దెబ్బతిని రాకపోకలు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి. ఈ విపత్కర స్థితిలో 108 అంబులెన్స్ సిబ్బంది చూపిన తెగువ చూపి గర్భిణీని కాపాడారు. ఆ మారుమూల గిరిజన గ్రామంలోని ఒక గర్భిణీకి నొప్పులు రాగా అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితిలో సిబ్బంది ఈఎంటీ, పైలట్ అత్యవసర వైద్య సామగ్రితో ఏకంగా 6 కిలోమీటర్ల మేర బురద, కొండ మార్గంలో కాలినడకన ప్రయా ణించి పురుడు పోసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. గడిచిన వారం రోజుల్లో ఏజెన్సీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికీ ఇదే 108 సిబ్బంది ఏకంగా 8 డెలివరీలను విజయవంతంగా నిర్వహించడం గిరిజన ప్రాంత ప్రజలకు సేవ చేయడంలో వారికున్న అంకితభావానికి నిదర్శనం.

## చెత్త నుంచి కంపోస్ట్‌తో పోషక విలువల పెంపు

- శాస్త్రవేత్తలతో కమిటీ నియామకం
- ఎన్జీ రంగా వర్సిటీ, ఓసీప అంగీకారం
- స్వచ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభిరామ్‌తో సమావేశం



అమరావతి(చైతన్యరథం): స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న 107 వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాలలో తడి చెత్త నుంచి తయారయ్యే కాంపోస్ట్‌లో పోషక విలువలు పెంచేందుకు శాస్త్రవేత్తలతో ఒక కమిటీని నియమించ డానికి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీలు అంగీకరించాయి. అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో బుధవారం కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ పొలదుగు వెంకట సత్యనారాయణ, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, డైరెక్టర్ యడ్లపల్లి సతీష్‌లు సమావేశమయ్యారు. చైర్మన్ పట్టాభిరామ్ ఆహ్వానంపై వారు ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా రూ.528.65 కోట్లతో 107 నగరాలు, పట్టణాలలో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. ముఖ్యమం త్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆ కేంద్రాలలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి తడి చెత్త నుంచి కాంపోస్ట్ తయారు చేస్తారు. ఏడాదికి దాదాపు మూడు లక్షల టన్నుల కాంపోస్ట్ తయారవు తుంది. ఆ కంపోస్ట్‌లో రైతులకు ఉపయోగపడే విధంగా పోషకా లు పెంచి, బయోఫర్టిలైజర్ తయారు చేసి మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు అందజేస్తారు. చెత్త నుంచి తయారయ్యే కంపోస్ట్‌లో పోషక విలువలు పెంచేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ఒక కమిటీని నియమించడానికి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ సత్య నారాయణ అంగీకరించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్‌కు తక్కువ ఖర్చుతో కంపోస్ట్‌లో పోషక విలువలు పెంచే ప్రయత్నం చేస్తామని ఆయన చెప్పారు. కాంపోస్ట్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రక్రియపై శిక్షణ అందించేందుకు కూడా వ్యవసాయ యూనివర్సిటీ స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్‌కు సహకారం అందిస్తుందని తెలిపారు.

## గొంతు తడపనున్న గోదావరి

- 2057కి సరిపడా పల్లెలకు మంచినీరు
- విజ్జేశ్వరం నుంచి నేరుగా సరఫరా
- జిల్లాలో 50 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు



భీమవరం(చైతన్యరథం): పశ్చిమలో పల్లెవాసులకు గోదారమ్మ గొంతు తడపనుంది. వాటర్ టిన్నులు కొనుగోలు చేసే దుస్థితికి స్వస్తి పలకనుంది. విజ్జేశ్వరం వద్ద శుద్ధి చేసిన గోదావరి జలాలను పైప్‌లైన్ ద్వారా పల్లెలకు పంపిణీ చేసే వాటర్‌గ్రిడ్ ప్రాజెక్ట్ పక్కా ప్రణాళికతో సిద్ధమవుతోంది. పంచాయతీల్లో ఫిల్టర్ బెడ్‌లతో పనిలేదు. వాటికి మరమ్మతులు చేయాలన్న తల నొప్పులుండవు. గ్రామాల్లో సంపులతో పనిలేదు. ఓవర్‌హెడ్ రిజర్వాయర్‌లతోనే పైప్‌లైన్‌ల ద్వారా కుళాయిలకు మంచినీరు అందించనున్నారు.

చెరువులు మురుగు దేలాయనో... పసర్లు పట్టాయనో వేసవిలో అడుగంటి పోయాయనో బెంగ అవసరం లేదు. విజ్జేశ్వరం వద్ద శుద్ధి చేసిన జలాలు పైప్‌లైన్ ద్వారా కుళాయిలకు అందించే ప్రాజెక్ట్ పనులు నిర్వహిస్తున్నారు. రానున్న మూడు దశాబ్దాల దాకా పల్లె ప్రజలకు మంచినీటి ఇబ్బంది ఉండదు.

భూగర్భ జలాలనే శుద్ధి చేసి వాటర్ టిన్నుల ద్వారా విక్రయించడం జిల్లాలో పెద్ద వ్యాపారంగా మారింది. గోదావరి జిల్లా అనే పేరుకే తప్ప కొన్నేళ్లుగా తాగునీటి కోసం గోదావరి జలాలు ఉపయోగ పడడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. పైప్‌లైన్ పనులు ప్రారంభించింది.

రూ.1400 కోట్లు నిధులు కేటాయించింది. గ్రామాల వద్ద ఉన్న ఓహెచ్ఆర్‌ల వరకు పైప్‌లైన్‌లు కొత్తగా వేయనున్నారు. అలాగే గ్రామాల్లోనూ అవసరమైన చోట అంతర్గత పైప్ లైన్‌లు వేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

### క్లస్టర్లుగా గ్రామాలు

జిల్లాలో భీమవరం, తణుకు, ఆచంట ,నర్సాపురం, ఆచంట, ఉండి నియోజకవర్గాలకు తాగునీటి అవస రాలను వాటర్‌గ్రిడ్ తీర్చనుంది. జిల్లాలో గ్రామాలను 40 క్లస్టర్‌లుగా విభజించారు. వాటి పరిధిలో 40 ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 50 సంప్‌లను నిర్మించనున్నారు.

విజ్జేశ్వరం వద్ద శుద్ధి అయిన జలాలను క్లస్టర్‌ల వద్ద సంప్‌లకు మళ్లిస్తారు.సంపుల నుంచి 40 ఓవర్‌హెడ్ బ్యాలెన్స్ రిజర్వా యర్‌లలో నీటిని భర్తీ చేస్తారు. వాటినుంచి గ్రావిటేషన్ ద్వారా నేరుగా గ్రామాల్లోని ఓవర్‌హెడ్ రిజర్వాయర్‌లకు నీటిని పంపిణీ చేస్తారు. గ్రామాల్లో రిజర్వాయర్‌ల నుంచి కొళాయిలకు నీటిని సరఫరా చేస్తారు.

విజ్జేశ్వరం వద్ద శుద్ధి అయిన జలాలు ఎక్కడా కలుషితం కాకుండా పైప్‌లైన్‌ల ద్వారా కొళాయిల వరకు చేరుకుం టాయి. వాటిని తాగునీటి అవసరాలకు వినియోగించు కోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. వాటర్ ప్లాంట్ల వద్ద శుద్ధి చేసిన భూగర్భ జలాలను కొనుగోలు చేయాల్సిన అవసరం ఇక ఉండదు. రెండేళ్ల వ్యవధిలో గ్రిడ్ పూర్తిచేయాలి. ఇప్పటికే ఆరు నెలలు పూర్తయింది. మరో ఏడాదిన్నరలో అందుబాటులోకి తీసుకొచ్చేలా గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

చైతన్యరథం

### మద్యం కుంభకోణంలో ఈడీ ఎంట్రీతో

# తాడేపల్లి అవినీతి సామ్రాజ్యం గుట్టురట్టు

- పక్కా ఆధారాలతో దర్యాప్తు ముమ్మరం
- జగన్‌రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేడు
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్‌కుమార్

మంగళగిరి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగిన అడ్డగోలు లూటీ, అప్రతిహత ప్రజాధనం కొల్లగొట్టడం అనే దుర్మార్గపు ప్రక్రియకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎంట్రీతో ముగింపు కార్డు పడబోతోందని బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన 350 పేజీల పక్కా ఆధారాలతో కూడిన ఛార్జ్‌షీట్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద దర్యాప్తును ముమ్మరం చేసిందని పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో భాగంగానే జూన్ 11న మద్యం కుంభకోణానికి ప్రధాన వ్యూహకర్త, మాజీ సీఎం ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డిని, జూన్ 18న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు కుమారుడు కారుమూరి సునీల్‌కుమార్‌ను ఈడీ అరెస్ట్ చేసిందని వెల్లడించారు. ఈ తాజా అరెస్టులతో అవినీతి సామ్రాజ్య పునాదు లు కదులుతున్నాయని, లూటీ చేసిన వేల కోట్ల సొమ్ము ఎక్కడికి చేరింది, అంతిమ లబ్ధిదారుడు ఎవరో స్పష్టమైన ఆధారాలతో బయటపడుతూ.. వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపుతున్నాయ ని ధ్వజమెత్తారు. రూ.3,500 కోట్ల మేర సాగిన మద్యం కుంభకోణంలో ఏ-1 రాజ్ కసిరెడ్డి ద్వారా ప్రతినెలా రూ.50-60 కోట్లు వసూలు చేసి వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి (ఏ-4), విజయ సాయిరెడ్డి (ఏ-5), భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ (ఏ-33)ల ద్వారా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరవేశారని సిట్ అభియోగపత్రం ద్వారా స్పష్టమైందని గుర్తుచేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి సంపాదించిన ఈ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా దుబాయ్, ఆఫ్రికా దేశాలకు తరలించి.. జింబాబ్వే, టాంజానియా, జాంబియా వంటి దేశాల్లో మైనింగ్ వ్యాపారాలు, రియల్ ఎస్టేట్, సినిమాల్లో పెట్టుబడులుగా మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్ కసిరెడ్డి రిమాండ్ రిపోర్టుతో పాటు ఈడీ సేకరించిన సిగ్నల్, వాట్సాప్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ చాట్స్, డిజిటల్ డేటా ఆధారాలు ఇప్పుడు జగన్‌రెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తున్నాయని పేర్కొన్నారు. మద్యం రవాణా కాంట్రాక్టులలో సాగిన రూ.400 కోట్ల దోపిడీ వెనుక ఉన్న అనకొండలను ఉదా హరణలతో సహా ఎండగట్టారు. గతంలో జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల ద్వారా పారదర్శకంగా జరిగే రవాణా టెండర్ల ప్రక్రియను రద్దు చేసి రాష్ట్రస్థాయిలో బేవరేజెస్ కార్పొరేషన్‌కే పరిమితం చేసేలా నిబంధనలను మార్చే శారని మండిపడ్డారు.

### బినామీ సంస్థలతో అడ్డంగా దోచేశారు

రాజ్ కసిరెడ్డి ఆదేశాల మేరకు అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి నిబంధనలు మార్చి మిగతా కంపెనీలను తొక్కేస్తూ తమ బినామీ సంస్థ అయిన నోయిడా కేంద్రంగా పనిచేసే సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌కు కాంట్రాక్టు కట్టబెట్టారు. ఒక్కో మద్యం కేసు రవాణాకు గతంలో ఉన్న రూ.13 ఛార్జీని ఏకంగా రూ.35కు పెంచేసి ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల గండి కొట్టారు. ఒక్కో కేసుపై రూ.22 చొప్పున అదనంగా దోచుకున్నారని లెక్కలతో సహా వివరించారు. మాజీ మంత్రి కుమారుడు కారుమూరి సునీల్ కుమార్ ఈ రవాణా దోపిడీలో ప్రధాన నిందితుడిగా మారి హైదరాబాద్‌లో ఆఫీసు తెరిచి జిల్లాల వారీగా వైకాపా



నేతలకు సబ్-కాంట్రాక్టులు పంచిపెట్టారని ధ్వజమెత్తారు. సిగ్మా సంస్థ నుంచి సబ్-కాంట్రాక్ట్ పొందిన సుదర్శన్ కనస్ట్రక్షన్స్ (వల్లు సందీప్ సంస్థ) నుంచి వచ్చే లాభాల్లో 85 శాతం కమీషన్ రూపంలో కారుమూరి సునీల్, ఆయన భార్య కీర్తి, తల్లి లక్ష్మి కిరణ్ ఖాతాల్లోకి మళ్లినట్లు ఈడీ నిర్ధారించిందని చెప్పారు. సుదర్శన్ కనస్ట్రక్షన్స్ ఖాతాల నుంచి నేరుగా రూ.15 కోట్లు కారుమూరి కుటుంబసభ్యుల ఖాతాల్లోకి ఆర్టీజీఎస్ రూపంలో బదిలీ అయిన ట్లు ఈడీ పక్కా ఆధారాలు సేకరించిందని తెలిపారు. ఎలాంటి సేవలూ అందించకుండా ఒక మంత్రి కుటుంబ ఖాతాల్లోకి అంత పెద్ద మొత్తంలో నిధులు బదిలీ కావడం అనేది పీఎంఎల్‌ఏ చట్టాల ప్రకారం నేరుగా 'క్విడ్-ప్రో-క్వో' కిందకు వస్తుందని సాంకేతిక ఆధారాలను బయటపెట్టారు. రవాణా ద్వారా దోచేసిన సొమ్మును ఈశ్వర్ కిరణ్‌కుమార్ రెడ్డికి చెందిన టెక్కర్, ఆరోయో, ఈజీలోడ్ అనే డొల్ల కంపెనీల్లోకి మళ్లించి.. అక్కడి నుంచి తప్పుడు బ్యాలె న్స్ షీట్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లోకి పెట్టుబడిగా మార్చి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని వివరించారు.

### ఈడీ దగ్గర తిరుగులేని ఆధారాలు

వైకాపా నేతలు ఎంత సాంకేతికంగా డిలీట్ చేసినా ఈడీ అధికారులు ఫోరెన్సిక్ డేటా రికవరీ ద్వారా డిజిటల్ ఫుట్ ప్రింట్స్, క్లౌడ్ బ్యాకప్స్ సహాయంతో సాక్ష్యాలను రికవర్ చేశారని వెల్లడిం చారు. ఏ రోజు ఏ డిపో నుంచి ఎంత వసూలైంది, ఎవరికి చేరింది అనే లాగ్ షీట్స్ ఇప్పుడు ఈడీ దగ్గర తిరుగులేని సాంకేతిక ఆధారాలుగా ఉన్నాయని చెప్పారు. అంతేకాకుండా నిబంధనల మార్పులు, కాంట్రాక్టుల కేటాయింపులకు సంబంధిం చిన అనధికారిక క్లియరెన్సులు నేరుగా తాడేపల్లి ప్యాలెస్ కంప్యూ టర్ ఐపీ అడ్రస్‌ల నుంచే జరిగాయని దర్యాప్తులో తేలిందన్నారు. రాజ్ కసిరెడ్డి కేవలం ఒక 'మెసెంజర్' మాత్రమేనని స్పష్టం చేశారు. రాజ్ కసిరెడ్డి, కారుమూరి సునీల్ కేవలం పాత్రధారులు మాత్రమే..అసలు సూత్రధారి తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఉన్నారు.

### ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

1. డిజిటల్ విప్లవం గురించి లెక్చర్లు ఇచ్చే జగన్‌రెడ్డి ఐదేళ్ల పాటు మద్యం షాపుల్లో ఆన్‌లైన్, యూపీఐ పేమెంట్స్ ఎందుకు నిషేధించి కేవలం 'నగదు' మాత్రమే తీసుకునేలా నిబంధన పెట్టా రో సమాధానం చెప్పగలరా? ఆడిటింగ్ లేకుండా నల్లధనాన్ని సృష్టించడానికే కదా ఈ కుట్ర?
2. రాజ్ కసిరెడ్డి, కారుమూరి సునీల్ అకౌంట్లలోకి, వారి బినామీ కంపెనీల్లోకి వందల కోట్ల రూపాయలు ఆర్టీజీఎస్ రూపం లో బదిలీ అయిన బ్యాంకింగ్ నిజాలను వైకాపా తిరస్కరిం చగలదా?
3. సిట్ నివేదికను రాజకీయ కక్ష సాధింపు అని కొట్టిపారేసే వైకాపా నాయకులు.. ఇప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ పక్కా డిజిటల్ ఆధారాలు, ఐపీ అడ్రస్‌లతో చేస్తున్న అరెస్టులపై ఏమంటారు?

# ఇదీ.. పారదర్శక పాలన!

### ప్రజల ముందుకు కూటమి రెండేళ్ల ప్రగతి నివేదికలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'ప్రోగ్రెస్ రిపోర్టులు'.. ప్రగతి నివేదికలు ప్రజల ముందుంచాలని నిర్ణయించడం పారదర్శక పాలనకు, జవాబుదారీతనానికి నిదర్శనం. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల సాధన, ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక సదుపాయాల విస్తరణ, విద్యా-వైద్య రంగాల బలోపేతంవంటి అంశాలపై సమగ్ర నివేదికను ప్రజల ముందుంచడం అభినందనీయం. కేవలం ప్రభుత్వ విజయాలను ప్రచారం చేసే పత్రంకాకుండా, గత ఐదేళ్ల విధ్వంస పాలననుంచి ఎదురైన సవాళ్లు, పూర్తి చేయాల్సిన పనులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక కూడా అందులో చేర్చాలి. అప్పుడే అది ప్రజలకు నిజమైన పాలనా నివేదికగా ఉపయోగపడుతుంది. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం, పారదర్శకత, ఫలితాల ఆధారిత పాలనకు ఇది ఒక మంచి సంప్రదాయంగా మారితే భవిష్యత్ ప్రభుత్వాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది.

ప్రగతి నివేదికలు విడుదల చేయడాన్ని ప్రభుత్వ బాధ్యతాయుతమైన రాజకీయ ప్రక్రియగా చూడాలి. ప్రభుత్వం తాము ఇచ్చిన హామీలను ఏమేరకు అమలు చేసిందో ప్రజలకు చెప్పడం ద్వారా పారదర్శకత పెరుగుతుంది. పాలనలో గడిచిన రెండు ఏళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్థితిగతులపై స్పష్టత ఇవ్వడం వల్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచడానికి సహాయపడుతుంది. పాలనలో ఎదురైన అడ్డంకులు, ఆర్థిక ఇబ్బందులు లేదా విధానపరమైన మార్పులను ప్రజల ముందు ఉంచడం ద్వారా, ప్రభుత్వం ఎందుకు కొన్ని పనులు చేయలేకపోయిందో లేదా ఎందుకు ఆలస్యం అవుతుందో తెలియజేయడానికి అవకాశం ఉంది. విపక్షాల విమర్శలకు కౌంటర్‌గా, తమ పాలనలో జరిగిన ప్రగతిని గణాంకాలు, డేటాతో సహా చూపడం ద్వారా రాజకీయంగా పట్టు సాధించడానికి ఇది ఒక ఆయుధం కూడా. కావున సామాన్యులకు అర్థమయ్యే రీతిలో, సంక్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించాలి. ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేయడం ఒక సానుకూలమైన పరిణామమని చెప్పాలి. అయితే ప్రజలు దాన్ని క్షేత్రస్థాయిలో జరుగుతున్న మార్పులతో పోల్చి చూస్తారు కాబట్టి, ప్రభుత్వం అందించే రిపోర్టులో నిబద్ధత, స్పష్టత ఉండటం చాలా ప్రధానం. ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వం అంటే అభివృద్ధిని అంకెల్లో చూపడం కాదు, ఆ అంకెలు ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పులు తీసుకువచ్చాయో కళ్ళకు కట్టినట్లు చూపాలి. అభివృద్ధి అందరికీ తెలిసేలా ఉండాలి.

కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ఈ రెండేళ్లలో చేపట్టిన ప్రతి సంస్కరణ, ప్రతి అభివృద్ధి పనుల వెనుక ఉన్న నిబద్ధతను ఈ నివేదిక ద్వారా తెలియజేయాలి. క్షేత్రస్థాయిలో వచ్చిన మార్పులు, ప్రజల జీవన ప్రమాణాల్లో మెరుగుదల, సవాళ్లను అధిగమిస్తూ సాగించిన రెండేళ్ల ప్రస్థానాన్ని క్లుప్తంగా, స్పష్టంగా ప్రజల ముందుంచాలి. అభివృద్ధి అనేది ఒక నిరంతర ప్రక్రియ. ఆ ప్రయాణంలో కూటమి ప్రభుత్వం ఏ దిశగా అడుగులు వేస్తున్నదో ప్రజలు తెలుసుకొనే ప్రగతి నివేదిక కూడా ఇదే. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసిన పనులను, అభివృద్ధిని ప్రజలు తెలుసుకొనే హక్కు కూడా ఉంది.

కావున ఈ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు, పరిశ్రమల ఆకర్షణకు చేసిన విదేశీ, దేశీయ పర్యటనలు, పెట్టుబడి ఒప్పందాలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలు ప్రగతి నివేదిక ద్వారా ప్రజలు తెలుసుకోవచ్చు. ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, సాంకేతికరంగ అభివృద్ధి, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వంటి అంశాలు; విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, డిజిటల్ విద్యా విధానం ప్రవేశపెట్టడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉన్నత విద్యలో సంస్కరణలు వంటి అంశాలు; వైద్య రంగంలో ఆసుపత్రుల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాల పెంపు వంటి అంశాలు కూడా ప్రజలు తెలుసుకోవచ్చు. మౌలిక సదుపాయాల రంగంలో రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు, సాగునీటి ప్రాజెక్టులు, ముఖ్యంగా పోలవరంవంటి ప్రాజెక్టుల పురోగతిని ప్రభుత్వం ప్రజలకు వివరించవచ్చు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణ పునఃప్రారంభం, పెట్టుబడుల సమీకరణ, మౌలిక వసతుల అభివృద్ధి కూడా నివేదికలో సమగ్రంగా వివరించాలి.

ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్ దశను మార్చే దిశగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు దేశ విదేశాలలో పర్యటించి, లక్ష్యాన్ని నిర్దేశించుకొని భారీగా పెట్టుబడులను ఆకర్షించి రెండేళ్ల కాలంలో రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడం సాధారణ విషయం కాదు. దేశవ్యాప్తంగా పెట్టుబడుల కోసం రాష్ట్రాలమధ్య తీవ్రమైన పోటీ నెలకొన్న ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ పేరు ప్రముఖంగా వినిపించడం గర్వకారణమే. అయితే అంకెలు మాత్రమే సరిపోవు. ఆ అంకెల ప్రభావం ప్రజలకు కనిపించాలి. ఇంత భారీస్థాయిలో పెట్టుబడులు సాధించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజలు, ప్రతిపక్షాలు, పరిశీలకులలో కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. "ఇన్ని లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటున్నారు... అవి ఎక్కడ?" "ఏ జిల్లాకు ఏ పరిశ్రమ వచ్చింది?" "ఎంత మందికి ఉద్యోగాలు లభించనున్నాయి?" అనే ప్రశ్నలు సహజంగానే ప్రజల్లో తలెత్తుతున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం కేవలం ప్రచారం చేసుకుంటోందని విమర్శిస్తున్నాయి.


కనుక.. రెండేళ్ల ప్రభుత్వ ప్రగతి నివేదికలు, ప్రోగ్రెస్ రిపోర్టులు -ప్రజల ముందుంచడం తక్షణ అవసరం. అభివృద్ధి చేయడం ప్రధానం కాదు, చేసింది ప్రజల ముందుంచడం ప్రధానం. పారదర్శకత, జవాబుదారీతనమే ప్రభుత్వానికి శ్రీరామ రక్ష. ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టాలంటే పారదర్శకతకు మించిన ఆయుధం లేదు. ప్రభుత్వం ఇప్పటివరకు ఆకర్షించిన పెట్టుబడులను జిల్లావారీగా వర్గీకరించి, బహిరంగ జాబితాను విడుదల చేసి ఏ పరిశ్రమ, ఏ జిల్లాలో, ఎంత పెట్టుబడితో, ఎన్ని ఉద్యోగాలు ఇస్తుందో స్పష్టంగా వెల్లడించాలి. ప్రభుత్వం సాధించిన పెట్టుబడులు, పరిశ్రమల వివరాలను ఆయా జిల్లాలు, మండల కేంద్రాలలో ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేయాలి. ప్రజలు కోరుకునేది చేతల్లో కనిపించే పారిశ్రామిక విప్లవం; జిల్లాస్థాయిలో 'పెట్టుబడుల స్టేటస్ బోర్డులు' పెట్టాల్సి ఉంది.

రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేయడం అంటే ప్రభుత్వానికి తన పనితీరుపై ఉన్న ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ప్రజల ముందుకు ప్రగతి నివేదికలను తీసుకురావడం ప్రజాస్వామ్య పరిపాలనలో ఒక మంచి సంప్రదాయంగా చూడవచ్చు. ఈ ప్రగతి నివేదికలు ప్రభుత్వ పనితీరుకు అద్దం పట్టడమే కాకుండా, రాబోయే మూడేళ్ల కార్యాచరణకు మార్గదర్శకంగా కూడా నిలవనున్నాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మరింత సమర్థవంతమైన పాలన అందించినప్పుడే ఈ ప్రగతి నివేదికలు నిజమైన అర్థాన్ని సంతరించుకుంటాయి.

- నీరుకొండ ప్రసాద్

# తుంగభద్ర.. జల పునరుజ్జీవనం!

*తుంగభద్ర డ్యామ్‌కు నూతన క్రెస్ట్ గేట్ల ప్రారంభం రాయలసీమ సాగునీటి చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. దాదాపు 70 ఏళ్లనాటి పాత గేట్లను తొలగించి, అత్యాధునిక సాంకేతికతతో తయారైన 33 నూతన క్రెస్ట్ గేట్లను ఏర్పాటు చేసే మహత్తర కార్యక్రమం గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభం కానుంది. ముందు ప్రభుత్వం వైసీపీ నిర్లక్ష్యం కారణంగా.. 2024 ఆగస్టులో 19వ క్రెస్ట్ గేట్ తెగిపడటంతో 65 టీఎంసీకి పైగా జలాలు సముద్రం పాలయ్యాయి. అప్పుడే బాధ్యతలు తీసుకున్న కూటమి ప్రభుత్వం.. సమస్యను సవాల్‌గా తీసుకుని ఏపీ వాటాగా రూ.54.42 కోట్లు తక్షణమే విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికన జల సంరక్షణకు నడుంగట్టింది. నూతన గేట్ల ఏర్పాటుతో డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరగడంతోపాటు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల లక్షలాది ఎకరాల ఆయకట్టుకు నిర్విరామంగా సాగునీరు అందే మార్గం సుగమం కానుంది. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల ప్రమాదకర స్థితికి చేరిన తుంగభద్ర డ్యామ్‌ను పూర్తిగా పునరుద్ధరించి, రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశలో కూటమి ప్రభుత్వం వేస్తున్న ఈ అడుగు సీమ రైతాంగానికి కొత్త ఆశలు చిగురింపజేస్తోంది.*



జీవనాడిలాంటి తుంగభద్ర నది రాయలసీమలాంటి కరువు పీడిత ప్రాంతానికి తల్లిలాంటిది. తుంగభద్ర నది నిండుగా ప్రవహించి, కాల్వల ద్వారా పొలాల్లోకి పారితే చాలు.. అంతకుమించి రైతుకు ఏ భాగ్యమూ అవసరం లేదు. ఆ నీటి సాయంతో సీమలోని భూములు ఎంతగా సస్యశ్యామలమవుతాయంటే, దేశమంతా కడుపు నింపేలా ధాన్యపు రాశులు పండుతాయి. ఆ తర్వాత ప్రజలకు కూడు, గుడ్డకు ఎలాంటి కొరతా ఉండదు. ఈ అర్థం వచ్చేలా స్వర్గీయ ఎన్టీఆర్ నటించిన పల్లెటూరు చిత్రంలోని ఒక పాటలో "తుంగభద్రా తల్లి పొంగివారిన చాలు... ధాన్యరాశులె పండు దేశానా" అంటూ ప్రజాకవి వేములపల్లి శ్రీకృష్ణ రాసిన రెండో చరణంలోని ఆ వరుస, రాయలసీమ భౌగోళిక, ఆర్థిక పరిస్థితులను కళ్లకు కడుతుంది.

రాయలసీమ ప్రాంతానికి తుంగభద్ర నది కేవలం ఒక నీటి వనరు మాత్రమే కాదు. అది కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల రైతుల పాలిట కల్పవృక్షం. కోట్లాది ప్రజల దాహార్తిని తీర్చే జీవనాడి. సీమలోని పచ్చని పొలాలకు, గొంతు ఎండిన గ్రామాలకు ప్రాణాధారం. ఈ వ్యవస్థీకృత సాగునీటి డ్యామ్‌ను గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలన పూర్తిగా పక్కన బెట్టింది. కనీసం నిర్వహణకు నిధులు కేటాయించకుండా తుంగభద్ర డ్యామ్‌ను ప్రమాదంలోకి నెట్టింది. అయితే, నాడు జగన్‌రెడ్డి పాలనలో జరిగిన చారిత్రక తప్పిదాలను సవాలుగా తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, కేవలం 24 నెలల కాలంలోనే రాయలసీమ సాగునీటి రంగానికి సరికొత్త పునరుజ్జీవనం పోసింది. తుంగభద్ర డ్యామ్ ప్రక్షాళనకు నడుం బిగించి, ప్రాజెక్టు గేట్ల మార్పిడికి నిధులు కేటాయించి అనుకున్న సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంది.

గత 2024 ఆగస్టు 10న తుంగభద్ర డ్యామ్ 19వ క్రెస్ట్ గేట్ తెగి కొట్టుకుపోవడం అప్పట్లో దేశవ్యాప్తంగా సాగునీటి రంగంలో ఒక పెద్ద దుమారాన్ని లేపింది. ఇది ప్రకృతి వైపరీత్యం ఎంతమాత్రం కాదు, ముమ్మాటికీ గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు పరాకాష్ఠ. డ్యామ్ నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేయడం వల్ల సుమారు 65 టీఎంసీ పైగా కృష్ణా-తుంగభద్ర జలాలు సీమ రైతుల కళ్లముందే సముద్రం పాలు కావడం ఒక చారిత్రక తప్పిదం. ప్రమాదం జరిగిన వెంటనే నూతనంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ప్రభుత్వం స్వయంగా రంగంలోకి దిగి, కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అంతర్జాతీయ స్థాయి నిపుణులను రప్పించింది. డ్యామ్ డిజైన్లలో అపార అనుభవజ్ఞుడైన ప్రముఖ నిపుణుడు కన్నయ్య నాయుడుని రంగంలోకి దించి, యుద్ధ ప్రాతిపదికన 'స్టాప్‌లాగ్ గేట్' డిజైన్ చేయించారు. ఎగువనుంచి ఊహించని రీతిలో భారీ వరద ప్రవాహం ఉన్నప్పటికీ, నిపుణుల బృందం తమ ప్రాణాలకు తెగించి కేవలం 5 రోజుల్లోనే స్టాప్‌లాగ్ గేటును విజయవంతంగా అమర్చి మరో 40 టీఎంసీ అమూల్యమైన నీటిని వృథా కాకుండా నిల్వ చేయగలిగారు. ఇది రాయలసీమ రైతాంగంపై చంద్రబాబుకున్న మమకారానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది.



తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ తెగిపోయిన దృశ్యం

తుంగభద్ర డ్యామ్ నిర్మించి దాదాపు 70 ఏళ్లు దాటుతున్నా, గతంలో ఏ ప్రభుత్వమూ కూడా ఈ డ్యామ్ గేట్ల శాశ్వత భద్రత లేదా మార్పిడి గురించి ఆలోచించలేదు. నేడు తుంగభద్ర డ్యామ్‌కు ఉన్న మొత్తం 33 పాత క్రెస్ట్ గేట్లను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో అత్యాధునిక నూతన గేట్లను ఏర్పాటు చేసే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాటాగా రూ.54.42 కోట్ల నిధులను ముఖ్యమంత్రి తక్షణమే విడుదల చేసి, ఖరీఫ్ సీజన్ నాటికి గేట్ల మార్పిడి పూర్తయ్యేలా కృషి చేశారు.

### రాయలసీమ ద్రోహి జగన్

రాయలసీమ బిడ్డనని చెప్పుకుంటూ ఐదేళ్ల పాటు పరిపాలించిన జగన్‌మోహన్‌రెడ్డి, రాయలసీమ సాగునీటి రంగానికి చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు. రూ.12 లక్షల కోట్ల భారీ బడ్జెట్ ప్రవేశపెట్టిన గత ప్రభుత్వం, సీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే అంటే వారి చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థమవుతుంది. తుంగభద్ర బోర్డులో ఆంధ్రప్రదేశ్ తరపున అత్యంత కీలకమైన సూపరింటెండింగ్ ఇంజనీర్ పోస్టును గత మూడేళ్లుగా భర్తీ చేయకుండా ఖాళీగా పెట్టడం, బోర్డుకు ఏపీ ప్రభుత్వం తరపున చెల్లించాల్సిన వార్షిక నిర్వహణ వాటాను సకాలంలో చెల్లించకపోవడం వల్లే గేట్ల వార్షిక మెయింటెనెన్స్ అస్తవ్యస్తమై చివరకు 19వ గేట్ కొట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. అనంతపురం, కడప జిల్లాలకు జీవనాడి అయిన హెచ్‌ఎల్‌సి కాలువలో అయిదేళ్లపాటు పూడిక తీయకపోవడంతో, డిజైన్ ప్రకారం అందాల్సిన 4,000 క్యూసెక్కుల నీరు అందక చివరి ఆయకట్టు ఎండిపోయింది. టీడీపీ హయాంలో ప్రారంభమైన కాలువల లైనింగ్ పనులను నిలిపివేయడంతో నీటి లీకేజీ పెరిగి రైతులు ఇబ్బందులు పడ్డారు. అలాగే కర్నూలు జిల్లాలోని ఆలూరు, ఆదోని, మంత్రాలయం పరిధిలో ఎల్‌ఎల్‌సి కాలువకు గండ్లుపడినా పట్టించుకోలేదు.

అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ పేరుతో జీఓ 365 తెచ్చి రాయలసీమలోని 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను రద్దు చేసి రాయలసీమను జగన్‌రెడ్డి వంచించారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో రూ.1,000 కోట్ల మట్టి పనులు చేసుకొని ఇతర సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. 2021లో ఎన్జీటీ రాయలసీమ లిఫ్ట్‌ను రద్దు చేస్తే, నేడు కూటమి ప్రభుత్వం రద్దు చేసినట్లు నాటకాలకు తెరతీశారు. అలాగే హంద్రీ-నీవా, గోరుకల్లు, గాలేరు-నగరి, అలగనూరు, కేసీ కెనాల్ వంటి ప్రధాన ప్రాజెక్టులకు ఐదేళ్ల బడ్జెట్ కేటాయింపుల్లో గుండు సున్నా చుట్టారు. ఫలితంగానే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39మంది అమాయకులు ప్రాణాలు కోల్పోగా, పింఛా డ్యామ్ దెబ్బతింది, శ్రీశైలం పంచపూల్ ప్రమాదకర స్థితికి చేరింది.

ఈ విధ్వంసానికి అడ్డుకట్ట వేస్తూ రాయలసీమను శాశ్వతంగా కరువురహిత ప్రాంతంగా మార్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే అయిదు రెట్లు ఎక్కువ నిధులను సాగునీటి రంగానికి వెచ్చించింది. గొడ్డలి పార్టీ హయాంలో ఐదేళ్లలో కేవలం రూ.2,000 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఈ 24 నెలల్లోనే ఏకంగా రూ.12,484 కోట్లు ఖర్చు చేసి రాయలసీమ ప్రాజెక్టులకు పునరుజ్జీవం పోసింది. ప్రస్తుత 2026-27 వార్షిక బడ్జెట్‌లో సాగునీటి రంగానికి కేటాయించిన మొత్తం రూ.18,224 కోట్లలో, ఒక్క రాయలసీమ ప్రాజెక్టుల కోసమే రూ.10,014 కోట్లు కేటాయించారు.

కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధతో హంద్రీ-నీవా ఫేజ్ 1ను రూ.3,873 కోట్లు ఖర్చు చేసి 738 కి.మీ. కృష్ణా జలాలను పారించి రాయలసీమ చివరి భూములకు సాగునీటిని అందించారు. కేవలం 250 రోజుల వ్యవధిలోనే హంద్రీ-నీవా ద్వారా 52.03 టీఎంసీ వరద నీటిని విజయవంతంగా తరలించి, రాయలసీమవ్యాప్తంగా ఉన్న 523 దాహార్తి చెరువులను నింపడం ఒక సరికొత్త రికార్డుగా నిలిచింది. వీటితోపాటు శ్రీశైలం డ్యామ్ భద్రతా పనుల కోసం రూ.217.70 కోట్లు, నిధులు లేక ఆగిపోయిన గోరుకల్లు, అవుకు రిజర్వాయర్ల మరమ్మతులకు రూ.60 కోట్లకు పైగా కేటాయించి వాటి పూర్తి నీటి నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రధాన కాలువలతో పాటు పోలవరం-నల్లమల సాగర్ అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా రాయలసీమ భూములను శాశ్వతంగా సస్యశ్యామలం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు సీమ ప్రాజెక్టులను గాలికొదిలేసి, ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్న గొడ్డలి పార్టీ వైఖరిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. తుంగభద్ర డ్యామ్ రక్షణతో ప్రారంభమైన కూటమి ప్రభుత్వ జల సంకల్పం, రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని రత్నాలసీమగా మార్చే వరకు నిరంతరాయంగా కొనసాగుతుంది.

### తుంగభద్ర HLC & LLC వివరాలు

| అంశం | HLC వివరాలు | LLC వివరాలు |
|---|---|---|
| పూర్తిపేరు | తుంగభద్రరైట్బ్యాంక్హైలెవల్కాలువ (TBP RBHLC) | తుంగభద్రలెఫ్ట్బ్యాంక్లోలెవల్కాలువ (TBP LBLLC) |
| ప్రారంభస్థానం | తుంగభద్రడ్యాముకుడివైపు | తుంగభద్రడ్యామ్ఎడమవైపు |
| మొత్తంకాలువపొడవు | సుమారు 196.43 కి.మీ | సుమారు 121 కి.మీ |
| ఆంధ్రప్రదేశ్‌లోపొడవు / ప్రవాహం | సుమారు 91 కి.మీ | ప్రధానంగాకర్నూలుజిల్లాలో |
| డిజైన్డిశ్చార్జ్సామర్థ్యం | 4,000 క్యూసెక్కులు | సుమారు 3,500 క్యూసెక్కులు |
| నీటికేటాయింపు | 32.5 టీఎంసీలు | 29.5 టీఎంసీలు |
| లబ్ధిపొందుతున్నప్రాంతాలు | అనంతపురం, కడపజిల్లాలు | కర్నూలుజిల్లా, |
| ఆయకట్టువిస్తీర్ణం | సుమారు 1.90 లక్షలఎకరాలు | సుమారు 1.51 లక్షలఎకరాలు |
| ప్రధానపంటలు | వేరుశెనగ, వరి, పత్తి, జొన్న, సన్ ఫ్లవర్ | వరి, పత్తి, మిర్చి, శనగ, జొన్న |

### రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 2026-27 కేటాయింపులు

| ప్రాజెక్టుపేరు | కేటాయింపు (రూ. కోట్లలో) |
|---|---|
| హంద్రీ-నీవా | 2,621.74 |
| తెలుగుగంగ | 936.87 |
| గాలేరు-నగరి | 665.37 |
| వెలిగొండ | 492.9 |
| కడపఇరిగేషన్ప్రాజెక్టులు | 926.2 |
| కర్నూలుఇరిగేషన్ప్రాజెక్టులు | 479.57 |
| అనంతపురంఇరిగేషన్ప్రాజెక్టులు | 3,160.41 |
| కేసీకెనాల్ | 184.38 |
| పులివెందులకెనాల్ | 130.69 |
| తుంగభద్రహెచ్ఎల్సీ స్టేజ్-1 | 50 |
| తుంగభద్రహెచ్ఎల్సీ స్టేజ్-2 | 53.45 |
| తుంగభద్రఎల్ఎల్సీ | 250 |
| గురురాఘవేంద్ర | 26 |
| శ్రీశైలంకుడిగట్టుకాలువ | 26 |
| గాజులదిన్నె | 11.62 |
| మొత్తంకేటాయింపు | 10,014.21 |



## ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి ఫుట్ ఓవర్ బ్రిడ్జి

**● పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



కొమ్మాది (చైతన్యరథం): చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకువస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. బ్రిడ్జి పనుల పురోగతిని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అధికారులు పనుల ప్రగతిని వివరించారు. రూ. 3.29 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి వల్ల చంద్రంపాలెం హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థులతో పాటు జాతీయ రహదారి మధ్య రాకపోకలు సాగించే వేలాది మందికి ప్రజలకు సౌకర్యం చేకూరుతుందని గంటా పేర్కొన్నారు. కార్యక్రమంలో మధురవాడ జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు, నాగోతి సూర్యప్రకాష్, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి గోపీ, బోయి రమాదేవి, పోతిన ప్రసాద్, తమ్మిన సూరిబాబు, ఎస్.ఎం.సి. చైర్మన్ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**●విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని అభినందించిన... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోటబొమ్మాళి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరి తమ సత్తాని చాటారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో కళాశాల విద్యార్థులు మంత్రి వర్యులను కలిసారు, ఈ సందర్భంగా విద్యార్థులను మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందించేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనే ఉత్తమ ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల వెనుక వారి కృషితో పాటు అధ్యాపకుల అంకితభావం, మార్గదర్శకత్వం ఎంతో కీలకమని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని, విద్యార్థులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కోటబొమ్మాళిలోనే డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికే తరగతులు కూడా ప్రారంభమయ్యాయని మంత్రి తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. భవిష్యత్తులో ఏ కోర్సులు అభ్యసించాలని భావిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుంటూ వారికి విలువైన సూచనలు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధిలో మైలురాయి

**●ఎం.ఐ.జీ హౌసింగ్ ప్రాజెక్టు, రియాలిటీ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ**

**●హాజరైన ఎమ్మెల్యే గంటా , వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్**



విశాఖపట్నం (చైతన్యరథం): వి.ఎం.ఆర్.డి.ఎ అధ్వర్యంలో పీపీపీ విధానంలో నూతనంగా చేపడుతున్న రెండు ప్రధాన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఎండాడ లా కళాశాల రోడ్‌లో వి.ఎం.ఆర్.డి.ఎ అధ్వర్యంలో వికసిత్ భరత్, స్వర్ణ ఆంధ్రా లక్ష్యాన్ని చేరుకునేలా విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిలో భాగంగా పీపీపీ విధానంలో చేపడుతున్న వైజాగ్ వర్చువల్ రియాలిటీ సెంటర్, 3స్టార్ హోటల్ ప్రాజెక్ట్‌కి, మిథిలాపురిలో చేపడుతున్న ఎంఐజీ హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి భూమి పూజ అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించి, శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విశాఖ అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో అందుబాటులోకి రానుందని, విశాఖ, భోగాపురం విమానాశ్రయానికి మధ్య ఉన్న మధురవాడ పరిసరాలు హైదరాబాద్ గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ తరహాలో అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్నారు. ఐటీ పరిశ్రమకు కేరాఫ్‌గా మారుతున్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం వి.ఎం.ఆర్.డి.ఎ అధ్వర్యంలో చేపడుతున్న ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.

**వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ...** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని, ఎఐ హబ్‌గా మారనున్న నేపథ్యంలో వి.ఎం.ఆర్.డి.ఎ అధ్వర్యంలో పీపీపీ విధానంలో వర్చువల్ రియాలిటీ సెంటర్ నిర్మాణం జరపటం ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు రావటంతో పర్యాటకానికి మరింత దోహదపడుతుందని అని పేర్కొన్నారు. విశాఖలో సొంత ఇల్లు ఉండాలని ప్రతీ ఒకరి కల అని, వారి కోరిక మేరకు ఎం.ఐ.జీ హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నామని, ఇందుకోసం నగర వాసుల అభిప్రాయ సేకరణ చేపట్టామని పేర్కొన్నారు. నగరవాసులకు నాణ్యతతో కూడిన నివాసాలను అందించనున్నామన్నారు.

## సర్ కార్యక్రమం విజయవంతం చేయాలి : చోడే వెంకట పట్టాభిరామ్



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతినెల నాలుగవ బుధవారం పార్లమెంట్ కమిటీ సమావేశం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖతూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సీతమ్మరాజు సుధాకర్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర ఓటర్ సర్వే ప్రతి నియోజకవర్గంలో ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు అందరూ పాల్గొనాలని తీర్మానించారు. జిల్లా అధ్యక్షుడు పట్టాభిరామ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సర్ కార్యక్రమంలో పాల్గొనాలని ఏ ఒక్క ఓటు అనవసరంగా పోకూడదని కోరారు. ఎన్డీయే కూటమి రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ... 2002 ఓటర్ జాబితా ప్రకారం నేడు సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇంటింటికి బిఎల్‌ఓతో పాటు పార్టీ నుంచి బిఎల్‌ఎ కూడా వస్తున్నారని వాళ్ళకి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, విశాఖ దక్షిణ అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతమరాజు సుధాకర్, బైరెడ్డి పోతన రెడ్డి, ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, పొలిమేర సీతారాం, బమ్మిడి ఉమా, బొట్ట వెంకటరమణ, కోట నరేష్, అబ్దుల్ అనీఫ్, అత్తే హేమలత, గరికిన ఎల్లయ్య, అధికార ప్రతినిధులు విల్లూరు భాస్కరరావు, చెట్టుపల్లి గోపి,బుస రాంబాబు, పిడుగు మంగలక్ష్మి, తోట శ్రీదేవి, గుని శెట్టి నాగేశ్వరరావు, కార్యనిర్వహ కార్యదర్శి నక్క చిన్న రాము, గనగల్ల సత్య,దాసరి శివ శంకర్,కని శెట్టి సత్యమ్మ, చుక్క జోగారావు, ఉసిరికాయల డిల్లీశ్వరి,తాడి వేణు కుమారి, బోర అప్పల సూరిబాబు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి "గ్రామ ప్రదక్షిణ" కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఇలవేల్పు, విజయనగరం ప్రజల ఆరాధ్యదైవం పైడితల్లి అమ్మవారి పునఃనూతన శిఖర ప్రతిష్ఠా మహోత్సవం మరియు మహా కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా రెండవ రోజు "గ్రామ ప్రదక్షిణ" కార్యక్రమంలో భాగంగా శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెల నుండి ప్రారంభమై కోట, సింహాచలం మేడ జంక్షన్, బాలాజీ జంక్షన్, గంటస్తంభం జంక్షన్ మీదుగా అమ్మవారి కోవెల వరకు ప్రదక్షిణ సాగింది. ఈ ప్రదక్షిణలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటములు, మేళ తాలములతో వైభవంగా నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిన పలువురు వైసీపీ నేతలు**

జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గంలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వ ప్రజాకర్షక విధానాలకు ఆకర్షితులై వైసీపీకి చెందిన ముఖ్య నేతలతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు టీడీపీలో చేరారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సమక్షంలో ఈ భారీ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ నుంచి గజపతినగరం వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, మాజీ సర్పంచ్ నరవ ఆదిలక్ష్మితో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు వాలంటీర్లు, ముఖ్య నాయకులు తమ అనుచరులతో కలిసి తరలివచ్చారు. మొత్తం 300 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన నేతలకు, కార్యకర్తలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కూటమి పాలనను చూసి ప్రతిపక్ష పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరికలు సాగుతున్నాయి. పార్టీ నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం. గజపతినగరం నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ స్థానిక ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో పెద్దపులి కలకలం... ప్రజలకు హై అలర్ట్

ఏలూరు (చైతన్యరథం): జిల్లాలోని బుట్టాయిగూడెం మండలం పరిధిలోని దండిపూడి అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తుండటం స్థానికంగా తీవ్ర భయాందోళనలని రేకెత్తిస్తోంది. గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్న ఈ పులి, తాజాగా తన మకాంను దండిపూడి అడవులకు మార్చినట్లు అధికారులు గుర్తించారు. బుట్టాయిగూడెం మండలం దండిపూడి అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న పెద్దపులి తాజాగా జనావాసాల వైపు వస్తూ పశు వులపై దాడి చేస్తోంది. మండల పరిధిలోని నిమ్మలగూడెం గ్రామ శివారు పాలకుంట వద్ద ఉన్న చెరువు సమీపంలో రెండు ఆవులపై పెద్దపులి దాడి చేసి దారుణంగా చంపేసింది. పులి ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందోనని నిమ్మలగూడెం, దండిపూడి, పరిసర ప్రాంతాల ప్రజలు భయపడిపోతున్నారు.

# పోలవరం మట్టి లూటీ పాపం వైసీపీదే !

●ఫేక్ ఫోటోలతో కూటమిపై నెట్టే కుట్రను ప్రజలు నమ్మరు

●ఫోటోలు మీవి... దోపిడీ మీది... నిందలు మాత్రం మావా?

●2 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి మాయంపై జగన్ సమాధానం చెప్పాలి

●మీడియా సమావేశంలో మండిపడ్డ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): పోలవరం కుడి కాలువ మట్టి దోపిడీ వ్యవహారంపై వైసీపీ నేతలు, సాక్షి మీడియా చేస్తున్న ప్రచారాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్రస్థాయిలో ఖండించారు. వైసీపీ హయాంలో జరిగిన వేల కోట్ల రూపాయల మట్టి దోపిడీని కూటమి ప్రభుత్వంపై నెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రజల ముందు బట్టబయలయ్యాయని మండిపడ్డారు. “పోలవరం మట్టి లూటీ వైసీపీ హయాంలోనే జరిగిందనీ, కూటమిపై నెట్టే డ్రామా ఇక సాగదన్నారు. ఫోటోలు మీవి, దోపిడీ మీది,కేసులు మీ ప్రభుత్వ కాలంలో నమోదయ్యాయి, నిందలు మాత్రం మావా? ఇంతకంటే పెద్ద రాజకీయ మోసం ఇంకేముంటుంది?” అంటూ చిన్ని ధ్వజమెత్తారు. సాక్షి పత్రికలో ప్రచురితమైన ఫోటోలు తాజాగా తీసినవి కాదని, అవి 2023 ఫిబ్రవరి 9న వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసిన ఫోటోలేనని స్పష్టం చేశారు. అప్పట్లో జరిగిన అక్రమ మట్టి తరలింపుల ఆధారాలనే ఇప్పుడు కొత్తవిగా చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. “సాక్షి ఫేక్ కథనాలతో నిజాలు మారవనీ ఆధారాలు వైసీపీని వెంటాడతున్నాయని,గూగుల్ రికార్డులు చెబుతున్న నిజాలను సాక్షి దాచలేదని చెప్పారు.ఫేక్ ఫోటోలతో రాజకీయాలు కాదనీ, నిజాలతో సమాధానం చెప్పండి” అంటూ చిన్ని సవాల్ విసిరారు.

**వైసీపీ హయాంలో 2 కోట్ల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టి మాయం**

పోలవరం పేరుతో రాష్ట్ర సంపదను దోచుకున్నవారే ఇప్పుడు నీతులు చెబుతున్నారని మండిపడ్డ చిన్ని, “2 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారనీ కానీ వైసీపీ పాలనలో ఏకంగా 2 కోట్ల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టి మాయం అయిందనీ ఇది సాధారణ అవినీతి కాదని, రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద సహజ వనరుల దోపిడీ” అని ఆరోపించారు. 2022లో ఎన్జీటీ, 2023లో హైకోర్టులో నమోదైన కేసులను గుర్తు చేస్తూ, “దోపిడీ మీ పాలనలో జరిగింది,డ్రామా ఇప్పుడు ఎందుకు? పోలవరం మట్టి లూటీకి బాధ్యులు ఎవరో ప్రజలకు తెలుసు అనీ కోర్టు రికార్డులు చెరగవు, గూగుల్ ఆధారాలు మాయమవ్వవు” అని హెచ్చరించారు. ఈ మట్టి దోపిడీలో వైసీపీ కీలక నేతల పాత్రపై కూడా చిన్ని తీవ్ర ఆరోపణలు చేశారు. అక్రమ తవ్వకాల ద్వారా మాజీ ఎంపీకి రూ.180 కోట్లు, వైసీపీ జిల్లా అధ్యక్షుడికి రూ.250 కోట్లు చేరినట్లు సమాచారం ఉందని పేర్కొంటూ, నిజంగా చిత్తశుద్ధి ఉంటే సీబీఐ, ఈడీ విచారణ కోరాలని సవాల్ విసిరారు. “గూగుల్ టేకౌట్ రికార్డులు, జీపీఎస్ లొకేషన్లు, కోర్టు పత్రాలు అన్నీ బయటకు వస్తే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. డిజిటల్ ఆధారాల నుంచి ఎవరూ తప్పించుకోలేరనీ,మట్టి లూటీపై వైసీపీకి భయం అనీ అందుకే కూటమిపై బురదజల్లుడు” అని విమర్శించారు. ఇదే సందర్భంగా దేవినేని అవినాష్, కేశినేని నానీ, జగన్ మోహన్ రెడ్డిపై చిన్ని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# తాడేపల్లిలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతున్న ఆరుగురికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో బుధవారం స్థానిక టీడీపీ నాయకులతో కలసి టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు బాధితలకు అందజేశారు. తాడేపల్లి 18వ వార్డ్‌కి చెందిన మేకల శ్రీనుకి రూ.43,000, 22వ వార్డుకు చెందిన వేదుల్లా పద్మజ రూ. 39,378, 23వ వార్డ్‌కి చెందిన తోలుసూరి శ్రావణికి రూ.1,21,696, కామిరరెడ్డి వెంకటరెడ్డి రూ.1,79,585, చాగంటి అచ్యుత్‌కి 67,040, రాజులపాటి వసంత కుమారికి రూ.1,36,388 విలువైన ఎల్‌వోసీ చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్‌కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, తాడిబోయిన భాస్కర్,జి.నాగేశ్వరరావు, ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, సంజీవరెడ్డి, శ్రీను, టి.గోపి కె.సాయి చందు, టి.దుర్గారావు, షేక్ అమీర్, హరికృష్ణ, యూ.ధనుజ్, టి శ్రీను, అంజిరెడ్డి, అన్వయ, అశోక్, అన్నెం కుసుమ, రాజు, అంకలరావు, శ్రీను, కె శైలజ, రాజేష్, చిన్న బచయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం, రెండేళ్ల కూటమి పాలన విజయాలు, నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ ఇంటింటి ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. బుధవారం నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ఆనందబాబు పాల్గొన్నారు. ఈ మేరకు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశం మరియు క్లస్టర్-యూనిట్--బూత్ ఇన్‌ఛార్జ్‌ల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలను ప్రతి ఇంటికి చేరవేసే లక్ష్యంతో 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, చేర్పుల ప్రక్రియను పార్టీ నాయకులు అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా బూత్ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని దిశానిర్దేశం చేశారు. సర్ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# అనునిత్యం పేదవాడి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే గోరంట్ల

● పేదల ఆరోగ్య విషయంలో అన్ని విధాలుగా ఆదుకుంటున్నాం...

●38 మంది లబ్ధిదారులకు 27.70 లక్షల రూపాయలు సీఎం సహాయనిధి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అనునిత్యం పేదవాడి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం గోరంట్ల వారి కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం నందు రూరల్ మండలం, కడియం మండలం, వార్డులలో ఉన్న 38 మంది లబ్ధిదారులకు 27.30 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గోరంట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా అనేక సేవలు అందిస్తున్నామని, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ అందని వారికి అత్యవసర వైద్యానికి ఎల్.ఓ.సి అందిస్తున్నామని, వైద్యం పూర్తి చేసుకున్న వారికి కూడా (సీఎం.ఆర్.ఎఫ్) ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భారీగా నిధులు కేటాయించి పేదలకు అప్పుల భారం తగ్గిస్తూ వారి ఆరోగ్య విషయంలో అన్ని విధాల ఆదుకుంటున్నామని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఈనాటి వరకు 528 మంది లబ్ధిదారులకు 5.22 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించామని ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం టీడీపీ అధ్యక్షులు మత్సేటి శివసత్య ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, గంగిన హనుమంతరావు, కురుకూరి కిషోర్, కామిని ప్రసాద్, దుద్దుపూడి రామకృష్ణ, గారపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుంటూరు తూర్పులో మెగా జాబ్ మేళా

●యువతకు సద్వినియోగం చేసుకోవాలి

●పది నుంచి బీటెక్ వరకు అర్హులు

●వివరాలు వెల్లడించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నేడు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని, దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యువత భవిత కోసం అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మూడు విడతలుగా మెగా జాబ్ మేళా నిర్వహించామని, వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు. స్థానిక బీఆర్ స్టేడియం వద్ద కోడిగుడ్డు సత్రంలోని వెల్ఫేర్ హాస్టల్‌లో నిర్వహించే మెగా జాబ్ మేళాలో 15 ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు చేయనున్నాయని తెలిపారు. పదో తరగతి నుంచి బీటెక్ వరకు విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు. వేతనం రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుందన్నారు.

# కీసరలో లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు



నందిగామ (చైతన్యరథం): కంచికచర్ల మండలం కీసర గ్రామంలో బుధవారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద 116 మంది అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వంట చెరకు పొగ వల్ల మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

## అనారోగ్య బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుల కార్యాలయంలో 60, 61, 62 డివిజన్లకు చెందిన పలువురు లబ్ధిదారులకు రూ.8 లక్షల 34 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం భారీ మొత్తంలో ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒకపెద్ద భరోసాగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గుండె, కిడ్నీ, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న కుటుంబాలకు చికిత్స ఖర్చులు భరించడం కష్టసాధ్యమవుతుందని, అలాంటి సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం వారికి కొత్త జీవితం ప్రసాదిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన వారికి త్వరితగతిన సహాయం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు సెంట్రల్ నియోజకవర్గంలోని వేలాది కుటుంబాలకు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, కంచి ధన శేఖర్, బేవర సూరి, కంచేటి నాగరాజు, బేవర నారాయణ, దాసరి కనకరావు, పైడి శ్రీను, ఆకుల సూర్య ప్రకాష్, బాషా, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకూ వెళ్లండి.. టీడీపీని బుల్లెట్‌లా దూసుకెళ్లనివ్వండి

●నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీని పటిష్టం చేయాలి

●నరసరావుపేటలో జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ నేతలు పిలుపు



నరసరావుపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం బుధవారం నరసరావుపేటలోని నవయుగ ఫంక్షన్ హాల్‌లో హోరెత్తింది. పార్టీని క్షేత్రస్థాయిలో ఉక్కులా పటిష్టం జరిగింది, కూటమి ప్రభుత్వ పరిపాలన రెండేళ్ళ దిగ్విజయంగా పూర్తి చేసుకున్న దృష్ట్యా రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి పేరిట ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల గుండెల్లోకి చొచ్చుకుపోయేలా తీసుకెళ్లడం, రాబోయే రాజకీయ సమరానికి శ్రేణులను సన్నద్ధం చేయడంపై సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... "కార్యకర్తలే టీడీపీకి గుండెకాయ. ఇకపై ప్రతి గడప తొక్కండి. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ చేరవేయండి. మీ తెగువతోనే పార్టీని బుల్లెట్‌లా దూసుకెళ్లనివ్వండి" అని నినదించారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ.."సిద్ధాంతానికి కట్టుబడి, నాయకత్వంపై విశ్వాసంతో పనిచేయండి. ప్రజా సమస్యలపై పోరాడి పార్టీ పతాకాన్ని రెపరెపలాడించండి" అని దిశానిర్దేశం చేశారు. రెపరెపలాడించండి" అని దిశానిర్దేశం చేశారు. పల్నాడు జిల్లాటీడీపీ అధ్యక్షులు షేక్ జానీ సైదా మాట్లాడుతూ... "శ్రేణుల ఐక్యతే మన ఆయుధం. పల్నాడు గడ్డపై పసుపు జెండా ఎగరేసి తీరుతాం" అని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... "గ్రామం నుంచి జిల్లా దాకా పిడికిలి బిగించి పనిచేయాలి. ప్రజల నమ్మకమే మన బలం. దాన్ని వమ్ము చేయొద్దు" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో చీఫ్ విప్ జీవీ



నరసరావుపేట (చైతన్యరథం): పట్టణంలోని నవయుగ కన్వెన్షన్ హాల్ నందు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జీవీ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు, జిల్లా అధ్యక్షుడు షేక్ జానీ సైదా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌వి విద్వేష రాజకీయాలు... చంద్రబాబువి అభివృద్ధి రాజకీయాలు

●జగన్ నిరుద్యోగులతో పాటు.. ఉద్యోగులను వంచించాడు

●వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని మోసగించి, కాలం వెళ్లబుచ్చాడు

●ప్రజా సంక్షేమంతో పాటు... ప్రభుత్వ సేవకులకు ఉద్యోగ ప్రయోజనాలు, భద్రత విషయంలో ముఖ్యమంత్రి ఉదారతతో పెద్దమనసు చాటుకున్నారు: ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "నిరుద్యోగులతో పాటు.. ఉద్యోగులను జగన్ నమ్మించి వంచించాడు. సీపీఎస్ రద్దుపై ఐదేళ్లు కట్టుకథలు చెప్పి, ఉద్యోగుల నోట్లో మట్టికొట్టాడు. ప్రశ్నించారన్నా అక్కసుతో ఉపాధ్యాయులపై కక్ష సాధింపులకు పాల్పడ్డాడు. వారంలో రద్దు చేస్తామని, కమిటీల ఏర్పాటని కట్టుకథలు చెప్పి కాలం వెళ్ల బుచ్చాడు. ప్రజా సంక్షేమంతో పాటు.. ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడింది. ఓపీఎస్ విధానం అమలుతో వేలమంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపింది. ఆర్థిక సమస్యలున్నా, రాష్ట్రం పరిస్థితి బాగోలేకపోయినా, ఉద్యోగుల ప్రయోజనాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా వ్యవహరించి పెద్ద మనసు చాటుకోవడం నిజంగా అభినందనీయం. ముఖ్యమంత్రి తమకు ఎంత మేలుచేశారో, ఉద్యోగుల అంతకు రెట్టింపు మేలు ప్రజలకు చేయాలని, వారి సమస్యల పరిష్కారంలో నిబద్ధత, చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నాం. ఐదేళ్ల అరాచక పాలనలో ప్రజలతో పాటు, ఉద్యోగులను వంచించిన పచ్చి మోసగాడిగా జగన్ నిలిచాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని చివరకు ప్రభుత్వ ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టాడు. అధికారంలో అన్ని వర్గాల బతుకుల్ని రోడ్డుకు ఈడ్చిన, ఇప్పుడు హాయిగా ప్యాలెస్ లలో విశ్రాంతి తీసుకుంటూ, ప్రశాంతమైన రాష్ట్రంలో చిచ్చుపెట్టేందుకు ప్రణాళికలు వేస్తున్నాడు. కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి జోరు, ప్రజా సంక్షేమ తీరు సహించలేకే రాష్ట్రంలో కుట్రలకు జగన్ తహతహలాడుతున్నాడు. జగన్ పాల పొంగు వంటి తాత్కాలిక ప్రయోజనాలిచ్చే విద్వేష రాజకీయాల్ని నమ్ముకుంటే, చంద్రబాబు పదికాలాలు ప్రజల మనసుల్లో నిలిచే అభివృద్ధి, సంక్షేమ రాజకీయాలు అమలు చేస్తున్నారు.

**తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే జగన్ కుల రాజకీయాలు చేస్తున్నాడు**

గతంలో ఎన్నికల్లో లబ్ధికోసం తన పార్టీ శ్రేణులతో అత్యంత హేయంగా పవన్ కల్యాణ్ పై పని గట్టుకొని మరీ తాను చేయించిన వ్యక్తిగత రాజకీయ విమర్శలే తన పతనానికి పునాదులేశాయని ఇప్పటికీ వైసీపీ అధినేత గ్రహించకపోతే ఎలా? అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేని తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే.. జగన్ కుల, మత రాజకీయాలతో ప్రజల మధ్య గోడలు కట్టే ప్రయత్నాలు చేస్తున్నాడు." అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## ప్రజాహితమే ప్రభుత్వ అభిమతం... ప్రజాదర్బారుతో ప్రజల వద్దకు పాలన

● ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన టీడీపీ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు



కొండపల్లి (చైతన్యరథం): ప్రజాహితమే ప్రభుత్వ అభిమతమని, ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే పాలన చేరుతోందని ఆయన అన్నారు. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక – ప్రజాదర్బారు' కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కొత్త పింఛన్ల మంజూరు, ఇళ్ల స్థలాల కేటాయింపు, మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు తదితర అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. ట్రాక్టర్లు అతివేగంగా నడుపుతున్నారని, సచివాలయాల్లో సిబ్బంది కొరత గురించి, కారు కారణంగా సంక్షేమ పథకాలు వర్తించడం లేదని, విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదులు చేశారు. కొండపల్లి శాంతినగర్ వద్ద సుమారు 18 ఎకరాల ఇనాం భూమికి సంబంధించిన సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌ని సోమవారం కలిసి విజ్ఞప్తి చేస్తానన్నారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను తగ్గించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... "ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ లక్ష్యం. 'జనహితమే మనహితం' అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి సుపరిపాలనతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది

● కూటమి ప్రభుత్వం రెండు ఏళ్ల పాలన పూర్తి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళామాధవి



గుంటూరు (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ విజయోత్సవ సభ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ విజయోత్సవ సభ శ్రీనివాసరావుపేటలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ వెంకటేష్, నిమ్మల శేషయ్య, జనసేన నాయకుడు ఆళ్ల హరి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నారాయణ రెడ్డి పాల్గొని కూటమి ప్రభుత్వ రెండు సంవత్సరాల పాలన, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 23వ డివిజన్ టీడీపీ కార్యకర్త షేక్ సాంబయ్య కుటుంబానికి టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే గళ్ళా మాధవి వారి భార్య షేక్ శిరీషకు అందజేశారు. అదేవిధంగా 2 ఏళ్ల ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలుపుతూ, తయారు చేసిన లఘు చిత్రం (ఏవి) ఎన్డీయే కూటమి నేతలను ఆకట్టుకుంది. అనంతరం కూటమి నేతలతో కలిసి విజయోత్సవ కేక్‌ను కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి ప్రధాన కారణం ప్రజల ఆకాంక్షలతో పాటు గత వైసీపీ పాలనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతేనని అన్నారు. రాష్ట్రం తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లో ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ మూడు శక్తులు ఏకమై రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టాయని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగిందని తెలిపారు.

# పార్టీ బోలపేతమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలి

## ● ఒంగోలు పార్లమెంట్ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో నేతల పిలుపు



ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన బుధవారం పార్లమెంట్ టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నగరంలోని రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు టీడీపీ పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ... పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ విస్తరణ, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయాలపై నేటి నుంచి ఆగస్టు 10 వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాలని, 45 రోజులపాటు ఇంటింటికీ వెళ్లాలన్నారు. సైకిళ్ల మీద వెళ్లి ప్రజలను కలవాలనే అధినేత పిలుపును ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టే ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇది పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల్లో ఓటర్ల జాబితాలను ఆధారం చేసుకుని వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సర్ ప్రక్రియపై రాష్ట్ర స్థాయి నేతలు మొదలుకొని గ్రామస్థాయి నేతల వరకు ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్‌లో నిరంతరం అభివృద్ధి, సంక్షేమం : ఎమ్మెల్యే కోటంరెడ్డి

## ● నియోజకవర్గ ప్రజలకు ఎక్కడ ఏ సమస్య ఉన్నా నేరుగా నాకు ఫోన్ చేయండి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజన్‌లో రూ.2కోట్ల 75 లక్షలతో గాంధీ నగర్ మెయిన్ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను జనసేన వీరమహిళలు వాణి, కృష్ణ వేణిలతో కలిసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. గాంధీ నగర్ తరహాలో నెల్లూరు రూరల్‌లో ఇంకా రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులను చేపడుతున్నామని, ఎన్నికలు లేనివేళ రాజకీయాలకు సంబంధం లేకుండా అభివృద్ధిపై దృష్టిపెడుతున్నామని అన్నారు. శాసనసభ్యుడంటే ఎలా ఉండాలంటే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలా ఉండాలనే విధంగా శక్తికి మించి పనిచేస్తానని, ఈ వయసులో కూడా రాష్ట్రం కోసం కష్టపడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడే తనకు స్ఫూర్తి అని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా నేరుగా తనకు ఫోన్ చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ గురుకులాల మంజూరుతో విద్యా విప్లవానికి నాంది

**●సీఎం చంద్రబాబుకి బలహీన వర్గాల ప్రజల తరపున కృతజ్ఞతలు**

**●టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) చైర్మన్ నూకసాని బాలాజీ**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి మరొక కీలక ముందడుగుగా 10 బీసీ గురుకుల పాఠశాలలను మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకి బలహీన వర్గాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) చైర్మన్ డా. నూకసాని బాలాజీ పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యే సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రధాన సాధనమనే దృక్పథంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వేలాది మంది బీసీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా ఉంటుందన్నారు. నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను ఒకేచోట అందించే గురుకుల విద్యా విధానం వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ గురుకుల పాఠశాలలను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. బీసీ విద్యార్థుల ఉన్నత విద్యా లక్ష్యాలకు ఇది బలమైన పునాది అవుతుందని అభిప్రాయపడ్డారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ విద్య ద్వారా సాధికారతను పెంపొందించే దిశగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా బీసీ సంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపట్టి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీ విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులకు దోహదపడటమే కాకుండా సామాజిక న్యాయం, విద్యా సమానత్వం సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

# అజీజ్ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డుకు వైభవం: ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): వెంకటాచలం మండలం కసుమూరులోని శ్రీ మస్తానయ్య దర్గా ఆవరణలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందిన మహిళలకు వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, సీఈఓ యాకూబ్ ఖాజీ, డైరెక్టర్లు షేక్ అక్రం, మొహమ్మద్ ఇస్మాయిల్ బేగ్, జాకీర్ అహ్మద్ తదితరులతో కలిసి కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే కసుమూరు శ్రీ మస్తానయ్య దర్గా సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండటం తమ అదృష్టమని, రాష్ట్ర నలుమూలల నుంచే గాక పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు ఇక్కడకు వస్తుంటారని అన్నారు. ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా సోదరుడు షేక్ అబ్దుల్ అజీజ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత విశేషమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. భక్తులందరికీ ఉచితంగా భోజనం అందించే కార్యక్రమాన్ని అజీజ్ నాయకత్వంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 700 ఎకరాల వక్ఫ్ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నాం

**●అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 15వ బోర్డ్ సమావేశం**

**●అనంతపురంలో 193 ఎకరాలు సోలార్ ప్రాజెక్ట్‌కు కేటాయిస్తున్నాం**

**●వక్ఫ్ ఆస్తులను అమ్మిన ముతవల్లీలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**●లీజు రూల్స్‌ను సవరించి పారదర్శకత తీసుకొస్తాం**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 15వ బోర్డు సమావేశం జరిగింది. ప్రవేశపెట్టిన అజెండాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. పలు ముతవల్లీలను, మేనేజింగ్ కమిటీలను నియమించారు. పలు కీలక నిర్ణయాలు తీసుకొని తీర్మానించారు. సమావేశ అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ, భారతదేశంలో ఎవరు తీసుకోని చర్యలు విద్యపై ఏపీ వక్ఫ్ బోర్డ్ తీసుకుందని తెలిపారు. వారి జీవితాలు ఉన్నతంగా ఉండాలన్న ఆలోచనతో కార్పొరేట్ రెసిడెన్షియల్ విద్యను అందించాలని నిర్ణయించామని తెలిపారు. కేవలం విద్య మాత్రమే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ బోర్డు కు వేల ఎకరాలు ఉన్న ఆదాయం తక్కువ వస్తుందని, అందుకోసం రెంట్ రివ్యూ కమిటీని నియమించామని పేర్కొన్నారు. లీస్ రూల్స్ ను సవరిస్తూ బోర్డు తీర్మానం చేసిందని, సబ్ లీస్ దారులు, వక్ఫ్ బోర్డును సంప్రదించాలని, అగ్రిమెంట్ చేయించుకోవాలని సూచించారు. ఎవరైతే వ్యాపారం చేస్తున్నారు వారికి అగ్రిమెంట్ చేసేందుకు వక్ఫ్ బోర్డు సిద్ధమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల వక్ఫ్ భూమిని ఆక్షన్ వేయబోతున్నామని, 30 సంవత్సరాల కమర్షియల్ లీజుకు, 3 సంవత్సరాల వ్యవసాయ లీజుకు ఇస్తామని తెలిపారు. లీజుల ద్వారా ఆదాయాన్ని పెంచుతామని తెలిపారు. అనంతపురంలో 193 ఎకరాలు సోలార్ ప్రాజెక్టు కోసం ఆప్షన్ వేయబోతున్నామని, ఆ భూమికి గతంలో 1,70,000 మాత్రమే ఆదాయం వచ్చేదని, ఇప్పుడు మేము వేయబోయే ఆక్షన్‌తో ఏడాదికి 62 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని తెలిపారు. అనేకమంది ముతవల్లీలు వక్ఫ్ ఆస్తులు అక్రమంగా అమ్మేశారని, కొన్ని సేల్ అగ్రిమెంట్లు తమ దృష్టికి వచ్చాయని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబోతున్నామని తెలిపారు. ముస్లిం సమాజ బాగు కోసం గొప్ప పని చేయటం కోసం తానం చేసిన ఆస్తులని, వాటిని అనేకమంది అమ్మేశారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోబోతున్నామని, వారిని కాపాడేందుకు రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవద్దని కోరారు. గతంలో వక్ఫ్ బోర్డుపై విశ్వసనీయత ఉండేది కాదని, ఇప్పుడు వక్ఫ్ బోర్డు కు మంచి పేరు వచ్చిందని అన్నారు. ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వం స్పందిస్తుందని, ట్విట్టర్‌లో తమ సమస్యలు చెప్పుకున్న వారికి ఎందుకని నిలుస్తున్నారు అని అన్నారు. నెల్లూరు జిల్లాలో కోవూరులో 56 ఎకరాలు, కందుకూరులో 24 ఎకరాలు, రామయ్యపట్నం లో 34 ఎకరాలు అన్యాక్రాంతం అయిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 700 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అంగుళం భూమిని కూడా పోనివ్వమని, అన్యాక్రాంతం అయిన ప్రతి అంగుళం భూమిని వెనక్కి తీసుకొచ్చేందుకు సుప్రీం కోర్టులో పోరాడుతున్నామని అన్నారు. భవిష్యత్తులో తాలీం ఏ హునర్ ద్వారా బజూంఎ కోచింగ్ కూడా అందించనున్నామని తెలిపారు. నూతనంగా వక్ఫ్ బోర్డులో 32 మందిని ఎంప్లాయిస్‌ను నియమించబోతున్నామని, మంత్రి విదేశీ పర్యటన అనంతరం నియామక ప్రక్రియ ప్రారంభస్తామని తెలిపారు.

# సీఎం పర్యటనకు భద్రత కట్టుదిట్టం

**●ఈ నెల 27న వెలిగొండ ప్రాజెక్టును సందర్శించినన్ను ముఖ్యమంత్రి**

**● ఏర్పాట్లు పరిశీలించిన టీడీపీ నేత గూడూరి ఎరిక్షన్‌బాబు, అధికారులు**



దోర్నాల (చైతన్యరథం): ఈ నెల 27వ తేదిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అధికారులకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు సూచించారు. బుధవారం దోర్నాలలో పర్యటించిన గూడూరి ఎరిక్షన్‌బాబు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించారు. వెలిగొండ ప్రాజెక్ట్ పీడర్ కేనాల్ పనుల పురోగతి పరిశీలన మరియు వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితుల ప్యాకేజీ పంపిణీ నేపథ్యంలో జిల్లా పర్యటలో సీఎం చంద్రబాబు పర్యటన ప్రాధాన్యత సంతరించుకుందని, ఎటువంటి అవాంఛనీమైన ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, మార్కాపురం డీఎస్పీ నాగరాజు, మార్కాపురం జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డీఆర్ఓ శివరాంరెడ్డి, వెలిగొండ ప్రాజెక్ట్ ఎస్ఈ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**●ఓటర్ నమోదులో జాగ్రత్తలు వహించాలి**

**●టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేయాలి**



నంద్యాల (చైతన్యరథం): నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు మరియు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ... ఓటర్ల నమోదు ప్రక్రియ (ఎస్ఐఆర్)పై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడం, ఇప్పటికే ఉన్న ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ) అందించే ఫామ్‌లను నింపేటప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు వహించాలని, తద్వారా దరఖాస్తులు తిరస్కరణకు గురికాకుండా చూడాలని కార్యకర్తలకు స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం జారీ చేసే ప్రతి ఆదేశాన్ని, కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా అమలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి ఐక్యతతో కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి నాయకులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు : ఎమ్మెల్యే అమిలినేని

**● ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరణ**



కళ్యాణదుర్గం (చైతన్యరథం) : కళ్యాణదుర్గం నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయని వాటిని అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. నేడు ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రజాదర్బార్ పిర్యాదుల స్వీకార కార్యక్రమం నిర్వహించి పిర్యాదులు స్వీకరించారు.. సమస్యలతో వచ్చే ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం చేసేందుకు సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి వారి సమస్య పరిష్కారం చేసేలా ఎమ్మెల్యే అమిలినేని చర్యలు చేపడుతున్నారు. కేవలం అధికారులకు చెప్పి వదిలేయకుండా తిరిగి అధికారుల నుంచి సమస్య పరిష్కారం అయిందా లేదా అని తిరిగి తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు..చాలా వరకు వైసీపీ ప్రభుత్వంలో అడ్డదిడ్డంగా చేసిన కబ్జాలు, రస్తా సమస్యలు, భూమి సర్వే సమస్యలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్‌ల కోసమే అధికారుల చుట్టు తిరుగుతున్నారని నిత్యం సమస్యలతో వచ్చే వారి నుంచి వినతులు స్వీకరిస్తూ సంబంధిత అధికారులకు వాటిని పంపి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్నారు.

## అభివృద్ధిని కాంక్షించే టీడీపీలో చేరిక



మడకశిర (చైతన్యరథం): అభివృద్ధిని కాంక్షించే వారు కూటమి ప్రభుత్వంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వ్యాఖ్యానించారు. బుధవారం అమరాపురం మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వారికి తిప్పేస్వామి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండేళ్ల కూటమి పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, రాష్ట్రం వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం పూర్తిగా ధ్వంసమైందని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ ఐదేళ్ల పరిపాలన సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై ఆలదపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రాజు, సురేష్, నాగరాజు, రంగయ్య, గోపాలప్ప, వీరుతో పాటు ఐదు కుటుంబాలు టీడీపీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండు పంచాయితీ కన్వీనర్ ఎన్జారప్ప, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, గిరి రాజు, సిద్ధప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల భద్రత కోసం తిరుమలలో భారీ మాక్‌డ్రిల్.. అక్టోపస్ దళాల విన్యాసాలు



దేశంలోని అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తిరుమలలో భక్తుల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా అక్టోపస్ దళాలు ప్రత్యేక మాక్‌డ్రిల్ నిర్వహించాయి. బుధవారం అర్ధరాత్రి తిరుమలలోని వెంకటాద్రి నిలయం (పీఏసీ-5) వద్ద నిర్వహించిన ఈ విన్యాసాలు కొంతసేపు ఉత్కంఠభరిత వాతావరణాన్ని సృష్టించాయి. భారీ సంఖ్యలో భద్రతా సిబ్బంది ఆయుధాలతో భవనంలోకి ప్రవేశించడం, ఉగ్రవాదులు భవనాన్ని స్వాధీనం చేసుకున్నట్లుగా పరిస్థితులను సృష్టించడం వల్ల అక్కడ ఉన్న భక్తుల్లో ఆసక్తితో పాటు స్వల్ప ఆందోళన కూడా నెలకొంది. మాక్‌డ్రిల్‌లో భాగంగా సుమారు 50 మంది భద్రతా సిబ్బంది అత్యాధునిక ఆయుధాలతో భవనంలోకి ప్రవేశించారు. ఉగ్రవాదులు కొందరు భక్తులను బంధీలుగా మార్చుకుని భవనాన్ని ఆక్రమించినట్లుగా ఊహాజనిత పరిస్థితిని రూపొందించారు. అనంతరం బంధీలను సురక్షితంగా రక్షించడం, ఉగ్రవాదులను అదుపులోకి తీసుకోవడం, భవనాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక విన్యాసాలు చేపట్టారు. ప్రతి దశలో భద్రతా సిబ్బంది ప్రతిస్పందన వేగం, సమన్వయం, వ్యూహాత్మక చర్యలను పరీక్షించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వివిధ శాఖలు ఎలా స్పందించాలనే అంశాన్ని కూడా ఈ మాక్‌డ్రిల్‌లో ప్రదర్శించారు. ఘటనాస్థలికి అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, వైద్య బృందాలను తరలించి గాయపడిన వారిని రక్షించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియను కూడా విజయవంతంగా ప్రదర్శించారు. భద్రతా దళాలు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందాల మధ్య సమన్వయం ఎంత ముఖ్యమో ఈ విన్యాసాల ద్వారా స్పష్టం చేశారు.

## హజ్-2027 దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం... యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలి

**●ఏపీ హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా పిలుపు**



అమరావతి (చైతన్యరథం): భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హజ్ కమిటీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన హజ్--2027 (1448 హిజ్రీ) నోటిఫికేషన్‌ను రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ సహకారంతో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. హజ్ యాత్రికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర హజ్ కమిటీ కట్టుబడి ఉందన్నారు. హజ్--2027 దరఖాస్తులను 22 జూన్ 2026 నుండి 20 జూలై 2026 రాత్రి 11:59 గంటల వరకు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు హజ్ సువిధ యాప్ లేదా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుతో పాటు 31-12-2027 వరకు చెల్లుబాటు అయ్యే భారతీయ పాస్‌పోర్ట్, తెలుపు నేపథ్యంతో పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్ లేదా రద్దు చేసిన చెక్కు, చిరునామా ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. జూలై చివరి వారంలో నిర్వహించే ఖుర్రా (డిజిటల్ లాటరీ) అనంతరం ఎంపికైన యాత్రికులు రూ. 1,52,300 అడ్వాన్స్ మొత్తాన్ని 10 ఆగస్టు 2026లోపు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. హజ్ సీట్ల రద్దు వల్ల పరిపాలనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, యాత్రకు పూర్తి సిద్ధత మరియు దృఢ సంకల్పం ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాలని హసన్ బాషా సూచించారు.

## సర్ కార్యక్రమం విజయవంతం చేయాలి : బొడ్డు వెంకట రమణ చౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతినెల నాలుగవ బుధవారం పార్లమెంట్ కమిటీ సమావేశం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం రాజమండ్రిలో రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర ఓటర్ సర్వే కార్యక్రమంపై చర్చించారు. ప్రతి నియోజకవర్గంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఏ ఒక్క ఓటు కూడా అనవసరంగా పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, ఎన్డీఏ కూటమి రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బార్క్‌లో శాస్త్రవేత్తగా ఎంపికైన ఎత్తురాళ్లపాడు యువకుడు సనపల సాయివరుణ్

**●అభినందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



నిమ్మాడ (చైతన్యరథం): కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లపాడు గ్రామానికి చెందిన సనపల సాయివరుణ్ దేశంలోని ప్రతిష్ఠాత్మక శాస్త్ర పరిశోధనా సంస్థ భాభా అణు పరిశోధనా కేంద్రం (బార్క్) లో శాస్త్రవేత్తగా ఎంపిక కావడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంతో మర్యాద పూర్వకంగా సనపల సాయివరుణ్ కలిపారు, మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు తన ప్రతిభ, కృషి, పట్టుదలతో దేశ అత్యున్నత శాస్త్ర పరిశోధనా సంస్థలో అవకాశం దక్కించుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. సాయివరుణ్ సాధించిన ఈ విజయం ఎత్తురాళ్లపాడు గ్రామానికే కాకుండా కోటబొమ్మాళి మండలానికి, శ్రీకాకుళం జిల్లాకు సైతం గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఈ విజయానికి పునాది వేసిన తల్లిదండ్రులు సనపల గురయ్య మాస్టారు మరియు సనపల సునీతని ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలను అందించి కుమారుడిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన వారి కృషి ప్రశంసనీయమని మంత్రి అన్నారు. సాయివరుణ్ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే దేశంలోని అత్యున్నత సంస్థల్లో అవకాశాలు సాధించగలరని ఈ విజయం మరోసారి నిరూపించిందని తెలిపారు. భవిష్యత్తులో సాయివరుణ్ మరిన్ని విజయాలు సాధించి దేశ శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తల్లి దండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్ర
చైతన్యరథం



## 'మోహినీభస్మాసుర' నృత్య రూపకానికి ప్రవాసాంధ్రుల జేజేలు

ప్రదర్శనను రక్తికట్టించిన 37 మంది కళాకారులు

గురువు కేవీ సత్యనారాయణకు ఘన సన్మానం

# సిన్సినాటిలో 'కూచిపూడి' వైభవం



**సిన్సినాటి:** అమెరికాలోని సిన్సినాటి నగరంలో సాంస్కృతిక సంబరాలు అంబరాన్నంటాయి. డాక్టర్ రామినేని ఫౌండేషన్, సిన్సినాటి తరంగిణి తెలుగు అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన వేదికపై "మోహినీ భస్మాసుర" కూచిపూడి నృత్య నాటకం అత్యంత వైభవంగా ప్రదర్శితమైంది. ప్రముఖ కూచిపూడి గురువు, కళారత్న కేవీ సత్యనారాయణ రచన, నృత్య దర్శకత్వంలో ఈ పౌరాణిక నృత్య రూపకం రూపుదిద్దుకుంది. అమెరికాలోని ఎమరీ థియేటర్‌లో జరిగిన ప్రదర్శనకు ప్రవాస తెలుగు సమాజం నుంచి భారీ స్పందన లభించింది. మోహినిగా చదలవాడ శ్రీల హైందవి, భస్మాసురుడిగా చదలవాడ శ్రీధ వరాళి తమ అద్భుతమైన నటన, హావభావాలతో ప్రేక్షకులను కట్టిపడేశారు. వారితో పాటు వంశీ డ్యాన్స్ అకాడమీకి చెందిన పలువురు విద్యార్థులు ఇతర కీలక పాత్రల్లో జీవించి నృత్య రూపకాన్ని రక్తికట్టించారు. కార్యక్రమానికి వంశీ చిట్టాజల్లు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ వీక్షకులకు



కథాంశాన్ని చక్కగా వివరించారు.

ఈ ప్రతిష్ఠాత్మక నృత్య నాటకాన్ని వేదికపై విజయవంతంగా ప్రదర్శించడం వెనుక కళాకారుల సుదీర్ఘ శ్రమ దాగి ఉంది. ఇందుకోసం నృత్య దర్శకుడు కేవీ సత్యనారాయణ పది రోజులు సిన్సినాటి నగరంలోనే ఉండి స్థానిక కళాకారులకు నృత్య రీతుల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. చిన్న, పెద్ద వయసు తేడా లేకుండా మొత్తం 37 మంది ప్రవాస కళాకారులు ఈ నాటకంలో భాగస్వాములై ప్రతిభ కనబర్చారు. శాస్త్రీయ నృత్య శైలిని, పౌరాణిక ఘట్టాలను మేళవించి ప్రదర్శించిన తీరు థియేటర్‌కు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.

ప్రదర్శన విజయవంతమైన అనంతరం కూచిపూడి నృత్య రంగానికి దశాబ్దాలుగా చేస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ప్రముఖులతో కూడిన వేదికపై కళారత్న కేవీ సత్యనారాయణ ను ఘనంగా సత్కరించారు. డాక్టర్ రామినేని ఫౌండేషన్ చైర్మన్ రామినేని ధర్మాచార్య, బీజేపీ మీడియా ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల ఇన్చార్జి పాతూరి నాగభూషణం, డాక్టర్ చదలవాడ రాజగోపాల్, చదలవాడ శారద ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు. విదేశీ గడ్డపై తెలుగు సాంస్కృతిక వారసత్వాన్ని, శాస్త్రీయ నృత్యాన్ని భావితరాలకు అందిస్తున్న ఇటువంటి ప్రయత్నాలను వారు అభినందించారు.

# న్యూయార్క్‌లో 28న 'ఫాదర్స్ డే' వేడుకలు

**న్యూయార్క్:** తెలుగు లాంగ్వేజ్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (TLCA) ఆధ్వర్యంలో అమెరికాలోని న్యూయార్క్‌లో ఫాదర్స్ డే ను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ప్రవాస భారతీయ తండ్రుల గౌరవార్థం ఈ నెల 28వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుంచి హంటింగ్టన్ స్టేషన్‌లోని 'ఫ్రాంటియర్ కరాహి హౌస్' (Frontier Karahi House) వేదికగా ఈ ప్రత్యేక వేడుకను ఏర్పాటు చేశారు.

ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖ నటుడు, స్టార్ మిమిక్రీ ఆర్టిస్ట్, హాస్యనటుడు శివారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు. తనదైన శైలి హాస్యం, అద్భుతమైన మిమిక్రీ ప్రదర్శనలతో ఆయన ప్రేక్షకులను అలరించనున్నారు. వీటితో పాటు కుటుంబ సభ్యులందరినీ ఆకట్టుకునేలా వినోదాత్మక ఆటలు, సంగీత విభావరి, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

కార్యక్రమానికి విచ్చేసే అతిథుల కోసం నోరూరించే అథెంటిక్ ఇండియన్ డిన్నర్ (వెజ్, నాన్-వెజ్ వంటకాలు)తో పాటు అపరిమిత ఓపెన్ బార్ (Unlimited Open Bar) సౌకర్యాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

వేడుక వివరాలు:
తేదీ: జూన్ 28 (ఆదివారం)
సమయం: సాయంత్రం ఐదు గంటల నుంచి
వేదిక: Frontier Karahi House, 872 E Jericho Tpke, Huntington Station, NY 11746.

ఈ మరుపురాని వేడుకలో న్యూయార్క్, పరిసర ప్రాంతాల్లోని ప్రవాస తెలుగు కుటుంబాలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయవలసిందిగా నిర్వాహక కమిటీ సభ్యులు కోరుతున్నారు.




## జీటీఈఏ బోర్డు సభ్యుడిగా నరేందర్ రెడ్డి నియామకం



**జార్జియా:** అమెరికాలోని జార్జియా రాష్ట్ర రవాణా వ్యవస్థను ఆధునికీకరించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన 'జార్జియా ట్రాన్స్‌పోర్టేషన్ ఎఫిషియెన్సీ అథారిటీ' (GTEA) బోర్డు సభ్యుడిగా ప్రముఖ భారతీయ అమెరికన్ పారిశ్రామికవేత్త, సామాజికవేత్త నరేందర్ రెడ్డిని జార్జియా గవర్నర్ బ్రియాన్ కెంప్ నియమించారు. నరేందర్ రెడ్డికి రవాణా విధానంలో 22ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో జార్జియా రీజినల్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీ (GRTA) బోర్డులో ఆయన 22 ఏళ్ల పాటు సేవలు అందించారు. గత ముగ్గురు గవర్నర్ల (సోనీ పర్డ్యూ, నాథన్ డీల్, బ్రియాన్ కెంప్) పాలనలో ఆయన ఈ బాధ్యతలు నిర్వర్తించారు. 35 ఏళ్లుగా జార్జియాలో నివాసం ఉంటున్న ఆయన 'స్టెర్లింగ్ రియాల్టీ సర్వీసెస్, ఇంక్.' అనే రియల్ ఎస్టేట్ సంస్థకు ఫౌండర్‌గా, అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. యూనివర్సిటీ ఆఫ్ ఎవాన్స్‌విల్లే నుంచి ఎంబీఏ పూర్తి చేసిన నరేందర్ రెడ్డికి 'క్వాంటం నేషనల్ బ్యాంక్'కు ఫౌండింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం వుంది.

# ఎన్ఆర్ఐల ఓటు హక్కు పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

## సౌదీ తెలుగు అసోసియేషన్ డిమాండ్

**రియాద్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియపై విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ఓటర్లలో అవగాహన లోపం ఉందని సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (SATA) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఎన్ఆర్ఐల ఓటు హక్కు దెబ్బతినకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ఆంధ్రప్రదేశ్‌లో జూలై 14 వరకు, తెలంగాణలో జూలై 24 వరకు ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ కొనసాగనున్న నేపథ్యంలో విదేశాల్లో ఉన్న లక్షలాది మంది తెలుగు ప్రజలు అవసరమైన వివరాలు సమర్పించకపోతే వారి ఓటు హక్కు ప్రభావితమయ్యే అవకాశం ఉందని SATA ప్రతినిధులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా SATA ప్రధాన కార్యదర్శి ముజ్జమిల్ షేక్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు 8 నుంచి 10 లక్షల మంది విదేశాల్లో నివసిస్తున్నారని తెలిపారు. వీరిలో చాలా మందికి SIR ప్రక్రియ గురించి, ఓటరు నమోదు లేదా వివరాల నవీకరణ అవసరమా అనే విషయంపై స్పష్టత లేదన్నారు. అవగాహన లేకపోవడంతో అనేక మంది ఎన్ఆర్ఐలు ఈ ప్రక్రియను పట్టించుకోకపోవచ్చు. దీంతో వారి పేర్లు ఓటరు జాబితాల్లో కొనసాగడంపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న తెలుగు వలసదారుల్లో దాదాపు 70 శాతం మంది బ్లూ కాలర్ ఉద్యోగులేనని, వీరికి సమాచారం అందుబాటులోకి రావడం పరిమితమని చెప్పారు. చాలా మంది రెండు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే సెలవుపై భారత్‌కు వెళ్తారు. కేవలం ఓటరు నమోదు సమస్యల పరిష్కారం కోసం స్వదేశానికి వెళ్లడం వారికి సాధ్యం కాదని వివరించారు. ఈ నేపథ్యంలో విదేశీ ఓటర్ల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఆన్‌లైన్ ఓటరు నమోదు, ధ్రువీకరణ సేవలను




మరింత బలోపేతం చేయాలని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు SATA విజ్ఞప్తి చేసింది. అలాగే తెలుగు భాషలో ఆన్‌లైన్‌లో వెబినార్లు, అవగాహన సదస్సులు నిర్వహించి ఎన్ఆర్ఐలకు పూర్తి సమాచారం అందించాలని సూచించింది.

ఇప్పటికే సౌదీ అరేబియాలోని తెలుగు సంఘాల ద్వారా, సోషల్ మీడియా వేదికల ద్వారా స్వయంగా అవగాహన కార్యక్రమాలు ప్రారంభించినట్టు SATA తెలిపింది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ, గడువులు, అవసరమైన చర్యలపై ప్రజలకు సమాచారం అందిస్తున్నామని పేర్కొంది. "విదేశాల్లో ఉన్న ఓటర్లతో వర్చువల్ సమావేశాలు నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలి. తద్వారా వారు ప్రక్రియను సులభంగా అర్థం చేసుకుని నిర్ణీత గడువులోగా తమ వివరాలను నవీకరించుకోగలుగుతారు" అని ముజ్జమిల్ షేక్ సూచించారు. తెలుగు రాష్ట్రాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రవాస భారతీయులు పంపే విదేశీ మారకద్రవ్యం, పెట్టుబడులు కీలకమని పేర్కొన్న ఆయన, ప్రజాస్వామ్య హక్కుల వినియోగంలో వారికి తగిన సహకారం అందించడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు.



# ఖమేనీ అంత్యక్రియలకు ఇరాన్ రండి

**ప్రధాని మోదీకి ఆహ్వానం**

ఢిల్లీ: ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వా నం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు. జూలై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాల ను నిర్వహించనున్నారు. అనంతరం ఖమేనీ స్వస్థలమైన మషాద్ లో ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నాయకులను, ప్రతినిధి బృందాలను ఇరాన్ ఆహ్వానిస్తోంది. కాగా, ఇరాన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై భారత ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. ప్రధాని మోదీ స్వయంగా హాజ రవుతారా లేదా భారత తరఫున ప్రత్యేక ప్రతినిధిని పంపుతారా అనే అంశంపై దౌత్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారత్-ఇరాన్ మధ్య ఇంధనం, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, చాబహార్ నౌకాశ్రయం వంటి కీలక అంశాల్లో సహకారం కొనసాగుతోంది.

# ఇరాన్‌కు వెళ్లే వారికి భారత్ హెచ్చరిక

ఢిల్లీ: ఇరాన్‌లో భద్రతా పరిస్థితులు కొంత మెరుగుపడి నప్పటికీ అత్యవసరమైతే తప్ప అక్కడకు వెళ్లవద్దని భారత పౌరులకు టెహ్రాన్‌లోని ఇండియన్ ఎంబసీ సూచించింది. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం ముగింపు ప్రకటనతో అక్కడ ఇప్పుడిప్పుడే పరిస్థి తులు సద్దుమణుగుతున్నాయి.

ఈ నేపథ్యంలో భారత ఎంబసీ తమ అడ్వైజరీని సవరించి తాజా సూచనలు చేసింది. ఇటీవలి సానుకూల పరిణామాల నేపథ్యంలో ప్రయాణ సూచనలను సవరించినట్లు భారత రాయబార కార్యాలయం తెలిపింది. అయినప్పటికీ తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఇరాన్‌కు అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాల ని భారతీయులకు సూచించింది. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయులు లేదా తప్పనిసరిగా అక్కడికి వెళ్లాల్సిన వారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. స్థానిక పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, ఇరాన్ ప్రభుత్వ అధికారిక ఆదేశాలను పాటించాలని రాయబార కార్యాలయం పేర్కొంది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు తమ వివరాలను భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకోవాలని, తాజా సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్ లు, సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుంటూ ఉండాలని సూచించింది.

**కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్**

# శిథిలాల కింద డజన్ల కొద్దీ వర్కర్లు



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రమాదం చోటు చేసుకుం ది. నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్ కుప్పకూలిన ఘటనలో డజన్ల కొద్దీ వర్కర్లు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇద్దరు వర్కర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. కోల్‌కతాలోని తరతలలో బుధవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు చెబుతున్న వివరాల మేరకు.. తరతలలో వేర్‌హౌస్ నిర్మాణం జరుగుతోంది. దాదాపు 50 మందిదాకా వర్కర్లు బుధవారం వేర్‌హౌస్‌లో పని చేస్తున్నారు. మధ్యాహ్నం ఉన్నట్టుండి వేర్‌హౌస్ కుప్పకూలింది. వర్కర్లు అందరూ శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇది గమనించిన స్థానిక జనం హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలెట్టారు. ఇక సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సిబ్బంది, సైనికులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 7 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గ్యాస్ కట్టర్ల సాయంతో వేర్‌హౌస్ బీమ్‌లను కట్ చేసి మిగిలిన వారిని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# విదేశీ విరాళాలపై కేంద్రం కొరడా

- **ఎన్‌జీవోలకు పలు కొత్త నిబంధనలు**
- **నిధులు దుర్వినియోగమైతే భారీ జరిమానాలు**
- **నిబంధనలు సవరిస్తూ గెజిట్ నోటిఫికేషన్లు జారీ**

న్యూఢిల్లీ: విదేశీ విరాళాల్ని స్వీకరించే స్వచ్ఛందసంస్థలకు (ఎన్‌జీవోలకు) సంబంధించిన నిబంధనల్ని కేంద్రం కఠినతరం చేసింది. ఈ మేరకు 'విదేశీ విరాళాల నియంత్రణ చట్టం, 2011' (ఎఫ్‌సీఆర్ఏ)లోని పలు నిబంధనల్ని సవరిస్తూ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సంస్థ డైరెక్టర్, భాగస్వామి, ట్రస్టీ తదితర కీలకస్థానాల్లో విదేశీయులు ఉన్న ఎన్‌జీవోలకు గుర్తింపు గానీ, విదేశీ విరాళాల్ని తీసుకోవటానికి అనుమతిగానీ లభించదు. ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి ఇచ్చే సంస్థలకు మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుంది. విదేశీ విరాళాల కోసం నమోదు చేసుకునే ఎన్‌జీవోలు ఏ ప్రయోజనం కోసం విరాళాల్ని కోరుకుంటున్నాయో, దేశంలో ఏయే రాష్ట్రాల్లో, కేంద్రపాలితప్రాంతాల్లో తమ కార్యకలాపాలు ఉంటాయో స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది. ఎన్‌జీవోల కార్యకలాపాలను మత, సాంస్కృతిక, విద్యా, సామాజికసేవ రంగాలుగా వర్గీకరిస్తూ ఈ నోటిఫికేషన్‌లో ఒక షెడ్యూల్‌ను పొందుపర్చారు. వీటిలో ఏ రంగం తమకు వర్తిస్తుందో ఎన్‌జీవోలు పేర్కొనాల్సి ఉంటుంది. మతపరమైన కార్యకలాపాల కింద ప్రార్థనా స్థలాల నిర్మాణం, పునరుద్ధరణ, నిర్వహణ, ఆధ్యాత్మిక సంగీతం, బోధనలు, ప్రవచ నాలు, ధ్యానం, భక్తి సంప్రదాయాల నమోదు, మూలవాసుల విశ్వాసాల పరిరక్షణ వంటివి వస్తాయి. ఇవేవీ కూడా మతమార్పిడి లక్ష్యంగా జరగటానికి వీల్లేదు. 2026కు ముందు రిజిస్టర్ అయిన ఎన్‌జీవోలు తమ కార్యకలాపాల లక్ష్యం గురించి, అవి కొనసాగుతున్న ప్రాంతాల గురించిన వివరాల్ని ప్రభుత్వానికి ఏడాదిలోపు తెలియజేయాలి. ఇక, తమ లక్ష్యాలను, కార్యకలాపా లు కొనసాగే ప్రాంతాలను పెంచుకోవాలనుకుంటే రూ.300 చొప్పున ప్రభుత్వానికి అదనపు రుసుము చెల్లించాలి.

గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో వచ్చిన విదేశీ విరాళాల్లో కనీసం రూ.10 లక్షలు నిర్దేశిత ప్రాంతం, నిర్దేశిత లక్ష్యంతో ఖర్చు అయినట్లుగా ఎన్‌జీవోలు రికార్డులు సమర్పించాలి. అలాగైతేనే, ఆ ఎన్‌జీవో లైసెన్సును పునరుద్ధరిస్తారు. లేదంటే, లైసెన్సు రద్దవుతుంది. పలు ఎన్‌జీవోలు నిష్క్రియాపరంగా మారినప్పటికీ.. లైసెన్సులను కొనసాగించుకుంటున్న ధోరణిని అడ్డుకోవటానికి కేంద్రం ఈ నిబంధనను తీసుకొచ్చింది. 'ప్రత్యేక లక్ష్యం' కోసం ముందస్తు అనుమతితో విదేశీ విరాళాల్ని స్వీకరించే ఎన్‌జీవోలు తొలి విడత కింద విడుదలైన నిధుల్లో కనీసం 75 శాతం నిధుల్ని ఖర్చు చేస్తేగానీ మలి విడత నిధులు విడుదల కావు. నిధుల వ్యయంపై ప్రభుత్వం క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరుపుతుంది. విదేశీ విరాళాలు స్వీకరించే ఎన్‌జీవోలు తమ సోషల్ మీడియా అకౌంట్ల వివరాల్ని ప్రభుత్వానికి సమర్పించాలి. నిధులు ప్రత్యక్షంగా కాకుండా పరోక్షమార్గాల్లో వస్తే.. అసలు దాత ఎవరో స్పష్టం చేయాలి. ఐటీ రిటర్నుల దాఖలులో ఆర్థిక వివరాలేగాక, కార్యకలాపాల వివరాలు కూడా పొందుపరచాలి. ఎన్‌జీవోలు ఏ విధమైన వార్తలను ప్రసారం చేయవద్దు. ఏమైనా పుస్తకాలను, వ్యాసాలను ప్రచురించినా వాటి గురించి ప్రభుత్వానికి తెలియజేయాలి.

ఎన్‌జీవోలు విదేశీ విరాళాలను దుర్వినియోగం చేస్తే విధించే జరిమా నాల్ని కూడా కేంద్రం సవరించింది. దీనికోసం కేంద్ర హోంశాఖ మరో గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం.. విదేశీ విరాళాల్లో పాలనాపరమైన ఖర్చుల కోసం 20 శాతానికి మించి వ్యయం చేస్తే జరిమానా కింద రూ.లక్ష లేదా పరిమితికి మించి చేసిన ఖర్చుల్లో 5 శాతం (ఏది ఎక్కువైతే అది) విధిస్తారు. షేర్‌మార్కెట్ వంటి వాటిల్లో విదేశీ విరాళాల్ని పెట్టుబడిగా పెడితే రూ.లక్ష లేదా పెట్టిన పెట్టుబడిలో 30 శాతం జరిమానా (ఏది ఎక్కువైతే అది) విధిస్తారు. ఆ పెట్టుబడితో వచ్చే లాభాలను 100 శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. నిర్దేశిత లక్ష్యం కోసం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం విదేశీ విరాళాల్ని ఉపయోగిస్తే.. ఆ మొత్తంలో 30 శాతం లేదా రూ.లక్ష జరిమానా (ఏది ఎక్కువైతే అది) వసూలు చేస్తారు. ఎన్‌జీవో నమోదు కాని రాష్ట్రంలో లేదా కేంద్రపాలితప్రాంతంలో సదరు విరాళాల్ని వినియోగించినా కూడా ఇదే స్థాయిలో జరిమానా ఉంటుంది.

## సర్ జాబితా నుంచి పేరు తొలగిస్తే రేషన్ ఇవ్వరా?

**హైకోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సుప్రీం స్పష్టం**



న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిష న్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర పరిధిలోని ప్రత్యేక కారణాలతో కూడిన అంశం కాబట్టి.. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో పిటిషనర్ తరపు న్యాయ వాది ఎస్.ప్రసన్న తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని హైకోర్టు కు వెళ్లేందుకు అనుమతి కోరారు. రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.

## లోకల్ ట్రైన్‌లో దారుణ హత్య

ముంబై: ముంబై లోకల్ ట్రైన్‌లో దారుణ సంఘటన చోటు చేసుకుంది. డోర్ మూసే విషయంలో చోటుచేసుకున్న గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఓ వ్యక్తి మరో వ్యక్తిని అత్యంత పాశవికంగా కత్తితో పొడిచి చంపేశాడు. చుట్టూ జనం ఉండగానే ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. హత్య అనంతరం దర్జాగా అక్కడి నుంచి నడుచుకుంటూ వెళ్లిపోయాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మయాంక్ లోహార్ మంగళవారం రాత్రి చర్చ్‌గేట్ నుంచి నల్లసోపారా వెళ్లే లోకల్ ట్రైన్ ఎక్కాడు. గోరేగావ్ - కందివాలి మధ్యలో తోటి ప్రయాణికుడితో మయాంక్‌కు గొడవైంది. వర్షం పడుతుండటంతో డోర్ క్లోజ్ చేసే విషయంలో ఈ గొడవ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఆ వ్యక్తి మయాంక్‌పై కత్తితో దాడి చేశాడు. విచక్షణ రహితంగా పొడిచి చంపేశాడు. అనంతరం అక్కడినుంచి వెళ్లిపోయాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మయాంక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం ఏడు పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి. ఈ సంఘటనపై బోరివాలి రైల్వే పోలీస్ అధికారి దత్త ఖుర్పేకర్ మాట్లాడుతూ 'వర్షం పడుతుండగా డోర్ మూసే విషయంలో ఇద్దరు ప్రయాణికుల మధ్య గొడవ చోటుచేసుకుంది. ఓ ప్రయాణికుడు మరో ప్రయాణి కుడిని కత్తితో పొడిచి చంపేశాడు. అనంతరం అక్కడినుంచి పరారయ్యాడు' అని చెప్పుకొచ్చారు. ఇక, సోషల్ మీడియాలో సంఘటనకు సంబంధి చిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. ఆ వీడియోలో జనం.. 'ఇతడు అతడిని చంపేశాడు. చంపేశాడు' అంటూ అరుస్తున్నారు. డోర్ దగ్గర మయాంక్ మృతదేహం రక్తపు మడుగులో పడి ఉంది.





# లైన్‌షైన్ టాప్-1

# అమెరికాను వెనక్కి నెట్టేసిన చైనీస్ సూపర్ కంప్యూటర్




సూపర్ కంప్యూటర్ ర్యాంకుల్లో లైన్‌షైన్ తొలి ర్యాంక్ కొట్టేసింది. శక్తివంతమైన కంప్యూటర్లలో అమెరికాను చైనా వెనక్కి నెట్టేసింది. షెన్‌జెన్‌లో ఉన్న లైన్‌షైన్ కంప్యూటర్.. సూపర్‌పవర్ రేసులో అమెరికాకు చెందిన ఎల్ క్యాప్టన్‌ను దాటేసింది.

వాషింగ్టన్: చైనా సూపర్ కంప్యూటర్ లైన్‌షైన్ (LineShine Supercomputer) తొలి ర్యాంక్ కొట్టేసింది. దీంతో శక్తివంతమైన కంప్యూటర్లలో అమెరికా వెనుకబడింది. 2017 తర్వాత తొలిసారి చైనా కంప్యూటర్లు టాప్ లిస్టులో ఉన్నాయి. షెన్‌జెన్‌లో ఉన్న లైన్‌షైన్ కంప్యూటర్.. సూపర్‌పవర్ రేసులో అమెరికాకు చెందిన ఎల్-క్యాప్టన్‌ను దాటేసింది. టాప్ 500 ర్యాంకులను తాజాగా రిలీజ్ చేశారు. అయితే చైనీస్ కంప్యూటర్ తొలిసారి ఆ జాబితాలోకి ఎంట్రీ ఇచ్చింది. టాప్ 500 ప్రాజెక్టు సైంటిస్టులు ప్రకారం లైన్‌షైన్ కంప్యూటర్ 2.198 ఎక్సాఫ్లాప్స్ అందుకున్నట్లు తెలిపారు. అంటే ఒక సెకనుకు 2 క్విన్‌టిలియన్ క్యాలికులేషన్స్ ఆ కంప్యూటర్ చేసినట్లు చెప్పారు.

చైనాలో జియాంగ్‌షూ ప్రావిన్సులోని నేషనల్ సూపర్ కంప్యూటింగ్ సెంటర్‌లో లైన్‌షైన్ కంప్యూటర్ వుంది. ఇక అమెరికాకు చెందిన కాలిఫోర్నియాలోని లారెన్స్ లివర్‌మోర్ నేషనల్ ల్యాబరేటరీలో ఎల్ క్యాప్టన్ కంప్యూటర్ వుంది. ప్రస్తుతం ఎల్ క్యాప్టన్ కంప్యూటర్ రెండో ర్యాంక్‌లో వుంది. అయితే అమెరికాలోని టెన్నిసెసి, ఇలియాస్‌ల్లో ఉన్న కంప్యూటర్లు తర్వాత ర్యాంకుల్లో ఉన్నాయి. ఇక జర్మనీకి చెందిన జ్యూపిటర్ కంప్యూటర్ అయిదో ర్యాంక్‌లో నిలిచింది. ఈ ఐదు సూపర్ కంప్యూటర్లకు మాత్రం వెరిఫికేషన్ సర్టిఫికెట్ వుంది.

లైన్‌షైన్ కంప్యూటర్ మిగితా వాటికి భిన్నంగా ఉన్నది. సంప్రదాయ కంప్యూటర్ చిప్స్, సీపీయూలపై ఈ కంప్యూటర్ నడుస్తుంది. గ్రాఫిక్స్ ప్రాసెసర్లను వాడడం లేదు. 42.2 మెగావాట్ల విద్యుత్తుతో దీన్ని ఆపరేట్ చేస్తున్నారు. ఇటలీ, స్విట్జర్లాండ్, జపాన్‌కు చెందిన సూపర్ కంప్యూటర్లు టాప్ టెన్‌లో ఉన్నాయి.

## హర్మూజ్‌లో ఎటువంటి సుంకాల్లేవు: ట్రంప్




హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. జలసంధి మార్గంలో ప్రయాణించే నౌకల నుంచి ఎటువంటి సుంకాలు, బీమా ఖర్చులు లేదా ఇతర ఏవిధమైన రుసుములూ వసూలు చేయమని ఇరాన్ హామీ ఇచ్చిందన్నారు. ఒకవేళ ఇది తప్పుడు సమాచారమైతే వారితో చర్చలను వెంటనే నిలిపివేస్తామన్నారు. ఇక ఇరాన్‌కు నేరుగా ఎటువంటి నిధులు విడుదల చేయట్లేదని ట్రంప్ స్పష్టం చేశారు. మొక్కజొన్న, గోధుమ, సోయాబీన్ తదితర ఆహార పదార్థాలను కొనుగోలు చేసేందుకు వారికి (ఇరాన్‌కు) సంబంధించిన నిధుల్లోంచి కొంత మొత్తాన్ని అమెరికా రైతులు, పశుపోషకులకు విడుదల చేస్తామన్నారు. ప్రస్తుతం ఇరాన్‌కు ఆహార పదార్థాలు అత్యవసరమని... వాటిని ప్రత్యేకంగా అమెరికా నుంచే కొనుగోలు చేసి సరఫరా చేస్తామన్నారు.

హర్మూజ్లో ఇటీవల ట్రాఫిక్ పెరిగిందని, రికార్డు స్థాయిలో చమురు రవాణా జరుగుతోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్తున్నారు. వీటికి సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఓ అమెరికా వార్తా సంస్థ పేర్కొన్న వివరాల ప్రకారం... జూన్ 12-14 తేదీల్లో 32 నౌకలు హర్మూజ్ను దాటగా 19-21 తేదీల్లో 93 నౌకలు సురక్షితంగా జలసంధిని దాటినట్టు తెలుస్తోంది.

### ఇరాన్ అనవసర ప్రయాణం వద్దు

## ‘ఎక్స్’లో భారత ఎంబసీ పోస్టు



అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం ముగింపు ప్రకటనతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇప్పుడిప్పుడే చల్లారుతున్నాయి. ఈ నేపథ్యంలో టెహ్రాన్లోని భారత ఎంబసీ తమ అడ్వైజరీని సవరించింది. అయితే ఇరాన్‌లో పరిస్థితులు కాస్త మెరుగుపడినప్పటికీ ప్రస్తుతానికి ఈ దేశానికి అనవసర ప్రయాణాలు మానుకోవాలని భారత పౌరులకు సూచించింది.


ఈ మేరకు ‘ఎక్స్’ ఖాతాలో పోస్ట్ చేసింది. “ఇరాన్‌లోని భద్రతా పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నాం... ప్రస్తుతం ఇక్కడ సానుకూల పరిణామాలు నెలకొంటున్నాయి. అయినప్పటికీ ఇరాన్లో ఉన్న భారత పౌరులు అత్యంత అప్ర మత్తంగా ఉండాలని సూచిస్తున్నాం. స్థానిక పరిస్థి తులపై అవగాహన కలిగి ఉండటంతోపాటు అధి కారులు జారీ చేసే సూచనలను కచ్చితంగా పాటిం చాలి. ఇక తదుపరి నోటీసులు ఇచ్చేంతవరకు ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు చేయొద్దు. అని వార్య కారణాల వల్ల ఈ దేశానికి రావాలనుకునే వారు ఎంబసీ అధికారులను సంప్రదించి మీ వివరాలను నమోదు చేసుకోండి. ఎంబసీ, సోషల్ మీడియా ఖాతాలు, అధికారిక వెబ్సైట్ను ఎప్పటికప్పుడు. ఫాలో అవుతూ ఉండండి” అని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం ముగింపునకు సంతకాలు జరిగినప్పటికీ... హర్మూజ్ నిర్వహణ, అణు కేంద్రాల పరిశీలన వంటి అంశాల్లో రెండు దేశాల మధ్య భేదాభిప్రాయాలు నెలకొన్నాయి. బాంబు దాడుల్లో దెబ్బతిన్న అణు కేంద్రాల్లో తనిఖీల కోసం అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (ఐఏఈఏ) ఇన్స్పెక్టర్లను అనుమతించేందుకు ఇరాన్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఆయన ప్రకటనను ఇరాన్ ఖండించింది. మరోవైపు హర్మూజ్ను మూసేశామని టెహ్రాన్ చెబుతుండగా.. అది తెరిచే ఉందని అమెరికా అంటోంది. ఈ గందరగోళం నడుమ పశ్చిమాసియాలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

## ఆ డేటా అంతా తప్పు

### భారత సుంకాల విషయంలో వాణిజ్య మంత్రిపై విరుచుకుపడ్డ ట్రంప్

రెండోసారి అధికారం చేపట్టిన అనంతరం ట్రంప్ భారత సుంకాల విషయంలో సొంత యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాపై భారత్ విధించే సుంకాలను తక్కువ చేసి చూపినందుకు వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్‌పై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. తాజాగా విడుదలైన ‘రెజీమ్ ఛంజ్’ పుస్తకంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. పుస్తకంలోని వివరాల ప్రకారం... ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే విదేశాలు తమ దేశంపై విధించే సుంకాల వివరాలను అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం ట్రంప్ ముందుంచింది. ఆ గణాంకాల్లో భారత్.. అమెరికాపై విధించే సుంకాలు తక్కువ మొత్తంలో ఉన్నట్లు చూపించడంతో ట్రంప్ అగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ కనీసం 175 శాతం సుంకాలు విధించిందని వాదించారు. భారత్, చైనాలు.. అమెరికాపై ఎంత సుంకాలు విధిస్తున్నాయనే కచ్చితమైన గణాంకాలు తెలియజేయకుండా వెత్త డేటా ఇస్తున్నారని ట్రంప్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని వివరించడానికి లుట్నిక్ ప్రయత్నించగా.. ఆదంతా తప్పుడు. డేటా అని కొట్టిపడేశారు. విదేశాలపై భారీ సుంకాలను విధించడానికి ట్రంప్ సలహాదారులు నివేదికలు రూపొందిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.



### వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు

## మోదీకి ఇరాన్ అధ్యక్షుడి పిలుపు

దిల్లీ: అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందిన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు వచ్చే నెలలో జరగనున్నా యి. ఈ కార్య క్రమానికి హాజరు కావాలని భారత ప్రధాని నరేంద్ర మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసాద్ పెజెష్కియాన్ ఆహ్వా నించినట్టు తెలుస్తోంది. ఈ మేరకు దౌత్యవర్గాలు బుధవారం వెల్లడించాయి. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటనేదీ రాలేదు. జూలై 5 నుంచి 9 వరకు ఖమేనీ అంత్య క్రియల కార్యక్రమం జరగనుంది. తొలుత టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించి కొన్ని కార్యక్రమాలు చేపట్టనున్నారు. 9వ తేదీన ఖమేనీ స్వస్థలం మషాద్‌లో ఆయన్ను ఖననం చేయనున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు వేపట్టిన తొలి రోజే అలీ ఖమేనీ, మరో 40మంది అత్యున్నత సైనికాధి కారులు మృతి చెందారు. ఖమేనీ కుటుంబంలో కుమార్తె, అల్లుడు,కోడలు, మనవ రాలు మృతి చెందగా.. కుమారుడు మొజ్తాబా కూడా గాయపడినట్టు వార్తలొచ్చాయి. అలీ ఖమేనీ మరణంతో... మొజ్తాబాను సుప్రీం లీడర్‌గా ఎన్నుకొన్న సంగతి తెలిసిందే.



## న్యాయ రంగంలో సహకారానికి రష్యా-భారత్ ఒప్పందం

మాస్కో: న్యాయ రంగంలో పరస్పర సహకారానికి వీలు కల్పించే ఒప్పందంపై భారత్, రష్యా సంతకాలు చేశాయి. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, రష్యా అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ బగోర్ క్రాస్నోవ్ ఈ ఒడంబడికపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఇరు దేశాలూ కృషి చేస్తున్నాయన్నారు. “వ్యవస్థలు పరిణామం చెందవచ్చు, సాంకేతిక పరిజ్ఞానం మారవచ్చు. న్యాయాన్ని నిలబెట్టడమే కోర్టుల మౌలిక విధి. సమాచారాన్ని పొందుపరచడంలో,అనువాదంలో,వాంగ్మూల ట్రాన్స్‌స్క్రిప్ట్ తయారీలో, పరిపాలనా పద్ధతుల్ని బలోపేతం చేయడంలో కృత్రిమ మేధ ఉపయోగపడినప్పటికీ అది తీర్పులను ప్రభావితం చేయలేదు. సాక్షుల విశ్వసనీయతను నిర్ణయించేందుకు ఉపయోగపడదు. ఇందులో న్యాయమూర్తుల విచక్షణే కీలకం” అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.



# ఇతరుల గురించి నాకు అనవసరం

**మెస్సీ హ్యాట్రిక్‌పై రొనాల్డో ఘాటు వ్యాఖ్యలు**

ప్రపంచ కప్ బరిలోకి దిగిన పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. మొదటి మ్యాచ్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయినప్పటికీ ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో రెండు అద్భుతమైన గోల్స్‌తో చెలరేగి జట్టు భారీ విజయానికి (5-0) కారణమయ్యాడు. ఈ విజయంతో రొనాల్డో వరుసగా ఆరు వరల్డ్ కప్‌లలో గోల్స్ సాధించిన అరుదైన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. అయితే ఈ మ్యాచ్ విజయం అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీ గురించి ఎదురైన ప్రశ్నలతో రొనాల్డో తీవ్ర అసహనానికి గురయ్యాడు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

**ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అసలేం జరిగిందంటే...**

సమావేశంలో ఒక జర్నలిస్ట్ స్పందిస్తూ.. "నిన్నటి మ్యాచ్‌లో లియోనెల్ మెస్సీ రెండు గోల్స్ చేశాడు, ఎంబాపే కూడా.." అని అడుగుతుండగానే రొనాల్డో ముఖం తిప్పేసుకున్నాడు. ఆ ప్రశ్నను పూర్తిగా వినకుండానే.. వేరే రిపోర్టర్‌ను ప్రశ్న అడగాల్సిందిగా సూచించాడు. "మీరు అడిగే ప్రశ్నను బట్టి నా సమాధానం ఉంటుంది.. లేకపోతే లేదు" అని రొనాల్డో వ్యాఖ్యానించడం వీడియోలో రికార్డైంది. "భవిష్యత్తులో అర్జెంటీనాతో మ్యాచ్ ఆడాల్సి వస్తే ఎలా భావిస్తారు? అని అడిగిన ప్రశ్నకు రొనాల్డో స్పందిస్తూ.. 'ఆ సమయానికి ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదు. ఇది అర్థం లేని ప్రశ్న. కానీ, ఆ జట్టుతో మ్యాచ్ మాత్రం అద్భుతంగా ఉంటుంది' అని పేర్కొన్నాడు."



**ఇతరుల గురించి నాకు అనవసరం**

ప్రెస్ కాన్ఫరెన్స్ ముగించుకుని రొనాల్డో వెళ్తుండగా... మరో విలేకరి వెనుక నుంచి "మెస్సీ హ్యాట్రిక్ కొట్టాడు" అని గుర్తు చేశాడు. దీనిపై రొనాల్డో నడుచుకుంటూనే.. "ఇతరుల గురించి నేను పెద్దగా పట్టించుకోను" అంటూ ఘాటుగా సమాధానమిచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

## న్యూజిలాండ్ ఐకానిక్ క్రికెటర్ బాబ్ బ్లేయర్ కన్నుమూత



ఇంగ్లండ్: న్యూజిలాండ్ ఐకానిక్ క్రికెటర్ బాబ్ బ్లేయర్ కన్నుమూశారు. తన 94వ పుట్టినరోజునే ఇంగ్లండ్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. కాగా బ్లేయర్ కివీస్ తరఫున 1953-1964 మధ్య 19 టెస్టులు ఆడి 35.23 సగటుతో 43 వికెట్లు పడగొట్టారు. ఇక ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో వెల్లింగ్టన్ జట్టుకు చాలాకాలం పాటు ప్రాతినిధ్యం వహించిన బాబ్ బ్లేయర్ 119 మ్యాచ్‌ల్లోనే 537కి పైగా వికెట్లు సాధించారు. 1956-57 సీజన్‌లో మొత్తంగా 46 వికెట్లు కూల్చి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బౌలర్‌గా నిలిచాడు. అదే సీజన్లో ఒకే మ్యాచ్‌లో రెండుసార్లు తొమ్మిది వికెట్ల ప్రదర్శన నమోదు చేసి క్రికెట్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. న్యూజిలాండ్ జట్టు 1953లో సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లింది. ఆ ఏడాది క్రిస్మస్ పండుగ ముందు రోజు రాత్రి టాంగివాయి రైలు ప్రమాదంలో బ్లేయర్‌కు కాబోయే భార్య నెరిస్సా లవ్ మృతి చెందారు. ఓ ఎక్స్‌ప్రెస్ రైలు వెల్లింగ్టన్ నుంచి ఆక్లాండ్‌కు వెళ్తున్న సమయంలో వంతెన కూలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 151 మంది మరణించారు. అప్పుడు బ్లేయర్‌కు 21 ఏళ్లు. అయినప్పటికీ జట్టు కోసం బాధ దిగమింగిన బ్లేయర్ పదో నంబర్ బ్యాటర్‌గా రంగంలోకి దిగారు. బెర్ట్ సట్‌క్లిఫ్‌తో కలిసి ఆఖరి వికెట్‌కు 33 పరుగుల జోడించారు. సౌతాఫ్రికా స్పిన్నర్ హూ టేఫీల్డ్ బౌలింగ్‌లో సింగిల్ ఓవర్లోనే 25 పరుగులు రాబట్టడం అనాడు ప్రపంచ రికార్డు. అలా వ్యక్తిగత విషాదం ఎదురైనప్పటికీ, క్రీజులోకి వచ్చిన బ్లెయిర్ ప్రదర్శన పట్టుదల క్రీడాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. 1964లో క్రికెట్‌కు గుడ్‌బై చెప్పారు. చివరకు ఆయన క్వీన్స్‌లాండ్, జింబాబ్వే, సౌతాఫ్రికా, నార్తర్న్ ఐర్లాండ్, ఇంగ్లండ్ జట్లకు కోచ్‌గా వ్యవహరించారు.

## ఇప్పుడే సచిన్‌తో పోల్చొద్దు

**- కపిల్‌దేవ్**



యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అసలైన పరీక్ష కొన్నేళ్ల తర్వాత ప్రారంభమవు తుందని భారత క్రికెట్ దిగ్గజం కపిల్‌దేవ్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అతడు చాలా చిన్నవాడని.. ఇప్పుడే సచిన్ టెండూల్కర్‌తో పోల్చడం సరైనది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇద్దరూ దాదాపు ఒకే వయసులో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగు పెట్టడం గమనార్హం. ఐర్లాండ్‌తో శుక్రవారం నుంచి జరగనున్న టీ20 సిరీస్‌లో భారత్ ఆడనుంది. "వైభవ్ సూర్యవంశీ చాలా చిన్నవాడు. అతడి వయసు 15 ఏళ్లే. అద్భుతమైన నైపుణ్యం ఉంది. ఇప్పుడు అతడికి అంతా క్రికెట్టే. అయితే వైభవ్ 20 లేదా 22 ఏళ్ల వయసుకు వచ్చినప్పుడు ఓ అభిప్రాయానికి వద్దాం. అతడి టాలెంట్ విషయంలో ఎలాంటి సందేహం లేదు. సూపర్ ప్లేయర్. సచిన్‌లానే 16 ఏళ్లకే అడుగు పెడుతున్నాడు. కానీ, సుదీర్ఘ కాలం ఆడతాడా? లేదా? అనేది ఇప్పుడే చెప్పలేం" అని కపిల్‌దేవ్ వెల్లడించారు.

**భారత్‌కు అతడొక వరం: గవాస్కర్**

వైభవ్ సూర్యవంశీపై మరో క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసల వర్షం కురిపించారు. "భారత్‌కు అతడొక వరం. బంతిని బాదే విధానం చాలా బాగుంది. ఒత్తిడిని దరిచేరనీయడు. ఐపీఎల్‌లో అతడు ఎలాంటి ఇన్నింగ్స్‌లు ఆడాడో మనం చూశాం" అని గవాస్కర్ వ్యాఖ్యానించారు.



**వన్డేల్లో గిల్... టెస్టుల్లో బుమ్రా**

## ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల

మెన్స్ క్రికెట్‌కు చెందిన ర్యాంకింగ్స్‌ను ఐసీసీ ఇవాళ రిలీజ్ చేసింది. వన్డే బ్యాటర్లలో శుభమన్ గిల్ రెండో ర్యాంకులో ఉన్నాడు. ఇక టెస్టు బౌలర్లలో బుమ్రాకు సవాల్ ఎదురైంది. కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ అతనికి పోటీ వచ్చేశాడు. ఆ ఇద్దరూ ఫస్ట్ ర్యాంక్ షేర్ చేసుకున్నారు.

దుబాయ్: మేటి వన్డే బ్యాటర్ల జాబితాను ఐసీసీ రిలీజ్ చేసింది. భారత కెప్టెన్ శుభమన్ గిల్ ఆ ర్యాంకుల్లో రెండో స్థానంలో నిలిచాడు. ఇక టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టాప్ ప్లేస్‌లో ఉన్న జస్ప్రీత్ బుమ్రాకు సమంగా కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ వచ్చేశాడు. ఆ ఇద్దరూ ఇప్పుడూ టెస్టు బౌలింగ్ ర్యాంక్‌లో సమంగా ఉన్నారు. ఇక వన్డే బ్యాటింగ్‌లో కివీస్ బ్యాటర్ డారెల్ మిచెల్ తొలి స్థానంలో ఉన్నాడు. గిల్, మిచెల్ మధ్య 24 రేటింగ్ పాయింట్స్ తేడా ఉంది. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో గిల్ అద్భుతంగా రాణించాడు. దీంతో అతని ర్యాంకు మెరుగుపడింది. ఇక ఆఫ్ఘన్‌తో జరిగిన మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ రాలేదు. ఆ మ్యాచ్‌లో ఇండియా 9 వికెట్ల తేడాతో నెగ్గింది. ఇక రెండు వన్డేల్లో అతను 84, 154 రన్స్ స్కోర్ చేశాడు. ఇషాన్ కిషన్ 21 స్థానాలను దాటి ప్రస్తుతం 43వ ర్యాంక్‌కు చేరుకున్నది. వన్డే బౌలర్లలో అర్షదీప్ సింగ్ 22, ప్రసిద్ధ కృష్ణ 58, వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో ఉన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌లో ఆడని కోహ్లి ప్రస్తుతం మూడవ స్థానంలో ఉన్నాడు. ఇక రోహిత్ శర్మ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు.

ఇక టెస్టుల్లో కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ దూసుకొస్తున్నాడు. బుమ్రాతో కలిసి అతను నెం.1 స్థానాన్ని ఆక్రమించేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. సుమారు 36 ఏళ్ల తర్వాత మళ్లీ కివీస్ బౌలర్ టాప్ ర్యాంకులో నిలిచాడు. గతంలో జాక్ కోవ్, రిచర్డ్ హాడ్లీ ఆ అగ్రస్థానానికి చేరుకున్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో మ్యాట్ హెన్రీ 11 వికెట్లు తీసుకున్నాడు.

# నాకౌట్‌కు కొలంబియా

**- ఇంగ్లాండ్ దూకుడుకు ఘనా బ్రేక్**
**- పనామాపై క్రొయేషియా ఘన విజయం**





ఫిఫా ప్రపంచ కప్‌లో కొలంబియా నాకౌట్ స్టేజ్‌కి చేరుకుంది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన ఇంగ్లాండ్‌ను ఘనా నిలువరించడం గమనార్హం. పనామాపై గెలిచిన క్రొయేషియా తన నాకౌట్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. క్రొయేషియా మిడ్ ఫీల్డర్ లుకా మోడ్రిక్ తన 200వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు.

**ఇంగ్లాండ్ దూకుడుకు అడ్డుకట్ట**

ప్రపంచ కప్ రేసులో ఇంగ్లాండ్ ఫేవరెట్ టీమ్. తొలి మ్యాచ్లో గెలిచి దూకుడు మీదుంది. కానీ ఘనాతో జరిగిన పోరును డ్రా చేసుకోవడం గమనార్హం. ఇందులో గెలిచి నాకౌట్ బెర్తును ఖరారు చేసుకుందామనుకున్న ఇంగ్లాండ్ ఆశలకు బ్రేక్ పడింది. గోల్ కోసం ఇరు జట్లూ తీవ్రంగా శ్రమించాయి. నాలుగుసార్లు గోల్ పోస్ట్ వైపు టార్గెట్ చేసినా ఇంగ్లాండ్కు కలిసి రాలేదు. ఘనా కేవలం ఒక్కసారి మాత్రమే గోల్ పోస్టును టార్గెట్ చేసింది. దీంతో మ్యాచ్ 0-0తో డ్రాగా ముగిసింది. అయితే మ్యాచ్ రిఫరీ ఎట్రి కోన్నా తీరుపై ఘనా జట్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పెనాల్టీ ఇవ్వకపోవడం వల్ల తాము నష్టపోయామని ఆ జట్టు మేనేజ్మెంట్ విమర్శించింది. 70వ నిమిషం వద్ద ఘనా ప్లేయర్ ఇంగ్లాండ్ గోల్ పోస్ట్ వైపు బంతిని కొట్టాడు. దానిని అడ్డుకునే క్రమంలో ఇంగ్లాండ్ గోల్‌కీపర్ కాలు ఘనా ఆటగాడికి తాకింది. ఈ సమయంలో పెనాల్టీ ఇవ్వాల్సి ఉండగా.. మ్యాచ్ రిఫరీ పట్టించుకోలేదు. దీనిపై ఇప్పుడు తీవ్ర దుమారం రేగుతోంది.

**క్రొయేషియా విజయం... పోటీ తీవ్రం**


పనామాతో జరిగిన మ్యాచ్‌లో క్రొయేషియా విజయం సాధించింది. 54వ నిమిషంలో యాంటే బుదిమీర్ గోల్ కొట్టడంతో క్రొయేషియా 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఇరు జట్లూ గోల్స్ కోసం తీవ్రంగా శ్రమించాయి. పనామా నుంచి గోల్ పోస్టు వైపు బంతిని పంపించినా.. క్రొయేషియా గోల్‌కీపర్ అద్భుతంగా అడ్డుకోగలిగాడు. చివరికి క్రొయేషియా 1-0 తేడాతో పనామాపై విజయం సాధించింది. దీంతో గ్రూప్ 1 నుంచి నాకౌట్ రేసు రసవత్తరంగా మారింది. ఓటమితో పనామా ఇంటిముఖం పట్టింది. ఇంగ్లాండ్, ఘనా, క్రొయేషియా తర్వాత రౌండ్ కోసం పోటీలో నిలిచాయి.

గ్రూప్-కె నుంచి కొలంబియా నాకౌట్ స్టేజ్‌కు దూసుకెళ్లింది. పోర్చుగల్ కూడా దాదాపు తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. తాజాగా జరిగిన పోరులో కొలంబియా 1-0 తేడాతో డీఆర్ కాంగోపై విజయం సాధించింది. ఆట సగ భాగం వరకూ ఇరు జట్లూ గోల్స్ కొట్టలేకపోయాయి. అయితే కొలంబియా ఆటగాడు డానిల్ మునోజ్ 76వ నిమిషంలో గోల్ సాధించి తన జట్టును ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. కొలంబియా తొమ్మిది షాట్లను గురి పెట్టగా.. ఒక్క దాంట్లో సక్సెస్ అయింది. మరోవైపు డీఆర్ కాంగో మాత్రం రెండుసార్లు మాత్రమే గోల్‌పోస్టు వైపు రావడం గమనార్హం.

చైతన్య రథం
సినిమా
గురువారం 25 జూన్ 2026 X

# భారీ బడ్జెట్‌తో రామ్ ప్రాజెక్టు

రామ్ పోతినేని ప్రధాన పాత్రలో నటిస్తూ తొలిసారి మెగాఫోన్ చేపట్టి తెరకెక్కిస్తున్న చిత్రం 'రాపో23' (వర్కింగ్ టైటిల్). రాపో సినిమాటిక్స్ బ్యానర్స్‌పై కృష్ణ పోతినేని నిర్మాణంలో సినిమాను భారీస్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రామ్ కెరీర్‌లోనే అత్యధికంగా దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించనున్నట్టు తెలుస్తోంది. అత్యున్నత సాంకేతిక విలువలతో, ఓ విభిన్న నేపథ్యంలో తెరకెక్కించనున్న సినిమా కోసం జాతీయస్థాయిలో పేరుగాంచిన టెక్నీషియన్లను ఎంపిక చేసుకున్నారు. జాతీయ అవార్డు గ్రహీత తిరు ఛాయాగ్రాహకుడిగా పనిచేయనున్నారు. ఈ చిత్రంలో పోరాట ఘట్టాలకు అత్యంత ప్రాధాన్యముంటుందట. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్స్ నేతృత్వంలో వాటిని చిత్రీకరించనున్నారు. అనుభవజ్ఞుడైన ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాశ్ ఈ సినిమా కోసం హైదరాబాద్ శివారులో పలు సెట్లను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్టు సమాచారం. ఇందులో వీర అనే పాత్రలో రామ్ స్టైలిష్‌గా కనిపించబోతున్నారు. ఆయన పాత్రకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన లుక్కు మంచి స్పందన వచ్చింది. ఈ భారీ చిత్రంలో రామ్ సరసన నటించే నాయికను ఖరారు చేయాల్సి ఉంది. ఆ పాత్ర ఎవరిని వరిస్తుందో చూడాలి.



# విడుదలకు సిద్ధమైన సర్దార్-2



విజయవంతమైన 'సర్దార్' సినిమాకి కొనసాగింపుగా కథానాయకుడు కార్తి.. దర్శకుడు పీఎస్ మిత్రన్ కాంబోలో రూపొందిన చిత్రం 'సర్దార్-2'. ఎన్నో నెలలుగా సినిమా విడుదల తేదీ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగావారి ఎదురుచూపులకు ఫుల్ స్టాప్ పెడుతూ విడుదల తేదీని చిత్ర బృందం ప్రకటించింది. సెప్టెంబర్ 10న దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపింది. గతేడాది జూన్‌లోనే సినిమా షూటింగ్ పూర్తయింది. ఎట్టకేలకు రిలీజ్ డేట్ రావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొదటి భాగం హిట్ కావడంతో 'సర్దార్-2' పై అంచనాలు నెలకొన్నాయి. కార్తికి జోడీగా మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ కనిపించనున్న సినిమాలో ఎస్‌జే సూర్య 'బ్లాక్ డాగర్' పాత్రలో పవర్ఫుల్ విలన్‌గా కనిపించనున్నారు.

# మాట్లాడినా తప్పే.. మౌనంగావున్నా తప్పే



తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశారు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన 'ధర్మన్' లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజినీకాంత్ ఆవేదన వ్యక్తంచేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడని ఎగతాళి చేస్తారనిచెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు.ఇక చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్ట పడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడే వాళ్లు మనం ఏంచేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇక సినిమాల విషయానికి వస్తే,రజినీకాంత్ 'ధర్మన్' చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు.

# ఇండస్ట్రీ.. మహిళలకు సేఫ్ కాదు



సినిమా ఇండస్ట్రీ మహిళలకు ఏమాత్రం సేఫ్ కాదని ప్రముఖ సింగర్ సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సునీత, ఇండస్ట్రీలో తాను విజయవంతమైన మహిళే అయినప్పటికీ.. ఈ విషయాన్ని నిజాయితీగా చెబుతున్నానని పేర్కొన్నారు. 'నాకు ఇలా జరిగింది, అలా జరిగింది అని చెప్పడం పెద్దగా ఇష్టముండదు. ఎందుకంటే ఇది ఒక్కరి సమస్య కాదు, చాలామంది ఎదుర్కొనే పరిస్థితి అన్నారు. ఇండస్ట్రీలో కొన్ని సందర్భాల్లో దోపిడీ, అసభ్య ప్రవర్తన వంటి సమస్యలుంటాయని అభిప్రాయపడ్డారు. తనకు 18 ఏళ్ల వయసులోనే ఇలాంటి అసౌకర్యకర పరిస్థితి ఎదురైందని సునీత వెల్లడించారు. అలాంటి అంశాలు చర్చించడం మొదలుపెడితే.. ముగింపు ఉండదు అని వ్యాఖ్యానించారు. ఇండస్ట్రీలో కొంతమంది ఒకరివద్ద గౌరవంగా ప్రవర్తిస్తే, మరొకరివద్ద పూర్తిగా భిన్నంగా ప్రవర్తించే పరిస్థితులు ఉంటాయని సునీత వ్యాఖ్యానించారు. మహిళల స్వేచ్ఛ, ఫెమినిజం గురించి సునీత తన అభిప్రాయాన్ని చెబుతూ.. "మై బాడీ.. మై రైట్" అని మహిళలు చెబితే, హిస్ ఐస్.. హిస్ రైట్ అని మరో కోణం కూడా వస్తుంది. పురుషులు, మహిళలు పూర్తిగా ఒకేలా ఉండరని, సమాజంలో కొన్ని అంశాలను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. సునీత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాలకు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు ఆమె వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# టీజర్‌లో శ్రద్ధాకపూర్ 'ఈత!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా'చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయో పిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్యకళాకారిణి విఠాబాయి నారాయణ గాంకర్ జీవిత కథ ఆధారంగా సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు.తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధాకపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండికూడా స్టేజ్‌పై నృత్యం చేయడం, ప్రసవవేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలం పైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. 'మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచుకుంటారు. అదే నృత్యంచేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను' అంటూ శ్రద్ధాకపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది.టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

# సమంత.. స్టార్ పవర్ వేరు..



సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన కేవలం ఐదు రోజుల్లోనే సినిమా రూ.50 కోట్ల మార్క్ అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే సినిమా సాధిస్తున్న అద్భుత విజయంపై సమంత భర్త, నిర్మాత రాజ్ నిడిమోరు తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. సమంత స్టార్ పవర్‌ను చాలామంది తక్కువగా అంచనా వేశారని రాజ్ అన్నారు. సినిమా విడుదలకు ముందు చిత్ర బృందం ఇండస్ట్రీలోని ఒక ప్రముఖ వ్యక్తిని కలిసిందని రాజ్ గుర్తు చేసుకున్నారు. 'మా ఇంటి బంగారం'పై పబ్లిక్ టాక్ ఎలా ఉందని అడిగినప్పుడు ఆ వ్యక్తి ఇచ్చిన సమాధానం తమను షాక్‌కు గురిచేసిందని చెప్పారు. ఎవరూ ఈ సినిమా గురించి మాట్లాడుకోవడం లేదు. అయినా మహిళా ప్రాధాన్యత ఉన్న చిత్రాలపై ఎలాంటి అంచనాలు ఉండవు. థియేటర్‌లోకి వచ్చాక సినిమా బాగుంటే చూస్తారు, లేదంటే చూడరని ఆ వ్యక్తి వ్యాఖ్యానించినట్లు రాజ్ తెలిపారు. ఆ మాటలు విన్నప్పుడు చాలా కఠినంగా అనిపించినా అదే నిజమేమో అనిపించిందన్నారు. అయితే మొదటి రోజు వసూళ్లు వచ్చిన తర్వాత తమ అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని రాజ్ వెల్లడించారు. థియేటర్లకు ప్రేక్షకులను భారీగా రప్పించే సామర్థ్యం సమంతకు ఉందని ఈ ఓపెనింగ్స్ మరోసారి నిరూపించాయన్నారు. మహిళా ప్రధాన చిత్రమైనా కంటెంట్ బాగుండి, స్టార్ పవర్ తోడైతే బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించవచ్చని 'మా ఇంటి బంగారం' విజయం చాటిచెప్పిందని రాజ్ నిడిమోరు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సినిమా కలెక్షన్లు, రాజ్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.